[illegible] 5

వి. ఆర్. జగపతివర్మ

సంపాదకుడు



గుణరత్నావళి

S.No. 599

గ్రంథకర్త

బాలకవి భయంకర వెదురుమూడి

రామలక్ష్మీ నృసింహారావు

Acc. No. 66

గోల్డెన్ ముద్రాక్షరశాలయందు ముద్రితము.

రాజమండ్రి.

వెల రు 0—10—0



బాలకవి భయంకర, వేమురుమూడి రామలింగ

నృసింహదాసు.


సంపాదకీయ భూమిక



గుణరత్నావళియను నీనవలను వ్రాసిన గ్రంథకర్త బాలుఁడు. ఇంతబాల్యముననే (17 వత్సరముల వయస్సున) నీగ్రంథమును నిర్దుష్ట శైలిలో వ్రాసిన గ్రంథకర్త యెడల మాకు గలిగిన యభిమానమే యీ మాప్రచురములలో ప్రకటించుకొనుటకు కారణము. అంతియగాక యీగ్రంథమునుకూడ నొక నవీనమార్గమును ప్రదర్శించుచున్నదని మాయాశయము. ఇట్టి గ్రంథములు దేశభాషాభిమానముల నభివృద్ధిప ఱచుట కెంతో యుపకరించునని తోఁచెడిని.

గ్రంథపాఠకులు సాంతముఁగ చిత్తగించి అందందుఁగల స్వల్పదోషములను గ్రంథకర్తకు తెలిపి యీబాలకవి నభివృద్ధి పఱతురు గాతయని కోరుచున్నాము.

సంపాదకుఁడు.



పీఠిక.

సోదరులారా!

నేనీ చిన్న నవలను గత వత్సరము జూలై పదవ తారీఖునఁ బ్రారంభించి యిరువదిరెండవ తారీఖునకు ముగించితిని. తత్పూర్వము నాలుగు నవలలను కవిత నభ్యసించుచు వీలుపడినతరి రచించితిని. కాని యవి నా ప్రథమ గ్రంథము లగుటచేతను మిక్కిలి పిన్నవయస్సుననే రచించినవగుటచేతను వానిఁ బ్రకటింప కుతూహలము లేక ప్రకటింపనయితిని. నాకిప్పుడు సుమారు పదునేడు వత్సరములు కలవు. (అనగా నాజన్మ వత్సరము విళంబినామ సంవత్సర భాద్రపద బహుళ ద్వాదశీ గురువారంబునకు సరియగు హూణశకము 1898 వ సం॥ 1వ అక్టోబరు నెల) మఱియు, యింతటి చిన్న వయస్సున గ్రంథముల రచించి ప్రకటించుట యంతగా నర్హము గాకపోయినను, పిన్ననాటనుండియు నాకు మాతృభాషయందుఁ గల ప్రేమయు, కవితనభ్యసించిన యనంతరంబ నాకుఁ గలిగిన బిరుదమును, పొందిన ప్రశంసాపత్రములును, సంగాతకాండ్రవాక్కులును, ముఖ్యముగ నావాణి ప్రోత్సాహకతంబునను, యాదిని నామతిప్రియంబై, సకలభక్తులకు బఠనీయంబై మోక్షపథంబుఁ గనుఁగొన నాధారంబగునట్టుల „హరివాసరసుమము"ను పేర రుక్మాంగద చారిత్రంబు ప్రబంధరూపకంబుగ ప్రథమభాగంబును రచించి ప్రకటింపఁజేసితి. తదనంతరంబ పై నుడివిన ప్రోత్సాహమువలననే యీచిన్న నవలను వ్రాసి ప్రకటింపఁ గుతూహలాయత్తచిత్తుడనై యీనగరంబునఁ గల „గోల్డెన్ ముద్రాక్షరశాల" యందీ పొత్తమును ముద్రణమునకై యిచ్చినాఁడ. కొన్నిదినముల యనంతరంబ „ఆంధ్రసారస్వతనికేతనాధికారులగు వి. ఆర్. జగపతివర్మ గారిని ముద్రణాలయమునఁ గలుసుకొనుట తటస్థంబయ్యె. అంత ప్రసంగవశమున వారు నేఁరచించిన నవలను తమ ప్రచురములోఁ జేర్చుకొనెద

మివ్వవలయునని కోరిరి. అందులకు నేను సంతసమునఁ నంగీకరించినాఁడ. కాలనిర్ణయ మొక వత్సరము మాత్రమే.

ఇంతవరకు నేఁరచించిన గ్రంథములలో (1) 'గుణరత్నావళి' యనెడి యీనవలయు (2) 'హరివాసరసుమమ' నెడి ప్రబంధమునందలి ప్రథమభాగంబును ప్రకటితములైనవి. (3) 'ఆనందుఁడు' యనెడి మఱియొక నవలయు (4) హేమకశ్యప విజయంబను వచనకావ్యంబును (5) స్వర్గపాయియను గ్రంథమునందలి ప్రథమభాగమును గతిపయదివసంబులలో వెలువడును.

ఈగ్రంథమతిత్వరితముగ రచించుటచేతను, వ్రాసిన చిత్తు ననుసరించియే ముద్రించుట వలనను హూణభాష నభ్యసించుచుండుటచేతను పరీక్షల తొందరలవలనను మున్నగు హేతువులవలన శుద్ధపత్రముల జాగ్రత్తగ దిద్దకయు నొకానొక సమయమున శుద్ధపత్రముల దిద్దుటకు కాలములేక వారలనే చిత్తుంబట్టి చూచి ముద్రింపవలయునని యనుఁగుట వలనను, కొన్ని స్థలములందు ముద్రాపకులు తమయిచ్ఛచొప్పున ముద్రించుట వలనను బాలుఁడొనరింపని తప్పులు సహితము మెండుగ దొరలినవి. ఇందుఁగల వ్యాకరణాది తప్పులను సవరించి శుద్ధపత్రిక వ్రాసెదనేని మఱి యిన్ని పత్రంబులు పట్టును. తత్కారణంబున శుద్ధపత్రికం బ్రకటింపలేదు. ద్వితీయముద్రణము త్వరితగతి యవసరం బయ్యెనేని యందు వలయు మార్పులఁ జేసెద.

బుద్ధిమంతులగు వారలెల్లరీ గ్రంథమును జాగరూకతతోఁ బఠించి జలమిశ్రితంబైన పాలలో జలమును విడనాడి క్షీరంబు మాత్రంబే గ్రో


లురాయించ కరణి యిందుఁగల దోషంబులఁ దోసిపై చి, గ్రంథరచన యందు నాయభిప్రాయంబును, యిందుఁగల నీతులను గ్రహించి జ్ఞాన వంతులగ్యోదరుగాత.

నాపత్రిజ్ఞా పత్రిములనెల్ల (*Testimonials*) నొకపాత్రం బుగఁ బ్రకటింపనెంచి యిందుఁ జేర్పలేదు.

ఇట్లు

రాజమహేంద్రవరము
1—5—15

విద్వజ్జన విధేయుఁడు
గ్రంథకర్త.



అభిప్రాయవిరుద్ధంబుగ ముద్రించిన కొన్నిదోషంబులీక్రిందఁ జూపఁబడినవి.

శుద్ధపత్రిక.

పుట	పంక్తి	తప్పు	ఒప్పు
2	15	విలూపాక్షిని	విరూపాక్షుని
3	15	శస్త్రపరిజ్ఞానంబు	శాస్త్రపరిజ్ఞానంబు
5	23	కంఠనము	కంఠము
8	3	సీమన్తినులనధిష్ఠించి	సీమన్తినులధిష్ఠించిన
10	2	పిలువింద్య	విలువిద్య
13	1	జోగులు	నాగులు
14	20	విశ్వేరుని	విశ్వేశ్వరుని
15	3	విశ్వేరా!	విశ్వేశ్వరా!
15	23	కళ్యాకటము	కళ్యాణకటకము
24	11	హోమకంచము	హేమకంచము
33	9	సముస్కృత	సంస్కృత
37	1	సూన్యమై	శూన్యమై
41	10	ఇప్రతిభా	ఈప్రతిభా
44	13	ఉ॥ భజించుట	భుజించుట
45	22	పరాంకితము	నరాంకితము
50	16	సద్గతి	సఙ్గతి
51	1	అనోకహాము	అనోహాము
61	4	సిలల్వ	సిలన్వ
	5	పల్లశే	పల్లటే
	12	నిబ్బురపు	నిబ్బరపు
	17	పట్టిన	పట్టున
62	1	ఘుల్పలా	ఘుల్ఘలా
	6	రుచిత	రుచిగ
63	20	సీ॥ ఎదురైన	ఎదురైన
74	4	యీరాష్యలు	యీర్ష్యలు
77	19	రంగరాజా	గజపతిరాజా
80	19	స్నిషఘ	స్నిష్ఘ
93	8	దారుణంబు	దారుణంబగు
101	15	మృగందాది	మృదంగాద
102	14	గ॥ మధ్య కుల	మధ్వకుల

ఇందువ్యాకరణాది దోషముల పత్రికఁ జేర్పలేదు.

శ్రీ హయగ్రీవాయనమః

గుణరత్నావళి.

ప్రథమప్రకరణము.



చ॥ "జలనిధికన్యకాఘన కు । చస్థలి పచ్చలతాళిగోపికా
విలసితహారమధ్యమణి । విశ్వజగద్వలయప్రకాశకో
జ్జ్వల మహనీయరత్నమని । వారితకాళియ భోగిభోగ మం
డలగిరివ్రజమై వెలయు । నందతనూజు భజింతునామదిన్ ॥"

ఇట్లు కార్యసిద్ధికై కమనీయకోటీర కౌస్తుభాలంకారుఁడును, సకల గుణగంభీరుఁడును, అమలప్రోంసంచార యఖిలార్తిహరుఁడును, సకల లోకవాసుఁడునునగా భగవానుని పాదంబులకు సహస్రవందనంబు లాచరించి, వాని కంకితంబుగా నర్పించి, కథాప్రారంభముగావించెద:—

తొల్లి భరతఖండము శ్రీ లలనాధివాసమ్మై, చెన్నెసలార్చి, సరస్వతీ విలాసాలయమ్మై, దివ్యవిభూతులకు సన్నిధానమ్మై, ధరారమణీకంచితనూపురమ్మై, ధీలతకాలవాలమ్మై, వింతహరువులపనులచే విస్తరిల్లిగ్రాలెనంచు మనప్రాచీనులు వక్కాణింతురు.

ఇట్టి జంబూద్వీపమునకు దూర్పుపార్శ్వమున బంగాళాఖాతమును ప్రతీచినిన రేబియాసముద్రమును, దక్షిణమున హిందూమహాసముద్రము ను, నుత్తరమున మహోన్నతమగుహిమవత్పర్వతపంక్తియుఁ గలదై యొక కోటవలెనుండి దేశమును శతృవులనుండి రక్షించుచున్నయది.

ప్రపంచమునఁగల గోత్రములలోని కెల్లను హిమవత్పర్వతము మ హోన్నతమై, యార్యావర్తమునకుఁ దూర్పునుండి పడమరవఱకును సుమారు పదునెనిమిదివందల మైళ్ళవఱకును వ్యాపించి, భగవన్నిర్మిత శి లాకుడ్యముచందంబుననుండి, తన యౌన్నత్యమును, గాంభీర్యమును ప్ర పంచమున వెలువరచి శైలరాజరాజంబని ప్రసిద్ధిగాంచుచున్నది. ఏగో త్రంబు రాజబ్రహ్మాది ఋషిగణంబులకును, నరసిద్ధసాధ్య విద్యాధర సురకన్యకలకు నాకరంబో, ఏశైలంబు నిరంతరమును హిమమునకుఁ నెల వై హిమవత్పర్వతనామముఁ సార్థకముగాంచుచున్నదో, ఏకుధరంబు బ హు జవసత్వముతో నెల్లప్పుడుఁ బారుచు, భువనమును పావనముఁజేయు చున్న గంగ సింధు బ్రహ్మపుత్రాది నదులకు స్థానంబో, ఏయద్రిరాజ మువిరూపాక్షునిభార్యయైన పార్వతిఁ గనెనో, యాహిమవంతంబమూల్య రత్నరాసులతో, వివిధ దివ్యౌషధములతో సురుల కన్నసత్రమై నరుల హృదయముల రంజింపఁజేయుచు, నాశ్చర్యభయాతిరేకంబులచే నాయ నంతునిమహిమల వెల్లడిచేయుచుండు. ఇందుఁగల శృంగములలో “ గౌరీశంకర్ ” యనునది మిగుల గొప్పది. ఈపర్వతమున కుత్తరమునఁ గంగజనించి లక్నో, పాట్నా, వారణాసి మున్నగు పట్టణములకు సమీప ముగ బారి యంత్యమున బంగాళాఖాతమునఁ బడుచున్నది. ప్రపంచ మునఁగల నదులలోనెల్ల నిదియే ప్రథమమున నెన్నఁనగు. దీనిని భూలో కమునకుఁ బ్రప్రథమమున సూర్యవంశపురాజైన భగీరథుఁడు తీసుకొని

వచ్చెనని పురాణంబులఁ గాంతుము. ఈగోత్రమున నుత్తరపార్శ్వమున నే కైలాసంబున సింధు జన్మించె. సుమారీనదీమతల్లి పదునెనిమిదివందల మైళ్ళ పొడవుకలదై, పెద్ద చెలియయో, లేక చెలియలిబిడ్డయో యను నట్లు కొంతదనుక టిబెట్టుదేశమునఁ బ్రవహించి యనంతరము పంజా బుఁజొచ్చి, యవల సింధుదేశమునఁ బ్రవేసించి బహుయుపనదులఁ గలసి యచ్చటనుండు పౌరులకును, సస్యాదులకు నాధారభూతంబగుచు, ప్రవ హించి యంత్యమున పశ్చిమసముద్రమునఁ సంగమించుచున్నది. గంగ యందు సంగమించు నదులలోని కెల్లను గొప్పదియు, ప్రఖ్యాతివడసిన దియునగు యుపనది యమున. దీని యొడ్డున నింద్రప్రస్థమను పట్టణరా జం బొందు దనరారుచుండు. పూర్వమే నిగమము పాండురాజనందనుల రాజధాని యయ్యెనో, నేపత్తనము శత్రువులు చొర నశక్యములగు వరణ ములచే నావరింపఁబడెనో నేపుట భేదనము సరసిద్ధాది యోగిజనసమా శ్రయవాసస్థాన మయ్యెనో, నేస్థానము శిఖావలపీఠమున కునికిపట్ట య్యెనో, యేపురమత్యంతకుశలస్వాంతంబుల వేదవేదాంగాది బ్రహ్మవిద్య, కొక్కోకంబును, గవిత్వంబును, శస్త్రపరిజ్ఞానంబును, శకునంబును, సాముద్రికమును, నరదంబుఁ బరపుటయు, దురగారోహణంబును, మల్ల శాస్త్రంబును లిపిలేఖనంబును, రయస్తంభనంబును, జలాగ్ని స్తంభనంబు ను, నింద్రజాలంబును, మహేంద్రజాలంబును, జూదంబును, మున్న గు విద్యలయందుఁ గడితేరిన పౌరులకు నివాసమయ్యెనో, యాస్థాన మ మూల్యరత్నములతో వింతవింత హరువుల పనులచే విస్తరిల్లి జిలుఁగు సేఁతలరీతుఁల జెన్ను మీరి వన్నెచిన్నెలయందు వాసికెక్కి నేతలఁపోతల చిత్తరువాత్రల నిర్మాణములను వాసిఁగని నాశ్చర్యముతో మన పూర్వుల యనంత మహిమను బ్రకటింపుచుండు. ఇట్టి యింద్ర ప్రస్థనగరమున

కిప్పుడు ఢిల్లీయనిపేరు. ఆదేశము మహమ్మదీయుల స్వాధీనమైన తరువాత నిందప్రస్థనామము కాలక్రమమున మారిపోయి ఢిల్లియనుచు వ్యవహరింపఁబడుచువచ్చెను. ఆనామమె యిప్పటికిని ప్రఖ్యాతియందున్నది. ఈ పట్టణము పూర్వము మహమ్మదీయులు మున్నగు వారలకుఁ జిరకాలము ముఖ్యపట్టణమై ప్రస్తుతము హూణరాజ్యమునకును రాజధానియైమహదైశ్వర్యమనుభవించుచున్నది.

1678 వ సంవత్సరమున నొకనాఁడు వజువాతను సింహబలుఁడను క్షత్రియుఁడు భార్యయగు హేమావతిని, నష్టవర్షప్రాయయగు కుమారికను, దీసికొని నివాసస్థానమైన యిందప్రస్థమువదలి సంపతు నగరమునకుఁ బయనమయ్యెను. సంపతునగర మిందప్రస్థమున కిన్నూరువందల పరుగులుకలదు. ఆకాలమున ధూమశకటములు లేమింజేసి నాటునబండ్లపై పయనము సాగింపవలసి వచ్చెడిది. ఇప్పటివలె సరియగు బాటలును రస్తాలును లేవు. ఎచ్చట చూచినను కాననములే. ఏవైపు కాంచినను బందె గాండ్ర భీతియే. మాతయు గూతుఁరును పనికత్తెయగు హేలయు నొక బండిలో నధిష్టించిరి. సింహబలుఁ డొకఁడును రెండవశకటములో గూర్చుండెను. పయనము మిక్కుటమగు దూరమును కాలమును, సాగింపవలయును. కాన నొక బండియందు వంటసామగ్రిని నైచిరి. హేమావతి చీనీచీనాంబరములును, నవరత్న ఖచితాభరణములును, సింహరాజు కాచపాత్రములు వెండి సువర్ణపాత్రములు మున్నగమూల్యములైన వస్తువులన్నియు సింహబలుని బండిలోనే యుండెను. బండి వెంటనంటి సేవకుఁడు నడచుచుండెను. వారిట్లు కొలదిదివసముల కేటూరు సామిహావ్యమునఁ వి

లసిల్లు సాంబప్రస్తమను పల్లియను చేరిరి. వారచ్చట విడియుసరికి సుమా
రిరుసూర్యోదయమున నైదు గడియల ప్రొద్దెక్కెనది. వారాయూర నొక స
త్రపుసం విడసి వంటలఁ జేసుకొని భుజించి సేదాని పడకలవైచి యలసటఁ
దీర్చుకొని రెండు గంటలకాలమునఁ బండ్లు కట్టిరి. ఆదినమమవాస్యానూ
తన మంగళవారము. ఇంతియూకాక వారు శకటములపై నారోహించు
ట కేగుసరికొక సాతాసనా లెదురుగవచ్చి ఁటాలున తుమ్మెను. అంతట
హేమావతి గుండెలు జల్లుజల్లన భీతిచేతస్కురాలై భర్తతో ,,ఓప్రాణ
నాథా ! యీదినమునకుఁ బయనమాపుము. ,,విఘ్నేశ్వరుని పెండ్లికి వే
యి విఘ్నము" లన్నట్లు మనము పయనము సాగించిన దాదిగా ననేక
విఘ్నసూచికములు పొడగాంచుచున్నవి. అందునేడమావాస్య మంగళ
వారము. ఒకవేళ ప్రాద్దైనున్న దేమో యనిన నున్న. సరియగు మార్గ
ములేదు. దేశము పర్వతమయము. కుధరముల నడుమనుండియు దట్టము
లగు విపినములమధ్యనుండియు ప్రయాణముచేయవలెనట" యనెను. అం
తట భర్త కోపచేతస్కుండై గద్గదస్వరముతో ,,ఎప్పుడు నాడువాండ్రతోఁ
బ్రయాణము సాగింపరాదు. తెలియనివారు తెలియనట్లుండరు. ఏపని త
లచిన నడ్డము వత్తురు. ఇంతలోనే మనకు మహాప్రళయము సంభవించు
నా? సంభవించినది గృహమునఁగూర్చున్నను సంభవింపకుండునా? పిచ్చి
మాటలు. బండ్లు కట్టుము, కట్టుడన"గానే బండివాండ్రుబండ్లఁగట్టిరి. బాటసా
గించిరి. తిరిగి సింహరాజుమాటకు బండివాండ్రుగాని, భార్యగాని, ప్రత్యు
త్తరముఁ జెప్పజాలకపోయిరి. బండివాండ్రు ముందటి గ్రామమునకుఁ త్వ
రితగతి బోవలయునని తమ యెద్దులఁను గొట్టియు వాలముల మెలిపెట్టి
యుఁ బప్పప్పా, ఛల్ ఛల్ యని హెచ్చరించియుఁ దవ్వరపెట్టఁజొచ్చిరి.
ప్రొద్దుగ్రుంకె. వృషభముల కంఠనమునఁ గట్టబడి దేదీప్యమానముగాఁ

బ్రకాశించుచున్న యనేక ఘంటలయొక్క ప్రళయకాలధ్వనులవంటి క ఠినమైన ఘణంఘణయనెడు ధ్వనులు బహుసత్వముతోఁ బహుదవ్వు వినఁ బడుచుండెను. బండ్లు చిన్నచిన్న గుట్టపైనెక్కి పల్లపుప్రదేశమునకుఁ దిగునప్పుడుఁ గల్లు గుభాల్ గుభాల్ మను ధ్వనులు మిక్కుటముగా కర్ణములకు వినబడుచుండెను. క్రిందహటాత్తుగా పడకుండ వసికట్టును హేమావతి గట్టిగా పట్టుకొని తాము బయలుదేరినతరి తుమ్మిన యాయంగనను దూషింప మొదలుపెట్టెను. ఎల్లెడను వ్యాపించిన యంధకారమును సింహరాజునకుఁ దక్క మిగిలిన వారలకెల్లను భయముఁ గొలిపెను.

ద్వితీయ ప్రకరణము.



నానాముఖముల వ్యాపించిన యంధకారము రీతిని వెంట బండినంటి నడచుచున్న చాకలి యమ్మిగానికిని, హేల, హేమావతి, కూతురు గుణరత్నావళికిని భయమంతకంతకు హెచ్చఁజొచ్చెను. కమ్మినది కారుచీకటి. అందమావాస్యనిశ. నిర్జనప్రదేశము సరియగు సరణిలేక ప్రస్తరములపై బోవుటంజేసి శకట చక్రములక్రిందఁబడి నలిగి కలుగు పటపటనాదములు వినఁబడుచుండెను. అనోహములనుండి స్వల్పపులుగుల ధ్వనులు ‟జుయ్ జుయ్” యటంచు కర్ణరసాయనములగుచుండెను. అగ్నిదేవునకుఁ వాయుదేవుఁడు సాయమయినట్లు తమిస్రమునకుందోడు కారుమేఘములు తోడయ్యెను. చిన్న చిన్న వర్షబిందువులు పడనారంభించెను. అకటా! వారి యవస్థ యేమని వర్ణింపవచ్చును. అట్టిస్థితిని వర్ణింపఁ నాయాదిశేషునకైనను నసఖ్యంబ. అంతట గుణరత్నావళి యొడలు గడగడ వడంక,

వాయూడక మెట్టకేలకు "నాయనగారూ! మాకు భయముగానున్నది. మీరువచ్చి మాశకటంబున నధిష్ఠింపుఁడు" అని కేక వేయ జనకుఁడు "అమ్మా! ఏమిభయము. తమమయమయినది. మీయమ్మయొడిలోఁ బండుకొని నిద్రింపుము. భయమేమిటి. పిచ్చిపిల్లవ"ని చెప్పి చాకలి యమ్మిగానిని వారల బండి వెంటనంటి మాటలఁ జెప్పుచుభయముఁ బోఁగొట్ట వలసినదని యాజ్ఞాపించెను. పలుమారు హేమావతి యమ్మిగానిని పిలిచి ముందఁ బల్లియ యెంతదవ్వున్నదని యడుగుటయు వాఁడు మతిపోయినవానివలె నొకసారి పదిక్రోసు లున్నదనియు, మఱియొకసారి రెండు మైళ్లున్నదనియు, సంబంధములేని మాటలాడఁజొచ్చెను. ఈపలుకులామె భయమునకుఁ దోడై భయము హెచ్చఁజొచ్చెను. ఆమె గుండెలు వీచు వీచు మనుచుండెను. ఈవిధమున వారలూసుపోఁపుటకై యేవియోకొన్ని మాటలఁ జెప్పుకొనుచు సద్ధతిని కొంతదవ్వేగునప్పటికి కొంతదూరమున మనుష్యుల పాదవినాదములు చెవులఁబడెను. అంతకంతకు సమీపముగ వినఁబడెను. ఏరైయుందురో యని వీరెల్లరు నలుదిశలఁజూడ దక్షిణదిగ్భాగమునుండి పదునారుగురు మనుష్యులు తారుణ్యవంతులు, భుజములపైపరశువులను కత్తులను బాకులను విండ్లనమ్ములను వైచుకొని మూఁడు దీటీలను వేయించుకొని యేకమలుపుఁ దిరిగి పదిగజములదూరములోఁ గాన్పించిరి. అప్పుడు హేమావతికి గుండెలలో ప్రాణములు గుండియల లోలేవు. పిల్ల అమ్మో భయమని తల్లి మెడ కఱచుకొనెను.

పనికత్తెయగు హేలయు మిక్కుటముగు భయమున "అమ్మో లమ్మో యింకేమున్నది. చచ్చితినమ్మోయని బొబ్బలిడసాగెను. ఇంతలో హేమావతి ధైర్యము దెచ్చుకొని యరువవలదని హేలను మందలించెను. బళ్లతోలువారలు శకటములఁ దాపించిరి. అందిర్వురు మంచి

తారుణ్యవంతులు, పించండీలులు, ఖరణసులు, ముందొక శకటమును నడ్డగించి పోలులోఁ గూర్చున్న వానిని దండమర్దనంబుఁగావించి ధరిత్రిపై పడవైచిరి. మఱియొక మాణవకుఁడు సీమన్తినుల నధిష్టించి శకటముందా పించి వృషభములఁ విడచి పోలులోఁగూర్చున్న శకటాధిపతిని హస్తముల చే కేసరములఁ లంఘించి యొకని కుంజపుంజము చాటునకుఁ గొంపోయి మర్దించిరి. ఇంతలో నాదిశకటమును నాపుచేసిన తోహారుఁలు యోషి తల సమీపించి కంఠంబులనున్న యలంకారముల గైకొన యత్నించిరి. కాని త్వరితగతిని సింహబలుఁడు తనమొలలోనున్న ఖడ్గమునుదూసి శ కటంబునుండి గుబాలున దుమికి ప్రతీపదర్శినుల శకటమును నిలవేసి, కంఠంబునంగల భూషణములఁగైకొన యత్నించిన వారలంకాలలోక ని వాసులంజేసి సింహబలప్రతాపముఁజూపె. నాల్గవవాఁడు వెనుక మరలి పరుగెత్త నారంభించెను. హేల ‹‹అమ్మయ్యో నాయనో›› యని బొబ్బలి డఁజొచ్చెను.

హేమావతి కుమరికం దీసికొని యానోహపదుగు చాటునం దాగె. అంతట సింహరాజు మదేలమ్మిగానిని భార్యవద్దనుండ నియమించి తాను ముందువైపునకు వచ్చి చోరులపైఁబడి కొందరిహస్తములను కొం దరినాశికములను ఖండించె కాని షోడశులపై నొక్కడెంత? కనుమేం దూరమునుండి ముప్వురు సింహబలునిపై నమ్ములఁవిడిచిరి. అవి వక్షస్థల మునందాకి నెత్తురు వెలువలై పారుచుండెను. మఱిముప్వురు ఖడ్గములతో వానిభుజములపై గట్టిగాయములంజేసిరి. ఇట్లే కాయమెల్ల గాయములచే నిండెను. బండివాండ్రను వృక్షములకుఁ గట్టివేయుటంజేసి సింహబలుని కేవి ధమైన సహాయమును చేయజాలరైరి. ఇఁక మదేలమ్మిగాఁడు జీవించినను మృతినొందినట్లే. పొదచాటునుండి యలసి బహుగాయములఁదిని పడిపో

వ్రుటకు సిద్ధముగానున్న తన భర్తనుకాంచి, యాతనికి సహాయపడవలెనని హృదయమునఁ దలఁచుకొని భర్తను సమీపించెను. ఇంతలో నొడలెల్లను రక్త వరదలై వీకుతుఁడౌచున్న సింహబలుఁడు యవనిని వరగె. అంతటాబల్లె తోవారులెల్లరును తమలోదాము చచ్చినాడురా నాకొడుకు చచ్చినాడని తమసంతసముం దెలుపుచు గంతులువేయసాగిరి. ఆ పలుకులు హేమావతి హృదయమున నాటినతోడనే దుఃఖము భయమయనెడి సాగరమున కొట్టు కొనిపోయెను. హేల పిచ్చిదానిచందంబున గంతులువేయఁ జొచ్చెను. ఇంతలో నిరువురు బందెగాండ్రు హేమావతిని సమీపించి „రావమ్మా! మా సేనానాయకుఁడు రమ్మనుచున్నాడని యనిరి" „ఛీ! యెవడురా మీ సేనానాయకుఁడుమీ మీరును వాఁడును యవతలకుఁ బొండనెను". అంతటా బందెగాండ్రామెను యెక్కడకు పోయెదవని హస్తమును గట్టిగ విడితటఁ బట్టి లాగిరి. అంతటామె„ఎవడవ్రరా చేయిపట్టుకొనిలాగెదవని మొలలో నున్న వెండిపొన్ను కైజారును తీసికొని హేలా! గుణరత్నావళిని జాగ్రత్తగా జూడుమని పలికి గుబాలున తనహస్తమును లంఘించిన చోరుని కైజారుచే పొడిచి చంపి, ద్వితీయుఁడు కత్తి నఱకుటకై వచ్చులోపల కైజారుతో దానుఁ బొడిచికొని నేలకూలెను.

ఆహా! ఏమి గుణరత్నావళి యవస్థ. ఎనిమిదేండ్లైనను నిండక ముందే లోకజ్ఞానము బాగుగరాకముందే, జననీజనకులు నేలపాలగుటయుఁ దాను దొంగలపాలగుటయుఁ సంభవించె. ఆహా! ఎవరివిధి యెవ్వరు త ప్పింపగలరు. ఎవరికెట్లు చతురాననుఁడు నుదుట లిఖించెనో తెలిసికొన నేరశక్యము.



తృతీయప్రకరణము.



ఈబందిపోటు కథిపతి కొండనాగులు. కొండనాగులు జాతికే నాదివాఁడు పసితనముననే సాహసుఁడై, విలువిద్యయందు ప్రవీణుఁడై, తనకులములో వేట యందగ్రగణ్యుఁడనిపించుకొని యిరువదివత్సరములు వచ్చినతరువాత యౌవనపుగర్వముచేత మిక్కిలున్మత్తుఁడై తనవలెనే మొండితనమునందును, శౌర్యమునందును, పేరువడిన నేస్తకాండ్రఁ గొంద ఱిని చేర్చుకొని సంపతునగరము మొదలు గుంటూరువఱకును గలదేశము లందుఁగల దారులఁ గొట్టుచు, బందిపోటుదొంగతనములంజేయుచు తన పేరువిన్నమాత్రమున ప్రజలందరును గడగడవడంకునటులఁ జేసెను. ఇందు చేతనే యాకాలమున బాట సాగించువారు బ్రహ్మాస్తమయమగుసరికే దిరుమా రొకపల్లెయఁజేరి, యారేయచట విశ్రమించి, అహస్కరోదయ మయినతోడనే ప్రయాణము సాగించుచుండిరి. తత్కారణముననే హేమా వతి తన ప్రియవల్లభునితో భాస్కరాస్తమయమైనదనియు మార్గము సాగింపవలదనియు నుడివెను.

కాని సింహబలుఁడతిబలపరాక్రమవంతుఁడగుటచేతను యుత్తమ క్షత్రియకులసంజాతుఁడగుటచేతను, వెంటఁ నధికజనులుంటచేతను, భయ మన నట్టిదో స్వప్నమందైన నెఱుఁగనివాఁడగుటచేతను, భయమని నుడివి నను వెనుదీయక ప్రయాణమయ్యెను. కాని వారి దురాదృష్టముచేతనో మఱెందువలననో యానాఁడు కొండమిఁటిగి పైబడ్డట్లువచ్చి పత్రిఫలపుష్ప యుతావనిజాళిని నొక్కపెట్టున నేలగూల్చినట్లు పంచువంటి సింహబలుని

సంసారమును క్షణములో నాశనముచేసెను. అకటా! పంచువంటి సంసార మెంతలో కూలిపోయెను? ఏవస్తువు నైనను బాగుపఱచి వృద్ధిలోనికిఁ దెచ్చుట దుస్తరముకాని చెడగొట్టుటెంతసులభము. గొప్పయు పలమును ధరణినుండి యుపార్యముమీదికిఁ గొంపోవుట యసాధ్యముకాని శిలోచ్చ యముమీదినుండి యురువైన ప్రస్తరమును క్రిందికిం బొర్లించుట సూత్త్మ సాధ్యముకదా? క్రూరులై, మూర్ఖులై, కఠినహృదయులై, దయయనెడి మాట నెచ్చట కాగడావేసి వెతకినను కానరాని యీతుచ్ఛులు పంచు వంటి సంసారముఁ నొక్కక్షణములో కూల్చివేసిరే. గుణరత్నావళి భయ కంపితయై „అమ్మా!” యనియఱచుచు హేలకంఠమునుఁ గట్టిగాబట్టుకొనెను తనయజమానునియొక్కయు, యజమానురాలియొక్కయు దారుణమర ణంబులఁ గన్నులారఁగాంచి „అమ్మా!” యని వెక్కివెక్కి యేడ్చుచున్న యాబాలికను చూచుచు నేమియుఁ దోచక గడగడ వడంకుచు హేల నిలువఁబడియుండ, చుట్టును జయలేక నల్లనికారెనుబోతుల చందంబున నిల్చియున్న యాచోరులలో నిర్వురు ముందుకువచ్చినిల్చి „మాదంపు నాయకుఁడు పిలుచుచున్నాఁడురా” అని కేకవేసిరి. అంతట హేల మారు మాటాడక యనేక దైవములకు ననేక దేవతలకు ననేక తెన్నులవారల నా విపత్తునుండి రక్షింపవలయునని ప్రార్థించుచు వారివెంట నంటెను. ఆతో హారద్వయమాబాలికతోఁగూడ హేలను రమారమి యొకపరుగుదూర మున మద్యపానముఁజేసి మత్తెక్కి నోటికివచ్చిన పేలాపనములఁ బ్రేలు కొనుచున్న వారివద్దకుఁ గొంపోయెను. ఆనిప్పులవంటి నేత్రములు, ఆకోరబుఱ్ఱమీసము, బిఱుసుగడ్డము, ఆగద్గదస్వరము, ఆపేలాపనములు, ఆకుల్లు, ఆభీకరవిగ్రహము నొక్కసారి గన్నవారు యెంతధైర్యవంతులై నను భీతిజెందకపోరు. అందు యజమానుని యజమానురాలిని గోల్పోయిన యాహేలగుండియలెట్లుండునో చదువరులాలోచింతురుగాక.

ఏమిచేయుదురోయని చలిజ్వరము సోకినదానివలె వడఁకుచు నిలువఁబడిన హేలను యిరువురు దొంగలు సమీపించి ‹‹ఓసీ! నీవద్దనున్నసొత్తు నక్కడ నుంచుము. లేకున్న నీయొడలు దివిటీలచే బ్రేల్చెదమని" బెదరించిరి. అంతట హేల ‹‹నాయనలారా! నాయొద్దధనము లేశమైనను లేదు. జననీజనకులఁ గోలుపోయినపిల్లయు, యజమానుని, యజమానురాలిని గోలుపోయిననేనును మీయధీనమైతిమి. ఈచందనగంధికంఠమునఁ గలకంఠెయు, హస్తములనున్న మురిడిగొలుసులు మురుగులును, దక్క నన్యమేమియు లేవు. మిగిలిన సొత్తెల్లను పెట్టియందున్నది. అది మీయధీనంబు. ఇంతకంటె నావద్ద నేమియు లేదని దుఃఖము నాపుకొనలేక వెక్కి వెక్కి యేడ్చి నాయనా! ‹‹కాల్పించినను పేల్పించినను నాయొద్ద నింతకంటె పైని కాసైనను లేదని గద్గదస్వరములో నరచెను." గుణరత్నావళియు బిగ్గరగా ‹‹అమ్మా! నాయనా! యని యఱచి యశ్రువులఁ గార్చుచుండెను. సుఖాసుఖములు దైవయత్నంబులు. దైవయత్నములేమి, నరయత్నములు చేకూరవు. అనేకస్త్రీహత్యలు నరహత్యలు మున్నగుహత్యలఁ సల్పి, యనేకపల్లియల వైశ్వానరుని పాలిటజేసి కనికరమన్న నెట్టిదో యెఱుఁగని హృదయములు, కొండరాళ్ళకంటెను కఠినములైన హృదయములా వారివి గుణరత్నావళిదుఃఖముఁ జూచినతోడనే కొంచెము మెత్తపడెను. అదియే వారిహృదయములాదిగా మెత్తపడిన దినము. ఆనాఁడే సళ్ళరాళ్ళ లక్షణము తొలగిపోయి మానవలక్షణము మొలకెత్తినది. కొంతదవ్వు నాగులు హేలయొక్కయు, గుణరత్నావళియొక్కయు, ముఖారవిందమును పారజూచి ‹‹ఓయమ్మా! నీకు పిల్లకువచ్చిన భయములేదు. నీవెక్కడకుఁ వెళ్ళవద్దు. మాతోడ నేదోయింత కలియో యంబలియో త్రాగి కొండలలో మావద్దనేయుండుము. మీకిరువురకును కూడు గుడ్డ యిచ్చి పెంచెద. నామాటలకుఁ దిరస్కరింపవలదని చెప్పి, సేవకులఁ బిలచి యారో జోగులు

రోరో జోగులు, బందిఖానా: వీరలను బండిమీఁదనెక్కించి మనగూడె మునకుఁ దీసుకొనిరండని యాజ్ఞాపించెను. ఇంతకు మన కుమారిత్నావళి పుట్టిన దినము మంచిది. తల్లిగర్భము చలువైనది. అట్లుకానిచో నల్లరాళ్ల కంటె కఠినములైన వారలహృదయములెట్లు కఱఁగుట తటస్థించును? ఇంతకును దైవముకూడా వారిపాలిటనేయున్నాఁడు. లేకున్న యాకూ్రరులువారలను చంపవలసినదేకదా?



చతుర్థపరిచ్ఛేదము.

మానవుఁడు చింతాకులస్వాంతుఁడగునప్పుడు నిముసములు గడియలై, గడియలు జాములై, జాములు దినములై, దినములు మాసములై, మాసములు వత్సరములై, వత్సరములు శతాబ్దములై, శతాబ్దములు యుగములై తోఁచును.

ఆహాహా! జన్మస్థానము విడనాడి మిక్కుటమగు దినములుగడచెఁ; ఆలుబిడ్డలను, యనుజులను, యాప్తబంధుమిత్రులను, విడనాడినాఁడ. హాదైవమా! యీఘోరారణ్యమున నాకు దిక్కెవ్వరు. తోడెవ్వరు. నీడెవ్వరు. భార్యాపుత్రులను యాప్తబంధుమిత్రులను విడనాఁడుటెంతదుస్తరమో, స్వదేశమును అందు జన్మస్థానమును విడనాఁడుటయు నంత దుష్కరమేకదా! గృహమున దారాపుత్రులెట్లున్నారో! ఎటుల కాలమును వెళ్లబుచ్చుచున్నారో, తెలియనైనసందిగ్ధపడరేమాయనిస యీఘోరారణ్యమున నాకు దిక్కెవ్వరు. ఓతరువులారా! ఓవిహగములారా! ఓమృగములారా!

ఓమయూరములారా! ఓహంసములారా! నావంటి దిక్కుమాలిన వానికి మీరైనను దిక్కుపడరాదా?

అహా! పంచపురుషాంతములనుండి మావంశమునకుఁ గాపురమై నాకుఁ జన్మస్థానమై, సకలసంపదలకుఁ నాకరమై, పుణ్యస్థానములలోను ముక్తిప్రదాయకములగు నగరములలోను నొకటియై రంజిల్లు వారణాశీ మహానగరము నేనికఁ నెన్నఁడైనను గన్నులపండువుగ జూడగాంతునే! వసంతమున సాయంసమయములందు శ్రీభాగీరథీతీరంబునకుంజని సుందర మందగమనముతోఁ నడయాడుచుండు మల్లికములను, మేచకముల నిప్పి మలయమారుతమందు సంతోషదాయకముగాఁ విశనాడు శిఖావలము లను ద్వివిగమనముతోఁ నటునిటునడయాడుచుండు వాతాయువులను గాంచుచు సంతసించుచు యాపుణ్యానదీ జలోపరిభాగమునుండి వీచుమంద మందమలయానిలయంబులు నెమ్మేనుసోక నెన్నఁడైనను సౌఖ్యమనుభ వింతునే. సూర్యవంశవృత్తాంతమును, రామజననమును, సీతాకళ్యాణ మును, దశరథాజ్ఞయు, రామవనవాసమును, ధశకంఠుడు జానకిని లంకకు గొంపోవుటయు, వానరులనేస్తవమును, వాలీమర్దనంబును, లంకాదహ నంబును, సేతులంఘనంబును, దశకంఠవధయును, విభీషణ పట్టాభిషేకం బును మున్నగు రామాయణకోష్ఠంతయును, చిత్రికలును, గొప్ప వీరు లచారిత్రములను సర్వసామాన్యముగాఁ బల్లియలనుండి మధ్యాహ్నమునకు వేంచేయు జంగములకు నెన్నఁడైన వీనులవిందుగ వినుచింతునో? ప్రదోష కాలంబున నాలయంబునకుంజని సకలజనారాధనీయుండగు కాశీవిశ్వేశ్వరుని నాచేతులారఁ బూజించి ప్రార్థించు పుణ్యము నాకిక నెన్నఁడైన నబ్బునో? హా! నావంటి యదృష్టహీనునికేనా యింతటిభాగ్యము. నేనిక్కడ కాళ్లు టంకొక్కడ[illegible] నాకవిమువలయు. సమస్త సౌఖ్యములఁ విడనాడి

దిక్కుమాలినవాఁడనై కానిదేశముల తిరుగుచుండు దోవఁగానక యరణ్యా
ములంబడి సంచరించుమని యీపాతకురాలను నుదుట మహానుభావుల
లిఖించియుండ సౌఖ్యంబెట్లబ్బు? ఓకాశీవిశ్వేశ్వరా! నాచేసిన దోసంబెద్ది?
నీపాదారవిందధ్యానమాచరింపక మఱచి నిదురవోతినా? ఏయతిథినైన భ
క్తుంబీయక నంపినాడనా? కటకటా! ఎన్నఁడును యేరికైన నొకయెగ్గుఁ
జేసి యెఱుఁగనే. భవతారకంబులగు నీయడుఁగు దామరల నొకసారియై
నను ధ్యానింపని ఖలులను నమృతముకంటె నెక్కుఁడు మధురమగు నీనా
మంబెన్నఁడును స్మరింపని పాపులను శిక్షించిన న్యాయంబై బరఁగు. ఏమి
యునెఱుఁగని నన్నీఘోరారణ్యంబను మహాసాగరమున ముంచితివే? హా!
ఏమి? అయ్యయ్యో! నిష్కారణముగాఁ గర్మసాక్షియగు భగవంతుని దూఱ
నేల? విశ్వమోహనంబగు దేముని సుందరవిగ్రహంబు మఱపునైనంగనుఁ
గొనని యధములును, వైదికమార్గప్రవర్తకులును, గోబ్రాహ్మణవధ
పాతకులును, కన్యావిక్రయులును; యీర్ష్యాళువులునైన బ్రాహ్మణులం
దరును నొకటయై, అంగవంగాది దేశములకుఁ గొప్పరాజైన బుక్కరా
యనితోడ నాపయిం లేనిపోని కొండెములఁ గల్పించి నిందమోపి రాజ
సభనుండి తప్పించిరి. అహా! "దృష్టంత్వపఁచక్రిణం" అను నీద్విషయము
లకును వడంకవలసివచ్చెఁగద. న్యాయవిచక్షణుండైన యాబుక్కరాయుని
తోడ నాపయి నేరములఁ గల్పించి చెప్ప, యందించుకయు తత్వార్థము
గ్రహింపక వారిపలుకులపై నన్నుఁ దరిమివేసె. అహా! నలువురిచేతను
న్యాయవిచక్షణుఁడని పొగడొందిన వీని న్యాయమంతయు నగ్గిలోఁ గలసె!
ఏమి? కాలమహిమ "పుణ్యమునకుఁ బోయిన పాపమెదురుగ వచ్చె"
నన్నట్లు వాస్తవంబుగా నాయీయనుభవంబునఁ దేటపడియె. నావలె
బుక్కరాయఁడెన్నఁడేని కల్యాకటముఁ విడనాడి నావలె మనస్తాపంబు
నొందకుండునే? నావలె నాపతివ్రతమర్యాదలను, పేదలను, పరుల పలుకు

[illegible]ందు విశ్వాసముంచి న్యాయవిచక్షణాలులేక వారివైరులపై [illegible] శిక్షించు నిష్ఠురాగ్రహుఁడు, తనదారాపుత్రుల యనుజుల మిత్రవర్గములఁబాసి యేకాకియై నావలెఁ నిట్టిఘోరమృగాకులమైన మాయాయరణ్యములఁ జరియింపుగతి సంభవించకుండునే? మఱియు నగ్రజన్ములనొక్క నిముసమైన నన్యాయముగాఁ బీడించినవారనుభవించు చిత్తక్షోభ నూరుమడుంగులై యుండు. అందు నేనగ్రజన్మమునఁ జనించినాఁడ. నిర్దోషిని. కావున నాపాలిటి యుసురు వానికిని, వానికుటుంబమునకును, నెన్నఁడైనను తగులకుండునే? అవును. పాడియుఁ బంటయుఁ సిరియుఁ సంతతియుఁ గలిగి పండువలె నున్న నాసంసారమును గూలఁద్రోసిన యారాజాధముని దైవంబిసుముల సాగరంబున ముంచకుండునే? నాకీభూస్థలిఁ బ్రాణమున్నంతవఱకు నేనాతనితోడను, బ్రాహ్మణులతోడను, పగసాధించి నాయావచ్ఛక్తి వినియోగించి సామదానభేదదండాత్ముపాయ చతుష్టయములలో నెద్దాని చేతనైనను వాని నెట్లైనను రాజభ్రష్టునిఁ గావించి, బ్రాహ్మణుల శిక్షించకున్న యేను బ్రాహ్మణుఁడఁగాను. ఇదియే నాశపథము. నేనవ్వఁడను? శత్రుసంహారుఁడను. సరియె. ఇప్పుడిదిట్లుండనిమ్ము. ఇప్పుడు నేనేదేశమునకుఁ బోయివసింతును? ఏదేశమున నన్నెవ్వరెఱుంగుదురు? అందు క్రొత్తవానిని యెవ్వరాదరింతురు? ఏవిషయంబులకుఁ బోవఁ దోచకున్నది. కానిమ్ము. నేటినిశి హేమనగరంబునకుఁ జనియెద. అది సిరులకును ధర్మములకును పుట్టయిల్లని విందు. కావున యానిగమమునకేగి శిరంబు దాచుకొనిన బాగుండునని తోచుచున్నయది. అదిగో! పొద్దు గ్రుంకుచున్నది. ఇంచుకదూరముననే [illegible]పల్లియ గానవచ్చుచున్నయది. పెందలకడనే యాపల్లియఁ జేరెదను. భానుఁడు పశ్చిమమున సింధూరతిలకము నందము వహించుచున్నవాఁడు. అని తనలో వితర్కించుకొనుచుఁ నొకవిప్రోత్తముఁడు [illegible] సంధ్యాకాలమున కృష్ణవే[illegible]

పార్శ్వమునయున్న యడవిలోనుండి ముందరిపల్లియకుఁ [illegible] పోవ
లయునని త్వరితగతి బోవుచుండెను. ఆతఁడిరువదివత్సరములవాఁడు పెద్దని
దబ్బపండుఛాయగలవాఁడు. [illegible]లవాఁడు. [illegible]లవాఁడు.
పొడగరి. స్థూలకాయి. పెక్కుబలమువాఁడు. కంఠమునందు రుద్రాక్షలఁ
ధరించినవాఁడు. వీపుపై [illegible]గలవాఁడు మోమున జమలముఁ
గలవాఁడు. అరుణోదయముచుండియు నన్నపానీయాదులు లేక చెమటలు
కారుచుండుటచేతను రవిప్రొద్దు గ్రుంకకముందే ముందటిపల్లియఁ
జేరవలయునని యెంచి యతిరయమున విసవిస నడవఁదొడంగె. కాని ప్రొద్దు
గ్రుంకకముందా పల్లియఁ జేరలేకపోయెను. ధ్వాంతమావరించియుండగన తల
[illegible] నొకచెండరుబుర క్రిమ్మరుచుండెను. ఆపర్వతారణ్యమ కంఠీరవములును,
[illegible]ములును, శార్దూలములును, తమతమ గుహల వెడలెను. కొల్ల
[illegible] తమ ఘోషములం దెల్పుచు తదితరమృగములు దరిఁజేరకుండ
[illegible]లనిచ్చి నృత్యముఁ జేయుచుండె. సకలభయంకరమైన యాఘోరా
రణ్యమున నట్టి నిశీథసమయముఁ జేయు నంతటి గుండెయుగలవాఁడైనను
[illegible] భీతి కలుగక మానదు. ఆచీకటియందు కీచకధ్వనులెల్లెడలను
వినబడుచుండెను. శృగాలముల బొబ్బలును వానికిఁ దోడయ్యె. అట్టి
భయంకరముగా రేయి సహజముగ ధైర్యశీలుఁడైన యావనిగుండె జంకఁ
బ్రారంభించెను. తటాలునఁ దాయరణ్యమునందలి ఘోరమృగములును,
భూతపిశాచములును, వానియెదుటఁ బొడగట్టుచుండెను. [illegible]
ప్రొద్దుపోయె. శ్వేతాదేవి శిరముపై బ్రవేశించె. కాని యానిద్రదేవతను
లక్ష్యముఁజేయక భయకంపితుఁడై, వెనుకముందుఁ దిరిగిచూచుచు హరి
స్మరణంబొనర్చుచు తనమార్గమున నడచుచుండె.

[illegible]

నగు యొక్క శిరాతుఁడు వాని వెనువెంటవచ్చి, వానిమూర్ధమునం నేలఁ గూల నొకబడితతోఁ నొక వేటుఁవేసె. అంతటాతఁడు పరశువు వేట్మునం ధరఁగూలిన నొకతరువుంబోలె. గిజగిజ తన్నుకొనుచు శిథిలింగూలె.



పంచమపరిశ్రమము.

వినుకొండ, యిది గుంటూరుపరగణాలోనిది. ఇదిచారిత్రము లలోఁ బ్రఖ్యాతిపడసినట్టియు, గొప్పనృపాలురచే బరిపాలింపఁబడినట్టియు నగరములలో నొకటి. ఇందొక గొప్పగిరి కలదు. తొల్లిదశకంఠుఁడు జానకిని లంకకుఁ గొంపోవునపుడు జటాయువను పక్షిశ్రేష్ఠము నాయచల ముపై వానినెదుర్కొనెను. అప్పుఁడు వారిరువురకును దారుణముగు రణంబు వాటిల్లె. అందు జటాయువు తన మాతను గొంపోవుచున్న నీచుఁడును, పరనారి లోలుఁడును, దానవేశ్వరుఁడును నగు యాదురాత్ముని, శిరోభూషణమును క్షోణింగూలఁ దన్నెను. తన తనూరుహములచేతను, పొడవైె, వాఁడియై బలాఢ్యమైన తోటతోడను పదనుగల కాలివ్రేళ్ళ తోడను, కొట్టియు, పొడిచియుఁ, జీల్చియు వాని ననేక తెన్నుల బాధించె. కాని యతి బలపరాక్రమశాలియు, దుర్మార్గుఁడును అనగా దనుజాధిపతి తన శిరమున నాపక్షిపత్రములఁ ఛేదించి తన ద్వీపంబున కరిగె. నేటి దివసము వఱకును వారిరువురకును వాటిల్లిన రణభూమియు పాదాంజలి చిహ్నములును, నక్కడక్కడ వసుమతిలోనికిఁ బాతుకొని పోయిన యస్త్రములును కలవు. రణంబు వాటిల్లిన యల్పదినములకు శ్రీరాముఁడును లక్ష్మణుఁడును జానకిని వెదకుచుఁ దమమార్గమున ధరములపై నుం

జేగుట తటస్థమయ్యెను. అంతట సర్వసద్గుణాలంకారయుఁ నిర్మల విజ్ఞాన
విశారదయు, స్వామిభక్తి తత్పరయు నగు జటాయువు తన పరిసరము
నుండి యేగుచున్న శ్రీరామ లక్ష్మణులంగాంచి పిలిచి జరిగిన కథనెల్ల తె
ల్లంబుగా వినిపించి కాలధర్మమునొందె. శ్రీరాముఁడు జటాయువుచే నా
యచలముపై జనకజపుత్రిని దానవేశ్వరుఁడు గొంపోయెనని వినుటం జేసి
యాకొండకు "విన్నకొండ" నియు, నీగమమున్కుఁగూడ "విన్నకొండ"
నియు నామధేయంబుకలిగె. కాని కాలక్రమమున నదే హేతువుచేతనో
"విన్నకొండ"యనునామముమారి "వినుకొండ" యనివ్యవహరింపఁబడుచు
వచ్చెను. అయిననుఁ"విన్నకొండ""వినుకొండ" నీద్విపదముల్యను నంతగా
తారతమ్యములేదు. కాని యీపట్టనముపేరు మాత్రము "విన్నకొండ"
యనినొక్కి చెప్పుచున్నాను. ఆగోత్రముపై నున్న భగవానుఁడు రామలింగే
శ్వరుడు ఈలింగమున్ను శ్రీరాముఁడు ప్రతిష్ఠించె. దానినంటియే భరత
గుండమును దానికనతిదూరమున సీతారామగుండములును కలవు. రామ
గుండమునకుఁ బ్రతిదిని పై దేహి వామనగుంటలాడి బోరగించిన యు
పలమును, తొల్లివసిష్ఠవామదేవాదులచేఁ జేయఁబడిన హోమగుండము
లును, శేషశయ్యయు, గోగర్భంబును కలవు. గోగర్భంబునకు వామన
భాగమున కాళిఘట్టమునకుఁ బోవు సొరంగమార్గమును కలదు. ఇంకను
యీపర్వతమును గుఱించిన కతలనేకంబులు గలవు. కాని వానినంతగా
నిక్కడుదహరించుట యనావసరంబని యుదహరింపలేదు. మఱియు, కాళి
ఘట్టసొరంగంబును గూర్చి యెంతవఱకు వాస్తవమో తెల్లంబుకాదుకాని,
దీనిని గూర్చిన కతలనేకములు కలవు. నేఁటిదినంతవఱకొక సొరంగము
మాత్రము కలదు. ప్రస్తుతము విన్న కొండనగరము కొండదిగువనే
యున్నను, తొల్లి కనకదుర్గసామ్రాజ్యమున్న కాలమున నగరము కొండపై
నుండెను. ఇప్పటికిని చిరకాలము క్రిందట కట్టబడిన పోరతసంబంధమైన

గృహములును ప్రాకారములును కలవు కాని యవన్నియు జీర్ణమై శిథిలమై పడిపోయియున్నవి. ఆగిరికి దిగువభాగమున కనకదుర్గమాంబ కోవెలయు దానికనతిదూరమున "లింగభావి" యనుపేరుగల యొకభావియుఁ గలదు. అనగగి కులదేవతలు కనకదుర్గ అంకాళమ్మ. అందుచేతనే నీనగరమేలిన రాజసామ్రాజ్యమునకుఁ గనకదుర్గసామ్రాజ్యమని పేరువచ్చెను. సర్వసాధారణముగా శ్రీశైల యాత్రికులగు పుణ్యపురుషులెల్లరును నిచట నెదిగి [illegible] మరియు నానాప్రాంతంబుల ననేక విస్మయములు కలవు. అవి గణనా వర్ణనాతీతములు. వాటినెల్ల వర్ణింప నాదిశేషునైనను సహస్రివాతులుగల మానవ్యుడైనను మందుడగును.

[illegible] [illegible] గృహములలోను [illegible] భారత ప్రసిద్ధివినది [illegible] గృహాయం. [illegible] [illegible] రాజా [illegible] మున్నగు నృపులకాలమందున్నంత [illegible] మహావైభవమును [illegible] యునను [illegible] [illegible] లమునకుఁ గూడ మహమ్మదీయసామ్రాజ్యమునకు కొంత ముఖ్యమైన దొరతన కార్యస్థానమై యుండెను. దానంజేసి [illegible] [illegible] [illegible] చుట్టుపట్లనున్న [illegible] [illegible] [illegible] [illegible] [illegible] కావల్యాపురము మున్నగు పల్లెలనుండి [illegible] నగరమునకు వచ్చుచుం [illegible] దుదురు. మరియు [illegible] [illegible] ప్రతిదివసమును సహస్రములుగాం [illegible] [illegible] [illegible] లలోనో సత్రములలో [illegible]

నేగరు. ఇందులకు ముఖ్యహేతువు వచ్చినవారలకుచిత మర్యాదలఁజేసి సూచికరముగా భోజనమిడుటయే.

ఆదెమ్మ పుట్టినిల్లు గొట్టిపాఁడుగ్రామము. ఆకు చాలారూపవతి. కాని యాబిడ్డ జననీజనకులు ధనముంలేమి విన్నకొండపరిసరమున నేయున్న పెరుమాళ్ళపల్లె నివాసుఁడగు యజ్ఞోపవీతపు పేరయ్యశాస్త్రిగారివద్దనుండి కొంతమూలధనముఁ గ్రహించి, వానికిచ్చి వివాహముఁ గావించె. ఆతఁడు పదహారవవన్నెపయిడివంటిచాయవాఁడు. ఎనుబది వత్సరముల ముద్దుబాలుఁడు. పాపమీపిల్ల కర్మమేమోగాని వివాహమైన పదహారవ దినవు పండువయైనను దాటకుండ భర్త కాలధర్మము నొందెను. ఆహా! పంచవర్షప్రాయముననే పెండ్లిఁ జేయుటయు, భర్త మృతినొందుటయుఁ దటస్థించె. పాపమాబాలిక చిత్తక్షోభ యేమని నుడువవచ్చును. దానిని వర్ణింపనేరితరముః ధనమునకాశించి, ధనమే ప్రధానముగాగైకొని, కుమ రికకుఁ ముందురాబోవు నిడుమలను మరచి యట్టిముదుసలితొక్కనకిచ్చి వివాహము గావించిన మాతాపితలు కాలులుగాని మాతాపితలాః ఆపె ధుఃఖసాగరమునకంతటికిని వారే ముఖ్యకారకులుకదాః మఱియుఁ నాగ మ్మ జననీజనకులది శుద్ధవైదికకుటుంబమవుటంజేసి భర్త మృతినొందిన పిల్లకు కేశములుంచిన బందుగులధిక్షేపింతురను భయమున, వారామెకు షోడశప్రాయముననే కేశఖండనముఁ జేయఁదలపెట్ట యామె యిరుగు పొరుగుననేయున్న యిరువదేండ్లప్రాయముఁగల నొకచిన్నవానినిఁ దీసికొని స్వగ్రామమును విడిచి విన్నకొండకేగి యచ్చట తురుమెళ్ళవారిగృహము నొకదానిని బాడిగకుందీసుకొని యుదరపోషణార్థమై పూఁటకూండ్లంబెట్ట నారంభించె. త్వరితకాలములోనే యామెపేరు పశ్చిమమున దొనకొండ, గజ్జలకొండ, మార్కాపురము, కంభము, కర్నూలు, బళ్లారి మొదలను

తూర్పున శాపల్యాపురము, నర్సారావుపేట, సాతులూరు, గుంటూరు, మంగళగిరి, బెజవాడ ప్రాంతములవఱకును వెల్లడియై ప్రసిద్ధికెక్కినదా యెను. ఆమె చేసెడిది నీచవృత్తియైనను ప్రజలందరు నామెను నిరతాన్న దాసురాలనియు, గృహము నిరతాన్ననిలయమనియు ననెడివారు.

ప్రథమప్రకరణములో నుడివిన వత్సరమునకు, నసగా 1679 వ సంవత్సరమున నాశ్వయుజశుద్ధ తదియాభట్టారకవాసరంబున రంగరాజను నతఁడు గుంటూరుపరగణా సాతనపల్లితాలూకాలో చేరిన క్షీరసాగరమను నొకపల్లియయందున్న తనమాతురుఁడగు గజపతిరాజున కొడల స్వస్థతగా నుంపుటంజేసి యాతనిని దర్శించుటకై సువర్ణసగరమునుండి బయలు వెడలి, మార్గమున ప్రస్తుతమప్పుడు విన్నకొండను పరిపాలించుచున్న సార్వభౌముండగు నారాయణామాత్యుఁడాతనికి బాల్యనేస్తకాడగుటంజేసి వానిని దర్శింపఁ గుతూహలాయత్తచిత్తుండై నాటిదినమున నక్కడవిడసి రాజదర్శనముంజేసె. నారాయణామాత్యుఁడు రంగరాజును వెంటఁబెట్టు కొని వరణములను, యందుగల శృంగారశిల్పిపనులంజూపి తదనంతరమా కోటకు వాయవ్యమూలగానున్న యారామములోనికిం గొంపోయి యుద్యానవనమునంతను చూపించి, నానావిధములగు పుష్పములను ఫల ములను గోసియిచ్చి నాటికాతనిని తనగృహమునకు విందున కరుదెంచ వలయునని కోరెను. కాని యతఁడు లజ్జాకరుఁడై యందులకియ్యఁగొనక „ఎందుకులెండి. ఎన్నిపర్యాయములు వచ్చుచు నేగుచుందుము. ఈప ర్యాయము వచ్చినప్పుడు తప్పక మీగృహమునకే వచ్చి విడిసెద. ఈదిన మునకు నన్ను విడనాడ బ్రార్థింపుచున్నవాడను. నాగమ్మగారు నా నిమి త్తమై పేదియుంచు తీరామరచి యామెను వంట చాయవలయునని యను జ్ఞ నిచ్చినాఁడ.” నని నుడువ యాతఁడు „సరియేలెండి. జ్ఞాపకముంచుకొ

నుఁడు. ఈపర్యాయిమెప్పుడైనను మీరాయూరు వచ్చుట తటస్థించెనేని మీగృహమున విడిసెదనేమో చూడుఁడ" ని మొగమోటపు మాటలం బల్కి యాతనిని వీడుకొల్పె.

షష్ఠప్రకరణము.

తదనంతరము రంగరాజు నారాయణామాత్యుని వద్దనుండి వచ్చిన తోడనే తన తలపాగాను తీసి పడమటి యింటియందున్న చిలుకకొయ్యకుఁ దగిల్చి, చొక్కాయ మున్నగు వస్త్రములం దీసి యొకబల్లపై నుంచి యంగవస్త్రముఁ దాల్చి స్నాతుండై, నైరుతిమూలగానున్న మహాసనమునందు తన్నిమిత్తార్థమై వడ్డించియున్న తావున కేగి పీటపై నధిష్టించె. రంగరాజున కొకభాగమున నాగమ్మయు నొక చౌకలిపీటను వైచుకొని కూర్చుండెను. నాగమ్మ పూఁటకూళ్ళను పెట్టుట కారంభించిన దాదిగా నాదాయురాలగుటం జేసియు, కొల్లగా లక్ష్మినిచే నేయుటం జేసియు, తానుశాకాదుల పచనముఁ జేయుట చాలించి యిరువుర వంటలక్కలను, యిరువుర వంటబ్రాహ్మణులను నేర్పరిచెను. తాను మాత్రము పైగానుండి వారలచే రంగరాజువంటి ఘనులేరైన నరుదెంచి నప్పుడు తన చౌకలిపీటను వంటఁజేయువారి పరిసరముననే వైచుకొని, కూర్చుండి వారల పేక్షించు నట్టికాని, లేక వారలకుఁ బ్రీతికరములైనట్టికాని శాకపాకాదులను పిండివంటలను చేయించి, వారల కది యీరీతిని చేయవలెను. వీరల కిది యీతెన్నున చేయవలెనని చెప్పెడిది.

రంగరాజున కానాఁడు గల మాన్నంబులు, వంటకంబులుఁ బొగలిపులిమోగిరంబు, మిరియంపుఁబొడి, మెంతికూటు వసంబారంబుఁ జింత

పంచులు, సిరికలు, బచ్చుఖర్జూరు బిండ్లూరుఁగాయలు, ధధ్యోజనంబు, జు
న్నులు మీఁగడ పెరుగులు, నవనీతంపు ఘుటికలు, నోలుప్పుఁ బప్పుపప్పు
డంబులు, వఱుగులు, వడియంబులుఁ బెరుగు వడియంబులు నివి మున్ను
గాఁగల పరికరంబులును, మఱియు వడపప్పు బేడలు, వేపుఁడులు, బూరు
గులు, బూదులుఁ బాకపుఁజలిమిడి కాయమ్మలుం, జిమ్మిటంటులు, మూ
గలుఁ లాజలుఁ బేలాలు, జటికాఱుకులు, సారపప్పు, జీడిపప్పు, బాదంగి ప
లుకులు, ఖర్జూరములు, ద్రాక్షలాదియైన ఫలహారంబులును, దోసెలు,
పీసెలు, రొట్టెలు, ళిప్పట్లపంబు లతిరసంబులు సుకియలమృతకలశమ్ములు
పోగులుఁ జక్కెరబుడగలుఁ గరిజలుఁ బూరివిళంగాయలుఁ దేమసంబును
బాలకాయలుఁ గారపుగారెలు మున్నగు భక్ష్యంబులం జేయించె.

హోమకుంచమునఁ వడ్డించిన యూపరికరాదులంజూచి రంగరాజు
విపరీతచేతస్కుండాయె. రంగరాజు వాటనెల్లఁ దినజాలక, తన కతిప్రీతిక
రములగు వాటినెల్ల లేశముగా గలుపుకొని భుజించుచుండెను. అంతట
నాగమ్మ రంగరాజు నెట్లయినను బలుకరింపవలెనన్న వాంఛ డెందమునఁ
గలదై యిట్లనియె.

నాగ:—“అయ్యా! రంగరాజుగారూ! మీరు గొప్పవంశమునం
దుఁ జనించినవారు. అందు రాజులుకదా? మీస్వగృహమున నున్నంత
సుచిగా మాపరికరములు, ఫలహారములు, పిండివంటలు, భోజనమును యుం
డదు. ఎన్నఁడును పూఁటకూళ్ళయింట భుజించి యెరుఁగరు. మావంటల
యందు లోపాలోపములున్న క్షమింతురుగాక. ఏబాగుననో నేఁటిదవసము
నకుఁ గష్టపడి భుజింపుడనెను.”

రంగ:—“సరేలెండి. ఇంతసుచికరములగు పదార్థములను మా
స్వగృహమునందైనను చేసికొనము. రాజులన్న నామమే గాని యిన్ని ప
రికరముల ఫలహారముల నిత్యమును జేసుకొందుమని తలఁపకుము.

ఇక్కడికే యివి వెక్కసమైనవి. మఱియు నేటిదినమున మీవంటి బ్రాహ్మణులయింట భుజించుటవలన నాకోర్కెలీడేరె. ఏలనంటిరేని నాకనేక దినములనుండి బ్రాహ్మణుల గృహమున భుజింపవలెనన్న యొక్క వాంఛ కలదు. ఎంతటిమాట శెలవిచ్చినారూ? అని రంగరాజు ప్రత్యుత్తర మిచ్చెను."

నాగ:—„దానికేమిలెండి. ఏలాగునైనను బీదభోజనము బీదభోజనమే. అయితే తమస్వస్థలమే యూరు?"

రంగ:—„అమ్మా! మాస్వగ్రామము సువర్ణనగరము."

నాగ:—„ఆలాగునాండి. అయితే తమ గృహనామధేయము?"

రంగ:—„మాగృహనామధేయము రామరాజువారు."

నాగ:—„అయితే రామరాజు గజపతిరాజుగారు మీబంధుగులేనా?"

రంగ:—„వారు మాజనకులే."

నాగ:—„ఓహో! ఆలాగునాండి! నేనింకా మీరెవరోయని తలంచుచున్నదాన. మీజనకుని యపారఖ్యాతి యేమని నుడువవచ్చును. అంతటి మహానుభావులెక్కడ నీకాలమునఁ గానరారు. అయితే మీ తండ్రిగారింకను హైదరాబాదు నిజాముగారి వద్దనేయున్నారాండి?"

రంగ:—„ అవును. ఇంకా నక్కడనే దివానుగానున్నారు. అయితే మీకీపూఁటకూళ్ళవలన లాభమేమైన వచ్చుచున్నదా?

నాగ:—నాయనా! „ఇంతవఱకు, మీదయవల్లను మీజనకుని దయవల్లను ముఖ్యముగా నాభగవానుని కృపవలనను యేదోకొంత యాదాయము వచ్చుచున్నది. పది బఱ్ఱెల యొక్కయు నైదు గంగిగోవుల

యొక్కయు పాడి సమృద్ధిగానున్నదండి ఆయూరి కరణమో యేట, యీ యూరికరణమో యేట కొల్లగా చొప్పను, పచ్చని నవనీతపు జొంపములను పంపుదురు. అందుచే పశువుల మేత కేమియు గొఱంతలేదు. మఱియు నేనీ వత్సరము రామేశ్వరపెరిగు బోవలెనను తలఁపుకలదు. మీవంటిఘనులెవ్వరేని వత్తురేమో యేమైన ధనసహాయముఁ జేతురేమోయని యెదురుచూచుచున్నదాన. నేటికి నాకోర్కె లీడేరె."

రంగరాజు తనవెంట నొక మడేలును కూడా గొనివచ్చెను. వాని పేరు సంగన్న. వానిని భోజనమునకు మిక్కుటముగు పొద్దుఁబోయె. అందుచే రంగరాజు నాగమ్మగారితో నిట్లనియె.

రంగ:—నాగమ్మగారూ! „నాభోజనము కావచ్చినది. మాభృత్యుఁడగు సంగన్నకు భోజనము వేళ తప్పుచున్నయది. కావున వానికి త్వరితగతి భోజనము వడ్డింపుడనెను."

నాగ:—అయ్యా! „అట్లాగునసే వడ్డించెద. ఇదే తర్లుచున్నదాన."అని రంగరాజు కూర్చున్న స్థలమును విడలివెళ్ళెను. ఇంతలో రంగరాజు భోజనము పూర్తియయ్యెను.

చాకలి సంగన్న భోజనముచేసిన తదనంతరము రంగరాజు నాగమ్మను పిలచి „అమ్మా! నాగమ్మగారూ! మీకివ్వవలసిన పయికమెంత?" యని యడిగెను.

నాగ:—నాయనా „మీవంటివారిని యింత యివ్వవలయునని యమునుగను. నీ రాకరుణాకటాక్షము. మాయదృష్టము. అయినను మీరు పారిపోయెదరా యేమి? మీధనం బెక్కడకుఁ బోవు?"

రంగ:—అంతట రంగరాజు అమ్మా! „మేము పారిపోవుదుము;

మీకీవ్వమనికాదు. మేము పిఱువాత పయనమై వెళ్ళవలెను. అని చె
ప్పి తన నౌకర్యాయ జేబులోనుండి పండ్రెండు రూపాయీలను దీసి యా
మె హస్తమునందుంచె.

నాగ:—రంగరాజుగారూ! "అంతతొందరగా నేగుట కంతటి
కృత్యమేమియున్నది.? నేటిదినమున కాక రేపుపయనమై వెళ్ళవచ్చును."

రంగ:—నాగమ్మగారూ! "ఇంకొక్క గడియకాలమైనను నిలు
చుటకు వీలులేదు. మాయమ్మగారు మా మామగారియొడలస్వస్థత
గా నుండుటంజేసి, నేగనన్నకొలందిని నీవేగక తప్పదని బాధించి బ
లిమిం బంపెను." అనెను.

నాగ:—"అవునండి. మీకేమియెరుక వారిది ప్రేగు సంబంధము
కావున యటుల బాధించుచుందురు. చూచినారా! మీరు వెళ్ళనన్నప్పటి
కిని యామె బలవంతముగా నెట్లు బంపినారో పెండ్లియై, భర్తతోఁ గా
పురము జేయుచున్నను పేగుబాధ యెట్లు తప్పును నాయనా! మఱియు
నిట్టి సమయమునందు మీరాగుటయు నుచితముగాదు. నేనాగవలయునని
యనుగుటయు మంచిదికాదు. మఱియు మీరెటుల నేగెదరో కాలముఁ
జూడ కాసికాలము వచ్చి కూర్చున్నది. పగలే బందిగాండ్ర భీతి మిక్కు
టముగానున్నది. మీరెటుల నేగెదరో నాకుఁ దెలియకున్నది. అయిన
ను యెవరి విధి నెవరు తప్పింపఁగలరు. ఏకాలమున కేదికానున్నదో తె
లియదు. కానిమీరాభగవంతునియందే భారముపై చుండు. మీరు తెల్ల
వారుజామున నేగెదమనుచున్నారు. మీరు నాకంటె పసిందిలేవఁజాల
రు. నేను మిమ్ములను నిద్రనుండి మేల్కొలిపి పంపెద. ఇక్కడకే
మిక్కుటమగు పొద్దుపోయినది. నెలగుంకినది. పండుకొనుడనెను."

సప్తమపరిచ్ఛేదము.

అంతట రంగరాజు చాకలి సంగన్న పడమటింటిగదిలో పక్క వేసిన మంచముపైఁ బవ్వళించెను. చాకలి సంగన్నయు రంగరాజు మంచము సమీపముననే నేలపై పండుకొనెను.

తదనంతరము నాగమ్మ గృహకృత్యములు సవరించుకొని పడకటింటి గదిలోనికేగి పట్టెమంచముపై బరుండెను.

తెల్లవారుజామాయెను. తొలికోడి కూసెను. అంతట నాగమ్మ రంగరాజును, చాకలి సంగన్నను లేపి పయనమునకు వేళయైనదని చెప్పి జాగరూకతతో నేగవలెననియు, మరల వచ్చునపుడు తన గృహమునకే రావలసినదనియు తనను మరచిపోవలదనియు చెప్పి వారలఁ వీడుకొల్పె.

రంగరాజును మడేలు సంగన్నయుఁ గృహమును విడచి నాలుగు సందులఁ దాటి రాజరస్తానుఁబడి విసవిస నడవసాగిరి. వఱువాత యవ్వటం జేసి యానిశను యూరాయూర రాజరస్తా వృక్షముల క్రింద శయనించి తెల్లవారుజాముననే వారివారి గ్రామములకుఁ బయనమై పోదలచుకొన్న కొందరుబాటసారులును, వీధియరుగులపై బరుండిన మఱికొందఱు తెరువరులును, ,,ఒరే వెంకన్న ! ఒరే పుల్లయ్యా! తెల్లవారిపోవుచున్నది. ప్రొద్దెక్కక ముందాపల్లియఁ జేరవలెను. లేవండి; లేవండి,, అని కొందరు మేల్కొలుపుచుండిరి. అందింకను కొందరను జేష్ఠాదేవి వదలలేదు. ,,అప్పుడే యెక్కడ తెల్లవారినదిరా? వెళ్లుదము తొందరేమి" యనువారు కొందఱును నేత్రములఁ నలుపుకొనుచు లేచువారుకొందఱును యుండిరి. అందొక

తెరువరి, గజమువంటివాఁడు, పెద్దయాలిచిప్పలంబోలు నేత్రములవాఁడు, మార్గమున విసవిసఁబోవుచున్న రంగరాజునుఁ బిలచి మీరేగ్రామము వెళ్ళెదరని ప్రశ్నించె.

అంతట రంగరాజు తాము క్షీరసాగరముఁ వెళ్ళుచున్నారమని ప్రత్యుత్తరంబిచ్చె. అందులకు పాంథుఁడు, మేమును మీరేగెడి గ్రామమునకే వచ్చుచున్నారము. తోఁడుగాఁ గలసి యేగవచ్చునని చెప్పి పంఱుకొన్నవారలనందఱను మేల్కొలిపి కలసి పయనమై బాటఁ సాగించిరి.

ఈబాటసారుల యజమానుఁడు నారాయణదాసు. శ్రీశఁడు రంగ రాజారోహించిన యాకృతియశ్వమునే నారోహించెను. వీరు గ్రామముఁ దాటి దశపరుగు లేగునప్పటికరుణోదయమయ్యెను. తూర్పున, జలజాప్తుఁ డొక యగ్నిగోళచందంబున ధగధగ మెరయుచుండె. అంతకంతకుఁ దరణికిరణవారము హెచ్చఁజొచ్చెను. వీరల తాపము మెండాయెను. పరిసరమున నేదైన నొకగ్రామమైనను లేదు. వాటింకను బరుగ్రాఁ నిరువదిరెండుమైళ్లేగవలయును.

రంగరాజు మాతృభాషలైన, తెనుఁగునందును, సంస్కృతమునం దును నధికప్రియుఁడు. గొప్పజ్ఞాని. సర్వసద్గుణాలంకారుఁడు, మతాధిక్య తఁగలవాఁడు. రంగరాజునకు, మార్గమునఁ దనయశ్వముపైఁ బోవునపుఁ డు, మాతృభాషాదుస్థితి డెందమునఁ దగిలెను. అందుచే దానినిఁ గూర్చి చింతించుచు, వెనుకకుఁ దగ్గుచు, తనతురగమును నెమ్మదిగా నడపించు చుండెను. అంతట నారాయణదాసు తనతురగమును వెనుకకుఁ మరల్చి రంగరాజును సమీపించి యాతని వ్యసనకారణమును, తనయశ్వమును నంతమందముగా నడపించుటకు హేతువును నడిగెను.

అందులకాతఁడిట్లనియె. ,,అయ్యా నారాయణదాసుగారూ! నా వ్యసనమునకేమియుఁ గారణములేదు. నామాతృభాషాదుస్థితియే నాదుఃఖమునకుఁ గారణము. తొల్లి మనమాతృభాషయైన తెనుంగును, సంస్కృతమును నెంతటిఘనత వహించినవి. ఎందఱినృపులచే నాదరింపఁబడినవి. ఆహా! నేటికాలమునకు మనతల్లి కిట్టిదుస్థితి తటస్థించె. ,,సుపుత్రాత్క్రొంపవీకరాయన్నట్లు మనమాతకిందఱు సుపుత్రులు జనించి గృహానామమును వెలువఱిచి వృద్ధిలోనికిఁ దెచ్చుటకు మారుగా క్రొంపను ధ్వంసముఁ జేయుచున్నారుకదా? అకటా! ఇట్టిబుద్ధిహీనులకు లజ్జలేదుకాబోలు. నీతివిహీనులమై తల్లికి హానిచేయుచున్నామనుమాటఁ దెలియఁగజాలకున్నారేమో. వీరినీతియేబుగ్గిలో కలసినది. వీరలకెంత జ్ఞానమున్నను, తమమాతకు హానిచేయుచున్నామను మాట గ్రహింపఁజాలని వీరల జ్ఞానము క్షీరమును మంటిలో బోసినచందంబేకదా? ఎక్కడఁ జూచినను రాజభాష మితిమీరి యెల్లరును నదేయభ్యసించుచున్నారు. ఏపుట్టయొద్ద నాలకించినను యాభాషే. ఏయువతి నేర్చినను యావిద్దియయే. ఎల్లెడఁ జూచినను సాగరజలధిచందంబునఁ బొంగిపొర్లుచున్నది; సరియే; మనరాజభాషయైన హూణంబట్లు వెలువడి పారుచున్నందుల కెంతయు సంతసించుచున్నాఁడ. ఏలనన, తల్లి, తండ్రి, గురువు, రాజు వీరు నలుగురును దైవాంశసంభూతులుకదా? ఏను దైవమునకెప్పుడు మనరాజభాషయైన యాంగ్లేయమును, వారిరాజ్యమును, శుక్లపక్షంపుచందురుని చందంబున వృద్ధియవునటులఁ బ్రార్థింతు. రాజభాషయందలక్ష్యముఁ జేసిన రాజద్రోహియగుదును. కావున రాజభాషయు పఠనీయమే. కాని మాతృభాషాతనయులైన వీరు తల్లిని నంతపక్షపాతముగాఁ జూచుట క్షేమకరముగాదు. ఏలనన, మనమాతకు ప్రాప్తించిన యిడుమలే మనకిడుమలు. ఇరువదిపక్షములు మోసి కనిపెంచి వృద్ధిలోనికిఁ దెచ్చి సర్వకాలసర్వావస్థలయం

దును మనక్షేమమునే కోరుచున్న మాతకుఁ ద్రోహమాచరింపుచున్నఖలు లీ ఖలులుగాక మరేమనఁదురు. ఆహా! జ్ఞానమును కలిఁగియుసజ్ఞానమనెడి యంధకారమునఁబడిన యంధునిచందంబున నున్నారే. ఏమికాలవిపరీత ము. నేటికాలమునకు భార్యామణిగారు గృహమునఁ దిగినారుకదాయని తల్లివంకఁ నొకనేత్రముతోడనైనఁ జూడక, భార్యను పులకండము చం దంబున జూచిన యెంతసొంపుగానుండునుఁ? లేక చిన్నతనమునుండియు మనలకనిపెంచినది తల్లి; నేటిదినమునకు కదా మనభార్య వచ్చినది. దీని మాటయందు విశ్వాసముంచరాదు. మనతల్లి భార్యపై నెన్నికొండెము లంజెప్పినను న్యాయమును సహా పరిశీలింపక, తల్లి యన్నతమహామునాయని భార్యపైఁబడి మర్దించిన యెంతయింపుగానుండునో యాలోచింపుఁడు. కావున, నోచదువరులారా। మాతృభాషాప్రియులారా! మాతృభాషాతన యులారా! మీరుఁ జేయుచున్న తప్పిదమును విచారించుకొనుఁడు. బయ లుదేరు సంతతికి నీతిని బోధించుటకుఁ మారుగా దుర్నీతిని బోధించి మహా ద్రోహమునుఁ జేయుచున్నారు. తొల్లి మనపూర్వులురచించిన గ్రంథము లనైనొక్కరును చూడరుకదా? కటకటా! పూర్వమెంతో ఘనతవహిం చిన గొప్పగొప్ప పురాణాదిగ్రంథములును శాస్త్రములును బీదపడియె. తొల్లి కాళిదాసు, నన్నయ, తిక్కన, పోతన్న మున్నగువారలు సంస్కృ తాంధ్రభాషలయందుఁ గడితేరి మాతృభాషను వృద్ధిబొందింపలేదా? దేశమున కత్యంతకృత్యముల నాచరింపలేదా? ఆహా!

గీ॥ "మోక్షలబ్ధికిఁ గేవలమూలమైన
జ్ఞానమును దెల్పు కృతులసంఖ్యాకములుగఁ
దొలి పెద్దలు రచియించిరెల్ల జనుల
మదిననుగ్రహమునఁజేసి మెసఁగమెసఁగ॥

గీ॥ సంస్కృతజ్ఞానమవనిఁ బ్రశస్తిఁగాంచ
జగతి కెల్లను నొజ్జయౌ శాశ్వతము
గుఖ్యాతినందెను మనదేశమాత; యిందు
నించుకయు లేదుగా పరాపేక్ష మనకు॥

ఉ॥ ధీసకలత్వసంపదన
తీంద్రియదృష్టినిజేసి జైమిని
వ్యాసకణాదగౌతమ ప
తంజలులుంగపిలుండు మున్ను
పన్యాసమొనర్చినట్టి వివు
లాగమతంత్రముంబురాణముల్
భాసురవేద కల్పక గ
ళన్మకరందము నాగఁదత్త్వవి
జ్ఞానఁ జరించుభక్తులను
గావనస్వయంభగవన్ని బద్ధమై
భాసిలుగీతయున్నిగమ
వర్గముదుర్గమయ్యె, శాస్త్రముల్
మాసెను, ధర్మనిష్ఠయును
లంబు ఖిలంబయిపోయె నియ్యెడం
బాసె నశేషవిద్యలును
వమ్మయిపోయె సమస్త సత్కళల్”

అని యీపద్యములంజదివి నారాయణదాసుగారికి వినిపించి వెం

డియు నిట్లనియె. నారాయణదాసుగారూ! ఇంతకును ముఖ్యహేతువైక
మత్యములేకఁపోవుటయేకదా! ఐకమత్యమనెడి రత్నమే యున్నయెడ
మనమాతృభాషకిట్టి దుస్థితి వాటిల్లునే? అనేకములగు గడ్డిపోచలు నొక
వెంటిగానేర్పడి మదపుటేనుగును బంధించుచున్నవే. వేనవేలు పిపీలికము
లేకీభవించి బలవంతమగు ఫణిని వధించుటలేదా? కావున సంఘీభావ
మే బలమని మనమెఱుంగవలయు. మఱియు నొక్క గొప్పవింతఁ జెప్పె
ద నవలోకింపుఁడు. కర్మముచాలక గృహమునకొకడెవ్వఁడైన మాతృ
భాషాప్రియుఁడు జనించెనేని వానిని యాభాషఁ జదువనీయక, పెక్కుడు
మలఁబెట్టియుఁగొట్టియు దిట్టియుఁబాధించెదరు. తెనుఁగుకాని? సమున్న
తమునుకానిపఠింపవలెనన్న వాంఛతోఁపొత్తముఁదెచ్చి రెండుమూఁడక్షరము
ల నుచ్చరించుసరికి, యింటనుండి జనకుఁడో, జననియోహస్తమున నొక
వేముంబట్టివచ్చి కరుణలేశమైనను లేక యెల్లవేళలయందు నదేపఠింతువని
నెప్పి మోదుదురు. అకటా! కాంచువారికిని, వినువారికిని హృదయములు
కఱఁగవుగాబోలు. వీరలహృదయములు నల్లకొండశిలలు కాబోలు.
"తాఁజెడ్డకోతి వనమంతయుఁ జెరచె"నన్నట్లు తాము మాతృభాషపైనొ
క్కనేత్రమైనను వైచక యొక్కభాషయందే డెందముఁ దగులుకొన్నవా
రైయుండుటయేగాక జననిం బ్రేమించుచున్న యాబాలునితల్లినుండి యె
డబాపుచున్నారే. అకటా! వారెట్టివారైయుందురు? ఓమాతృభాషా
ప్రియులారా! మాతృభాషాతనయులారా! మాతృభాషోద్ధారకులారా!
జ్ఞానులయ్యు, నజ్ఞానసాగరమునఁ మునుంగుచుఁ దేలుచున్న యాంధ్రు
లారా! మనరాజ్యపాలకులగు హూణులు మనలకు నీతిని బోధించుచు
న్నారే. కొంచెమాలోచింపుఁడు. వాస్తవముగా మనవారు వారిని మన

కంటె హీనజాతివారిగా నెంచినను వారలను నుతించకపోయినను, వారలా చరించుచున్న కృత్యములంబట్టి వారలు ఘనులేగాని కొద్దిపాటివారు కారనియు, వారలాచరించుచున్న కృత్యములంబట్టి చూచినవారు ప్రపంచకమున కంతకును నీతిని బోధించుచున్నారనియు నాయభిప్రాయము. మఱియు,

"చ॥ చెనకులమందు సంభవము జెందిన మానవుఁడైన, వానికిం
గనుసుగుణంబులున్న నుతిగాంచుటకర్హుఁడుగాక గర్హుఁడే?
పుడమినిగంటకాకులను భోగికులావృతమైన కేతకిం
బొడమినవయ్య గర్భదళముల్ గొనఁ బాత్రముగావె? మిత్రుఁడా."

అట్లు, కులమందేమియుఁ లేదు. నిర్మలవిజ్ఞానవిశారదుఁడును, బ్రహ్మజ్ఞానతత్పరుఁడును నగు గుణరత్నాకరుఁడే బ్రాహ్మణుఁడు. నుతిఁగాంచుట కర్హుఁడు. కాని జాతిచేత ఘనుఁడయ్యు నాచరించుకృత్యములెల్ల నీచునికన్నను కనికష్టముగానున్న వాఁడు నుతిగాంచుటకుఁ గర్హ్యుఁడే గాని యర్హుఁడు గాఁడు. ఇంతయేల? సుత్రామపత్రాభరణరక్షకుఁడును, విశ్వమోహనుఁడును, దైత్యారియు, నందకుమారుఁడును నగా శ్రీకృష్ణుఁడు పాండవుల రాయభారియై కౌరవులకడకేగినపుడు దుర్యోధనుని గృహమున విడియక కులముచేఁ సూద్రుండగు విదురునియింటవిడసె. అంతటఁ ధృతరాష్ట్రనందనుఁడు, దుర్యోధనుఁడు, శ్రీకృష్ణునివద్దకేతెంచి

యుత్తమక్షత్రియకులసంజాతులును, చుట్టములునునగు వారిగృహములకుఁ దాక సూద్రునియింట భుజించుటకు హేతువడిగినతరి శ్రీభగవానుఁడు వానికేమని నీతిబోధించెి కావున రాజపరిపాలకులతిశ్లాఘనీయులేయని నుడువుచున్నాడను. ఉదయాద్రి మొదలు, హస్తమాద్రివఱకును వారి మాతృభాషవ్యాపింపని దేశముకలదా? కావున వారలఁగాంచి స్తుతిసిం దెచ్చుకొని మాతృభాషపై నొకనేత్రమును నుంపుడు. శ్రీమదఖిలాండకోటిబ్రహ్మాండ నాయకుఁడును, నిర్వికారుఁడును, కర్మసాక్షియు, దనుజకుల మర్ధనుఁడునునగా భగవంతునిచే సృష్టింపఁబడిన యీమాయావికారమైన ప్రపంచమునంగల కోటులలోనికెల్లను జంతుకోటియు నందూ మానవజన్మంబును నుత్తమోత్తమమైనది. అందు పురుషుఁడై జనించుట గొప్ప పుణ్యాత్మునికిఁ గాని లభింపదు. ఇఁకనట్టి యుత్తమజన్మంబెత్తినందులకు మానవుని కృత్యమేమైయుండును? లోకమునకుఁ దనశక్తి కొలఁదినిపాటుపడి పురుషార్థకములను సంపాదించుటయే. పురుషార్థకములు చతుర్విధంబులు. అవేవన, ధర్మార్థకామమోక్షములు. ఇందు మానవుఁడు సంపాదింపవలసిన పురుషార్థకమంత్యపురుషార్థకమే. ఇది సంపాదించుట సులభసాధ్యముఁగాదు. ఇఁక నీమోక్షమనెడి పురుషార్థకరత్నమును పొందుటకేదైన తెరువుఁ గలదాయని ప్రశ్నించుకొన్నచో, * సదాద్వైతభక్తిత్పరుఁడై, హేయమై, వినశ్వరమైన యీశరీరమునందును, ధనమునందును యాస్థమాని తనమాతృభాషను, కులమును వ్యాప్తిలోనికిఁ దెచ్చుటకై పాటు

* అనగా రాజభాషను నిరాకరించి, రాజభాషను పఠింపక, దొరతనసంబంధమగు పనులఁ జేయగూడదని ధనము నార్జింపరాదనియు కాదు. రాజభాషను పఠింపవచ్చు. దొరతనోద్యగములఁ జేయవచ్చు. ధనమును నార్జింపవచ్చు. కాని రాజభాషను

పకులయే యాంమోక్షమనియెడి రత్నముఁ బొందుటకుమార్గమని తేలుచున్నది. అటులఁ బాటుపడినవాఁడే సకలగుణరత్నాకరుఁడు లోకోత్తముఁడు నుతిగాంచుట కర్హుఁడు. వానికి మోక్షము కరస్థము. అటులఁ బాటుపడనివాఁడు సకలదుర్గుణరత్నాకరుఁడు. లోకాధముఁడు. నుతిగాంచుటకు నర్హుఁడు. మఱియు వానిముఖము మార్జాలిముఖము కన్నను కనికష్టము. వఱువాతలేచి వానివదనముఁ దర్శింపరాదు. దర్శించినవానికానాఁడు కీఁడు మూడినదనుకొనవలెను. మనము కలకాలము బ్రతుకబోము. మనప్రాణము బుద్బుదప్రాయము. జీవించిన లేశకాలములోనైనను ప్రపంచముపై నుడివిన సధర్మకార్యముల నాచరింపవలయు. మనల వెనువెంటవచ్చునది కీర్తియే. కావున మనమాతృభాషకై పాటుపడవలెనని సెప్పి వెండియు నిట్లనియె. నారాయణదాసుగారు! మఱియొకవింతఁ జెప్పెద నవలోకింపుఁడు. మాతృభాషయందువ్యాకరణమంతయు మూలఁబడియె. ఏబాలుని కాంచెదమన్నను వ్యాకరణనామము నుచ్చరించునరికే శిరోవేదనము మొదలుపెట్టు. అకటా! ఇదియంతయు మనల పెద్దలబుద్ధిలేమిచేతనేకదా? అదియేయున్నయెడ మనమాతృభాషకిట్టిదుస్థితియేల సంభవించు? ఐకమత్యమేయున్నయెడ మనదేశమాత యెంతటి యున్నతస్థానమున నధిష్ఠింపవలసినది. మఱియు నికాలమున మాతృభాషాప్రియులు కొందఱున్నను వారలలో వార

చదివి యుద్యోగములఁ జేయుచున్నాముకదాయని, తమమతమును, మాతృభాషను విడనాడి యన్యమతభాషయందే డెందముఁ దగులుకొనియుండరాదనియు, పక్షపాతబుద్ధిలేక రెంటిని సమముగాఁ జూడవలెననియు, లేక, కొంచెమభిమానముంచి మాతృభాషయందే యధికశ్రద్ధందీసుకొనవలెననియు భావము. మఱియుఁ ధనము నార్జించుటయందంతగా యాస్థ నుంచుకొనక, యార్జించుధనమును న్యాయరీతిని యార్జించవలెననియుఁ గ్రహింపవలెను.

లకైకమత్యమనెడి మాట సూన్యమైయున్నది. వారలు ద్విభాగములైరి. అందుకొందరు గ్రామ్యభాషయే వాడికయందుండవలెననియు, మఱికొందరు వ్యాకరణయుక్తంబగు భాషయే వాడికయందుండవలెననియు వాదులాటలు పెట్టుకొనిరి. సరియే వ్యాకరణయుక్తంబగు భాష వాడికయందుంచవలయునన్న బాగుగనేయున్నది. కాని గ్రామ్యభాషయుక్తమగుభాషయనుమనవారు నూతినముగాఁ దెచ్చిపెట్టుట "నాకవిత్వము కొంత తాటిపాకవారి పయిత్యము కొంత" యన్నట్లున్నది. తొల్లి మన పూర్వులే గ్రంథముల గ్రామ్యమందు రచించిరి? అట్టి గ్రంథములను వేటిని కానవే. ఇంతకుఁ గ్రామ్యంబననేమి? వ్యవహార సిద్ధంబై లక్షణవిరుద్ధంబగు భాషకదా? కావున నట్టి సమయమున గ్రామ్యమనెడి మాటను మఱచిన బాగుండునని నాతలంపు, వ్యాకరణయుక్తముకాని భాషయేమి భాష. వ్యాకరణయుక్తముకాని పాత్రములేమి పాత్రములు. వ్యాకరణయుక్తముకాని వ్రాత యేమి వ్రాత. వ్యాకరణయుక్తముగాక గ్రామ్యముగా రెండు మూఁడు తరగతులు చదివిన యంగన వ్రాయగలదు. మఱియుఁ బూర్వాచారప్రకారమాచరించుటయే శ్రేయఃకరము. సాధ్యమైనంత వఱకు బూర్వాచారమునుబట్టియే చరించవలెను. వారలు మనల నిటుల నాచరింపవలయును నటుల నాచరింపవలయునని బుద్ధిహీనులై చెప్పలేదు వారలవాతులనుండి వెలువడిన ప్రతిపలుకునందును నీతి కలదు. అనీతులఁ బుద్ధిమంతులు గ్రహింతురుగాక. గొప్పవారైనమనపూర్వులయాచారముల విడనాడుట క్షేమకరముగాదు. పూర్వులకంటె గొప్పవారలమని తలంపకుఁడు. గ్రామ్యభాషను బోధించుచున్నారనిన బాలుర నాశన

ము(జేయుచున్నారనియే నమ్ముచును. కావున గ్రామ్యమును విడనాడి వ్యాకరణయుక్తంబగు భాషను వాడెదరుగాక. అట్టివారలకు దైవంబు సకలకోర్కెల నీడేర్చుగాక" యని రంగరాజు నారాయణదాసుగారితోఁ జెప్పుచుండ భయమున గడగడవడఁకుచు నాగతి యిట్లాయెనని చెప్పుకొనుట కరుదెంచిన యంగనచందంబున మనతల్లి, భారతి ఆయన నేత్రములకుఁ గట్టినట్లు కాన్పించె. అంతట రంగరాజు తురగమునుదిగి నిలువఁబడి యుచితరీతిని నమస్కరించి యిట్లనియె

ఉ. "మాతరో! నీసుతుల్మనువు మాన్యచరిత్రులమేయ శేముషీ
ఖ్యాతులునై యనారతమఖర్వగతింధనధాన్య సంపదల్
ప్రీతికిమెండుగాఁగలిగి పేదరికంబునఁ బీదలై కలాచాతురిశౌర్య
సంపదల శాస్త్రపరిశ్రమమించి రెంతయున్॥

ఉ॥ ఈతఱిఁజూడ వారు ధన
హీనులు దీనులు సోమరుల్నయా
పేతులుగాను యజస్రమును
బేదరికంబున మున్గి యెంతయుఁ
న్నీతివివేకులై బలము విద్యయుఁ
బుద్ధియుఁ దక్క శీలమున్నీతియు
జాతియున్మఱచి నీచదశంబడియుండిరిక్కటా!

సీ॥ తల్లిరో! నీమది దైన్యంబుదక్కుము
నిరతిశయంబగు నీదు పూర్వ
విభవంబు బహువిధవిద్యాసమగ్రత

సకలకలాజాలసౌష్ఠవంబు
రాజకసాంఘికప్రముఖ నానావ్యవ
హారిసామ్యతయుఁ బెంపారఁ గాంచి
సర్వసర్వం సహాచక్రావసతంసంబుఁ
బురుషార్థసర్వస్వపూర్ణఖనియు

గీ॥ మోక్షవిద్యాలతాలవాలమును నుదాత్త
ధర్మకల్పద్రుమూలంబు ధాత్రివేశ
సంతతికి నొజ్జయునునయి సాటిలేక
యవనిఁ బ్రఖ్యాతిఁ గాంతు వీవచిరమునను॥

శా॥ ఉత్సాహంబున నీతనూజులు ప్రశ
స్తోద్యగముంబూని దుర్మాత్సరంబులు
నీడి యేకమయి నీమహాత్మ్యముంబూ
ర్వసంవిత్సంపత్తియు సత్కలాకుశ
లతన్విఖ్యాతివాణిజ్యసంపత్సంసి
ద్ధియుఁ గూర్పఁ గాంచెదవఖర్వంబై నయౌన్నత్యమున్"

అని పైనచెప్పినతెఱఁగున తల్లికి పూర్వకాలమునకును ప్రస్తుతకాలమునకును వ్యత్యాసములంజెప్పి, తగుకారణంబులంజెప్పి, యాబిడ దుఃఖమును నివారణఁజేసి వీడుకొల్పె. తదనంతరము నారాయణదాసు గారు రంగరాజునకనేకవందనములాచరించి యిట్లనియె. రంగరాజా! నీవింతటి ఘనుఁడవని యేనెఱుఁగను. నీశక్తి యిప్పటికిఁ దెల్లంబయ్యె. భారతి దర్శనంబున పావనుండవైతివి. మీముఖారవిందమునుఁ గాంచుటవలన

మేము పావనులమైతిమి. మీమతాభిమానమునకును, మాతృభాషా ప్రియమునకును నేనచ్చెరువొందుచున్నాఁడను" అనిచెప్పి కొంతతడవూరకుండి వెండియు నిట్లనియె. "రంగరాజా! నేను వేనవేలుగఁ గతలఁ విన్నాఁడను. కాని, అవియన్నియు నాడెందమున కంతగా యింపును కలిగింపలేదు. నాకనేకదినములనుండియు గొప్పకవులయొక్కయు శూరులయొక్కయు, చారిత్రముల వినవలెనన్న వాంఛయొక్కటి డెండదమునఁ గుందుచున్నది. ఎవరేకతలజెప్పినను కాశీమజిలీకతలను, హంసవింశతి మున్నగు కతలనే చెప్పెదరుకాని గొప్పకోవిదులయొక్కయు శూరులయొక్కయు, చారిత్రములం జెప్పరు. నేటికినాకోర్కిడేరెనని తలఁచెద. మీవచనామృతముచేతను, మీముఖారవిందమును కాంచుటచేతను నాగేహము పావనంబయ్యె. మఱియు నాకుఁ జిరకాలమునుండియు నాహృదయమునఁ గుందుచున్నవాంఛ నీడేర్చి నన్ను గృతార్థుంజేయఁ బ్రార్థించుచున్నాఁడను." అన విని రంగరాజిట్లనియె.

నారాయణదాసుగారు! మీరు నన్నింతగా కొనియాడఁదగదు. మఱియు మీరు నన్నడిగినయట్లు మీడెందమునఁ గలవాంఛఁ నీడేర్చెద. మీవంటి సంగాతికానిని నెందునుఁ గానను. మఱియు మీరు నన్నడిగిన హంశము నాదుఃఖమునెల్లను పారదోలె. ఏలనన నేను యిట్టికతలం జెప్పుటయందు విసుగు విరామమును లేకఁ జెప్పెద. కాని నేనెవరికేకతనుఁ జెప్పచూచినను, ప్రారంభించినతోడనే మీరు నుడివినయట్లు, "మాకాశూరులయొక్కయు, కవులయొక్కయు చారిత్రములక్కరలేదు. కాశీమజిలీకథలనైనను, హంశవింశతకథలనైననుఁ జెప్పి మాహృదయముల నంతోషపెట్టుము" అని నుడువువారేకాని యీచారిత్రముల నాలకింపువారెవ్వరును లేరు. నేఁడుగా మీవంటివారిమైత్రి యాభగవానుఁడు

కూర్చినాఁడు. నాకోర్కెలీడేరె. కావున నీకిప్పుడు కవిసంతతిని పోతపోసినాడన్నఖ్యాతింగాంచిన బమ్మెర పోతరాజకవిచారిత్రమును క్లుప్తముగాఁజెప్పెద. సావధానురలై యవలోకింపు" డనిచెప్పె.



అష్టమప్రకరణము.



బమ్మెర పోతరాజు.

ఈకవి శాలివాహనశకము ౧౩౦౦ వ సంవత్సరము నందనఁగా హూణశకము ౧౩౭౮ వ సంవత్సరమునందు జనించినట్లు తెలుఁగుభాగవతమును ముద్రించినవారు పీఠికయందు వ్రాసియున్నారు. ఈతనినివాసస్థలము కడపమండలములోని యేకశిలానగరము. ప్రస్తుతమీనగరము "ఒంటిమెట్ట" యనునామమున వ్యవహరింపఁబడుచున్నది. ఈతఁడు నియోగి బ్రాహ్మణుఁడు; ఈతనిజనకుఁడు కేసన; జనని లక్కమ్మ; పుత్త్రుఁడు మల్లన్న. ఇతఁడు కౌండిన్యసగోత్రుఁడు శ్రీనాథుని భ్రాతరుఁడు.

ఈతఁడు సంస్కృతాంధ్రములను తాను గురుముఖమునఁ జదువక స్వయంకృషివలననే అపారమైన ద్విభాషాపాండిత్యమును సంపాదించినాఁడు. ఇదియే యీకవియందుఁగల ప్రతిభావిశేషము. ఇప్రతిభావిశేషమే సహస్రవాతులం జాటుచున్నది. ఈతఁడుపాధ్యాయుని ముఖమున

విద్దియనభ్యసింపక పోవుటచేతనే యితఁడు గద్యమునందు "సహజపాండిత్య" యని వేసికొన్నాఁడు. మఱియు నితఁడుభయ భాషలయందును పరిపూర్ణపాండిత్యమును, ఒకయోగి యుపదేశమున సంపాదించినట్టును కాన్పించుచున్నది. ఈతఁడు తనబాల్యావస్థయందొకనాఁడు గోవులను మేపుటకై గ్రామపరిసరముననేయున్న యొకకాననమున కేగినప్పుడు చిదానందుఁడను యోగి యీతనికి రామమంత్రముపదేశించెననియు, దీనిని బట్టియే యీతఁ డుభయభాషలయందు నపారపాండిత్యమును సంపాదించెననియుఁ గొందరు నుడువుదురు. మఱియు "శ్రీపరమేశ్వర కరుణాకవితావిచిత్ర" యను భాగవతగద్యను మున్నగువాటినిఁ బట్టి విచారించి చూడగా శివప్రసాదమున పరిపూర్ణపాండిత్యమును సంపాదించినట్టును తేలుచున్నది. కాని, యీతఁడెట్లు పరిపూర్ణపాండిత్యమును సంపాదించినను యాభగవానుని కృపవలననే సంపాదించెనని నుడువవలెను. ఏలనన, దైవసహాయములేమి, నరుఁడభివృద్ధిలోనికివచ్చుట దుర్లభము. అతఁడు "సహజపాండిత్య" యనివ్రాసినను, రామమంత్రోపదేశమువలన వచ్చినదనివ్రాసినను. యాభగవానుఁడట్టి గొప్పవరప్రసాదమునిచ్చెను కావున యంతటిఘనుఁడాయెను. కావున యాతఁడింతటిపాండిత్యము నెట్లుసంపాదించెనను విషయమునుగుఱించి యంతగానాలోచింప నవసరములేదు. ఏదెట్లున్నను యీతఁడు దైవహాంశసంభూతులలో నొకఁడని యెంచవలెను. ఈతని సుగుణములు వర్ణనాతీతములు. ఈతనివాక్కులమృతము వంటివి. ఈతనినామము సకలపాపహారిణి. ఏకవియందునులేని ఘనత యీకవియందు గాన్పించుచున్నయది. ఈతఁడు కవితనంతను పోతపోసినాఁడు అందుచేతనే యీతనినామముకూడ "పోతన" యని ప్రసిద్ధికెక్కినది. ఈతఁడు కవిత్వమునుకంతటికిని పోతపోసిన హేమముమెఱుగును

తెచ్చినాఁడు. ఈతనియందే కవియందును లేనట్టి సుగుణములెవ్వియన
ఆతఁడితరకవులచందంబున ధనమున కాశించి, ప్రోత్రములరచించి, యే
నృపులకు నంకితముజేయలేదు. తానురచించినగ్రంథములనెల్లవె కుంతపుర
వాసుఁడును, సుత్రామకళత్రాభరణ రక్షకుఁడును, మురారియుఁగా
భగవానుని కంకితముఁజేసె. ఏనృపుఁడెన్నివిధముల యాపోతరాజును
తాను రచించిన గ్రంథముల తమపేర నంకితము చేయవలయునని బ్రతి
మాలినను వారల కంకితము జేయలేదు. అంత్యమున నానృపులాగ్రహ
వంతులై యాతఁడు రచించిన ప్రోత్రములం గోతులందియించి పాతిపెట్టి
నను వారలకు భయపడలేదు. వారలకంకితముఁ జేయలేదు. ఇందుల
కొక్క తార్కాణంబు కలదు.

ఈకవిరాజోత్తముని కొకానొకసమయమున శ్రీరామమూర్తి స్వ
ప్నమునఁ దర్శనమిచ్చి భాగవతమును శ్రీరామాంకితముగా తెనిగింపవలయు
నని యాజ్ఞాపింప యాతఁడాతని యాజ్ఞకు బద్ధుఁడై భాగవతమును శ్రీరా
మాంకితముగా తెనిగించెను. ఈవార్త కర్నాటపభువు విన్నవాఁడై తన
కాగ్రంథము నంకితముఁజేయవలయునని పోతరాజును కోరగా, యాతఁ
డందులకంగీకరింపలేదు. అంతట తనయాస్థానపండితుఁడును పోతన్న
భావమఱిదియునగు శ్రీనాధునితో పోతరాజు రచించిన భాగవతమును
తనకంకితముఁ జేయవలెనని యాతనికోడఁ జెప్పి తనకంకితముఁ జేయింప
వలయునని యాతనిని పంపెను. పోతరాజు యితరకవులవలె రాజుల
నాశ్రయించినవాఁడుకాడని నుడివితినికదా? మఱియు నాతఁడు ధనవంతు
డునుకాడు. కాని కృషికర్మచే గాలంముంగడపుచుండువాఁడు. శ్రీనా
ధుఁడు కర్నాటరాజును విడచి, పల్లకిపై నారోహించి యేకశిలానగరమున
కేగుదెంచుసరికి పోతనయు, కుమరుఁడును యూరిబయలిపొలములో
నుండిరి. అంతట శ్రీనాధుఁడు పొలమునకరుదెంచి పోతన కుమరునిచే

యరకకట్టించి దున్నించుచుండుట కాంచెను. అంతట శ్రీనాథుడు తన మహాత్త్వమును పోతనకు చూపింపవలెనన్న తలంపుతో బోయీలనొకపక్క బొంగు వదలివేయుడని యాజ్ఞాపించె. అంతట పల్లకీబోయీలు లేకయే నడచుచుండెను. అది పోతన పుత్రుడు మల్లన కాంచి జనకునితోఁ జెప్పఁగా నతఁడు నాగలికాడికిఁ గట్టిన యొకదున్నను విప్పుమని యాజ్ఞాపించెను. ఒకప్రక్క దున్న లేకయే యరక సాగుచుండెను. ఇది శ్రీనాథుడు చూచి రెండవదండికూడా విడువుడని బోయీల కాజ్ఞాపించి పల్లకీని నడపుచుండెను. అది పోతన కాంచి రెండవవైపునున్న దున్ననుకూడా విప్పించి నాగలిని సాగునట్లు చేసెనట. తదనంతరము శ్రీనాథుడు పోతనను సమీపించి పరిహాసపూర్వకముగా హాలికులు కుశలమాయని కుశలప్రశ్న చేసెను. అంతట పోతన,

ఉ. బాలరసాలసాల నవపల్లవకోమలకావ్యకన్యకన్
గూళలకిచ్చి యప్పడుపుకూడు భుజించుటకంటె సత్కవుల్
హాలికులైననేమి గహనాంతరసీమలఁ గందమూలకౌ
ద్దాలికులైననేమి నిజదారసుతోదరపోషణార్థమై॥

అని ప్రత్యుత్తరమిచ్చెనఁట! అంతట శ్రీనాథుడు లజ్జాకరుడై ముఖమును చిట్లించుకొని బావమఱదులాడిన పరిహాసములకు కోపగింపనగునాయని సమాధానపడెను. తదనంతరము మల్లన గృహమునకు ముందుగానేగి భోజనపదార్థముల నిమిత్తమై ప్రయత్నించి లభ్యములు కాక దుఃఖములో దా నూరఁదిరుగుచుండ యానారాయణుండు పోతన్న రూపమున వచ్చి పంచభక్ష్యపరమాన్నములతో విందుచేయుటకు దగిన పదార్థముల నిచ్చి చనెను. భోజనానంతరము శ్రీనాథుడు పోతన్న బీదతనముఁగాంచి ప్రస్తావించి భాగవతమును తనప్రభునకంకితముఁ జేయవల

సినదని కోరెను. అంతట భారతి పోతన్న శ్రీనాథుని పరిభవకంకితముం జేయునేమోయను భీతింజెంది పోతనయెదుటం గడగడ వడంకుచు నిలువంబడియె. అంతట పోతన్న భారతినికాంచి హస్తములంజోడించి వినయపూర్వకముగ వందనమాచరించి,

ఉ॥ కాటుక కంటినీరు చనుకట్టుపయింబడ నేల యేడ్చెదో
కైటభదైత్యమర్దనుని గాదిలికోడలయో మదంబయో
హాటకగర్భురాణి నిను నాకటికిం గొనిపోయి యల్లక
ర్ణాటకిరాటకీచకులకమ్మ త్రిశుద్ధిగ నమ్మ భారతీ॥

అని వాణి నోదార్చి, శ్రీనాథునితోడం దాను తాను రచించిన భాగవతమును కర్ణాటకరాజున కంకితముం జేయననియు శ్రీరామాంకితమొనదనియుం జెప్పి వీడుకొల్పెను. తదనంతరము కర్ణాటరాజు మహోగ్రుడై, కట్టికొని తెండని కొందరభటులం బంపె. అంతట నారాయణుండు శ్వేతవరాహరూపమును దాల్చి పోతన ద్వార సమీపమునం బరుండి కర్ణాట రాజభటులతోడం బోరాడి సాగనంపెను. మఱియు నీతడష్టమస్కంధములోని గజేంద్రమోక్షకథను వ్రాయుచు ,,అలవైకుంఠపురంబులో నగరిలో నామూల" యను పఱకొక పద్యము రచించి పై భాగము తోచక చింతిల్లుచు వెలుపలికిం బోయినప్పుడు శ్రీరాముండరుదెంచి ,,సౌధంబుదాపల" యని పూరించిపోయెను. మఱియు, బమ్మెరపోతరాజు వ్యాసవిరచిత భాగవత పురాణము నాంధ్రీకరించెనన్న వార్తను సర్వజ్ఞసింగనాయండు విని తనయాస్థానమునకు రప్పించి గ్రంథమును చదివి, తనకాగ్రంథమును కృతి యివ్వవలయునని ప్రార్థించెను. అందులకాతండు తన గ్రంథమును నరాంకితముం జేయనని నృపుని ప్రార్థన నంగీకరింపక పోగా రాజు కోపముతో నాతని గ్రంథమును భూమిలో గోయితీయించి పాతిపెట్టిం

చెను. తదనంతరము శ్రీరామమూర్తి యారాజు భార్యయొక్క స్వప్నము లోవచ్చి భర్తనువేఁడుకొని భాగవత పురాణము ప్రపంచములో వ్యాపింపఁజేయ ప్రార్థింపుమని యామెతో జెప్పిపోయెను. తదనంతర మామె, అహస్కరోదయముననే భర్తతోడ తన స్వప్నవృత్తాంతమెల్లను తెల్లంబుగా వినిపించె. అంతటాతఁడు పొత్తములను పైకి తీయింపఁగా నందలి తాళపత్రములు కీటకములు తిని బహుభాగములు శిథిలములై పోయెను. తదనంతరము శిథిలమైన భాగములు గంగనాది కవులు పూరించిరి. ఆహా! పోతనవంటి కవిరాజెవఁడును లేఁడుకదా? తాను రచించిన గ్రంథముల రేనృపుంను తన కంకితము జేయుమని ప్రార్థించినను ప్రార్థనల పెడచెవులంబెట్ట కోపచేతస్కులై యాతనిని భటులచే కట్టితెండని పంపినను కొట్టితెండని పంపినను, యాతఁడు రచించిన గ్రంథముల భూమిలో పాతిపెట్టించినను మత్తేమి యాచరించినను, వారిల కించుకయు జంకక, వారల కంకితముఁ జేయలేదే. ఇతరకవులవలె ధనమున కాశింపలేదే. ఈతని వాయి నుండివెడలిన వాక్కు జఱిగి తీఱినది. అహా! ఇట్టివాఁడు వాస్తవముగా కవిరాజుకాని, యన్యులు కవిరాజులా? ఈతనియందు గల మహిమ యేకవియందునుకలదు? ఈతని కవితా నైపుణ్యతయు నీతని పద్యరచనయు యేకవికిలభించినది? ఇదియంతయునేల ఆతని నామమే యాతని మహిమను వెల్లడించుచున్నది. ఈతఁని చారిత్రయంతయు నీతిబోధకము. ఈతని చారిత్రమెల్ల కవులకును నీతినిబోధించుచున్నయది. మఱియు, పోతన తనగ్రంథముల నరాంకితమును చేయకపోవుట గొప్పగా భాగవతమునందీ క్రింది పద్యముచేతఁ జెప్పుకొన్నాఁడు.

ఉ. ఇమ్మనుజేశ్వరాధముల కిచ్చిపురంబులు వాహనంబులున్
సొమ్ములుఁ గొన్ని పుచ్చుకొని సొక్కి శరీరము వాసికాలుచే

సమ్మోటి వేత్రులం బడక సమ్మతి శ్రీహరి కిచ్చి చెప్పెనీ
యమ్మెర పోతరాజొకడు భాగవతంబు జగద్ధితంబుగన్.

ఈతని కవిత్వము సర్వజన శ్లాఘాపాత్రమై భక్తి రసపూరితమై చదువరుల మందానందాపయోధి నిమగ్న చేతస్కులం గావించునదియై నిర్దోషమై పదలాలిత్యముఁగలదయి, శ్రావ్యమై, దనరారుచుండు. మఱి యు, నీతఁడు రచించిన గ్రంధమునం దక్కడక్కడ కొన్ని నెరసులు పొడ కాంచినను, యానెరసు లీతనివియైయుండవు. ఏలనన, యీతఁడు రచించి న గ్రంధము భూమిలో పాతిపెట్టబడినదనియు నది తదనంతరము పైకిదీ యునప్పటి కందు కొంతభాగము కీటకములు తినివేయుటం జేసి శిధిలమై నదనియు తదనంతరము శిధిలభాగముల గంగనాది కవులు పూరించిరని యు నిదివరకే నుడివియుంటినికదా? కావున యందుంగల నెరసులు వార లవై యుండవచ్చును. ఒకానొకవేళ ప్రమాదవశమున నీతనివేయైనను, యవియన్నియు నొక లెక్కలోనివికావు. ఎంతఘనుని యందైనను లేశ మైనను పొరపాటుండక మానదుకదా? పూర్ణచంద్ర బింబమునందు నహి తమొక్కనల్లని మచ్చలేదా? కాని వేయు రత్నములలో నొక గుల కరాయియెంత. ఈతని కవిత్వమునందు దోషములులేవను హంశమ మెదార్థమనుటకు కూచిమంచి తిమ్మకవి చెప్పిన యీక్రింది పద్దియ ము ప్రబలముగానున్నది.

సీ. ఘనుఁడు పోతన మంత్రి మును భాగవతము
రచించి చక్రికి సమర్పించునెడల
సర్వజ్ఞసింగ యజ్వావరుండది తనకిమ్మని
వేఁడగా నీయకున్న
నలిగి యాపుస్తకం బవనిఁ బాతించినఁ
జివికి యందొక కొంత శిధిలమయ్యెఁ

గ్రమ్మఱసది నెలిగందల నారపరాజును
మఱి హొరప్ప రాజు గంగ
రాజు మొదలగు కవివరుల్ తేజ మెసఁగఁ
జెప్పి రాగ్రంథముల యందె తప్పులొదవెఁ
గాని పోతకవీంద్రుని కవితయందు
లక్షణం బెందుఁ దప్పనా దక్షహరణ॥

ఈతఁడు భగవద్గుణ వర్ణనలు వచ్చినప్పుడు తసభక్తి తేటబడునట్లుగా తేటగా బాగుగా వర్ణించుచు పొగడుచు రచియించినాఁడు. ఈతఁడు భాగవతమును రచియించునపుడు కవినుడివిన దెల్లను ప్రత్యక్షముగా జరుగుచు వచ్చెననియు, రుక్మిణీకళ్యాణమును రచించుచు, ,, దేవకీసుతు కోర్కితీగలు వీడంగ" నను పద్దియము నందు ,, బాలకమరె" యను భాగమును పూరించు సరి కాతని తనయ కుంపటిలోఁ బడి కమరిపోయెననియు ,,పద్మనయను వలన బ్రమదంబు నిండారె" నను భాగమును జెప్పఁగానే మరల లేచి యథారీతిని యాచిన్నది సౌఖ్యముగా నుండెననియు జెప్పెదరు.

ఈకవి వీరభద్రవిజయమను యొకపొత్తమును రచియించెను. ఈతఁడు దక్షయజ్ఞకతను వ్రాయునపుడు ,, అనయంబులుపత్త్రియాతలా పుఁడు మానహీనుఁడు మర్యాదలేని వాఁడు మత్తప్రచారుఁడు న్మశ్రప్రియుడు" అనియు ,,వసుదనెవ్వారు ధూర్జటి వ్రతులు వారు వారి కనుకూలురగుదు రెవ్వారు వారలట్టి సచ్ఛాస్త్రవిపంధులైన వారు సనని భాషంతులయ్యెద" రనియు మహేంద్రదూషణ మధికముగాఁ జేయఁబడి యుండుటచేఁ దత్పాప పరిహారార్థముగా రచియించినట్లుదాను రచియించినవీరభద్రవిజయమున నిట్లు చెప్పినాఁడు.

ఉ. భాగవత ప్రబంధమతి భాసుర తత్రచియించి దక్షక
ద్యాగకథాప్రసంగమున నల్పవచస్కుఁడనై తిఁ దన్నిమి
త్తాగమవక్త్రదోషపరిహారతకై యజనైక శైవశా
స్త్రాగమవీరభద్రవిజయంబు రచించెద వేడ్క తోఁ గృతుల్.

పోతనామాత్యుని కాలమును నిర్ణయించుటకు కొంత యాధార
ము భాగవతమునందే కలదు. పోతరాజ భాగవతమున కొంతభాగము
శిథిలముకాగా దానిని సింగన గంగన యెఱ్ఱాప్రెగ్గడ మున్నగు కవులు
పూరించిరని యిదివరకే నుడివియుంటిని కదా? షష్ఠమస్కంధమును రచిం
చిన యేరుచూరి సింగయ తానెఱ్ఱాప్రెగడమను మని మనుమఁడయినట్లు
షష్ఠమస్కంధములో నీక్రింది పద్యమువలనం దెలుపుకొన్నాఁడు.

సీ. శ్రీవత్సగోత్రుండు శివభక్తియుక్తుఁ డాపస్తంబ
సూత్రుఁ డపార గుణుఁడు,
నేర్చూరి శాసనుం డెఱ్ఱన ప్రెగ్గడ పుత్రుండు
వీరన పుణ్యమూర్తి
కాత్మజుఁడగు నాచె యామాత్యునకుఁ బోల
మాంబకు నందను లమితయశులు
కసవనామాత్యుండు ఘనుఁడు వీరన మంత్రి సిం
గధీమణియునం చిత గుణాఢ్యు
లుద్భవించిరి తేజంబు లూర్జితముగ
నారిది మూర్తిత్రయం బన శుభ్రకీర్తిఁ
బరఁగి రందులోఁ గసవన ప్రభువునకును
ముమ్మడమ్మను సాధ్వి యిమ్ములను వెలసి.

కం. ఆకసవయమంత్రికిఁ బు
ణ్యాకల్ప శుభాంగి ముమ్మడమ్మయు ముమున

వ్యాకుల చిత్తుల నిరువ్రర
శ్రీకరగుణగణుల బుణ్య శీలురఁగాంచెన్.

పోతనామాత్యుని తదనంతరంబ షష్ఠమస్కంధమును రచించిన సిం
గయ యెఱ్ఱాప్రెగడకు మనుమనిమనుమఁడై నప్పయపోతనామాత్యుఁడెఱ్ఱా
ప్రెగడ మనుమని కాలములోని వాఁడయియుండును. ఎఱ్ఱాప్రెగడ విర
చించిన హరివంశమును కృతినందిన వేమారెడ్డి మునుమనమఁడైన వీరభ
ద్రారెడ్డి కాలములో శ్రీనాథ కవియుండుటచేతను, ఎఱ్ఱాప్రెగడ మునుమ
నుమని కాలములో బమ్మెర పోతరాజుండుటచేతను, శ్రీనాథ పోతరాజు
లేక కాలమ్ములోని వారని నిస్సంశయముగా నొక్కి వక్కాణింపనగును. మ
ఱియు నీ కవియొక్క చమత్కృతిని గుఱించియు మహాత్మ్యముఁ గుఱించి
యు యాతని యాధిక్యతను గుఱించియు నిదివరకే నుడివియుంటిని. ఈ
తని మహాత్మ్యమును వెల్లడిచేయు కతలింకను యనేకములు కలవు కాని
యవన్నియు వర్ణింప మేరలేదు. కావున యిప్పటి కీతని చారిత్రమును వి
రమించుచున్నాఁడ నని చెప్పె."

వీరిట్లూసుపోవుటకై విచిత్రమగు కతలను, కవుల చారిత్రము
లంజెప్పుకొనుచు నడతిని కొంతదవ్వేగునప్పటికి సాతాని పల్లె గ్రామమును
సమీపించిరి. గ్రామమునకు వెలుపలి భాగమందు వేనవేలుగ తిన్త్రిణీతో
పులును, ఆమలకీ తోపులును, హేమపుష్పకతోపులును, దాడిమతోపు
లును, ఆమ్రతోపులును కలవు. తోపులకు మధ్య నక్కడక్కడ గొప్పవ
గు కొండ శిలలు కలవు. వారలింతవఱకును గొప్పయరణ్యములనుండియు
గిరుల మధ్యభాగములనుండియు నడచుచు వచ్చిరి. ఇప్పుడీ తోపులలో
ప్రవేశించిరి. ఇప్పటికి సుమారపరాహ్ణము రెండు గంటల కాలమాయె
ను. అందుఁగల మయూరము లెల్లను తరణికిరణతాపములేమి పింఛముల ని
ప్పి నటనిటు నడయాడుచుండెను. హరిణములు ద్వీపిగమనములో పరుగు

లిముచుండెను. అశోక వృక్షములెల్లను పచ్చనియాకులతో మావరుల కింపు
న్ను. సంతోషమును కలిగించుచుండెను. భూజను లెల్లెడయు పుష్ప, ఫల
భరితములయియుండెను. ఆనాఁడు భానుఁడతి తీవ్రముగ నున్నాఁడు.
కాని, తరువుల శాఖలవలన సూర్యరస్మి తోపులందంతగా లేక తోపం
తయు హిమము చందంబున చల్లగా నుండెను. తోపులయందుం బ్రవే
శించి కొంతదూరము వచ్చిన తదనంతరము నారాయణదాసు రంగరాజుం
గాంచి యిట్లనియె.

నారాయణ:—“రంగరాజా! ఈవనమునాకుఁ భూతలస్వర్గమువలె
నున్నది. ఇంతవరకును సూర్యరశ్మి తీవ్రముగా నుండుటంజేసి తాపము
జెందినారము. కాని యిట్టి సూర్యరస్మి దినంబున వడచి తాపముం జెందిన
మానవుని తాపమును భూతలస్వర్గంబోయన్నట్లున్న యీతోపులయందు
బ్రవేసించిన తాపమునెల్లను నివారణముచేయునట్లు మీరుఁజెప్పిన వోత
నామాత్యచారిత్రమును మీమృధుమధురోక్తులును, నాతాపముంబోగొ
ట్టినవి సంతసమనెడి సాగరమున నోలలాడ్చినవి మఱియు నాకింకను మీ
రు చెప్పెడి కతల వినవలెనని యున్నయది. ఇక్కడికే రెండు గంటల కా
లము మించినది. అరుణోదయము నుండియు మనము భుజింపలేదు. కా
వున త్వరితగతిని గ్రామములో కేగిన బాగుగనుండు” నని సెప్ప రంగరా
జిట్లనియె.

రంగ:—నారాయణదాసుగారూ! “మీరన్నయట్ల యీతోపెం
తయు సంతసము నిచ్చినది. తాపముం బోగొట్టినది. మఱియు నేమీ కో
ర్కె తప్పక నెరవేర్చెద. త్వరితముగ గ్రామమునకుం బోయి, నుచికరము
గనుండు పూటకూళ్ళయింటఁ విడిసి భుజించి, సావకాశముగా కూర్చుం
దము. అప్పుడు మీకుఁ విసుగు విరామము లేక గొప్ప, శూరులయొక్క
యు, కవులయొక్కయు చారిత్రములు జెప్పి మిమ్ముల సంతసమున నోల

లాడ్చుఁ గలనని యెంచెద. కాని, పాపము మీరరుణోదయము నుండియు నడచిరి. తాపముగఁజెంది యున్నారు. భుజించినతోడనే నిదుర వచ్చునే మో. అట్టి తరి మీకు చారిత్రలం జెప్ప బూనిన మీకు నిద్రాభంగ ముఁ జేసినవాఁడ నగుదునని భయపడుచున్నాఁడ" వని చెప్పె. అంతట నారాయణదాసు.

నారా:—రంగరాజా! "నానిద్ర కెప్పుఁడును భంగమని తలంపకు ము. గొప్పవారల చారిత్రములు జెప్పువాఁడుండవలయును కాని యెన్నిని శలైనను,యెన్నిదివములైనను, నిద్రాహారములులేకనాలకింపఁగలను. నా నిద్రకు మాత్రము భంగము కలిగించినవారైతేరని యెన్నఁడు నెంచకుఁడు కాని మీనిదురకు భంగము కలిగించినవాఁడను నే నగుదునేమోయని మాత్రము సంశయింపవలసివచ్చినది" అన రంగరాజిట్లనియె.

రంగ:—నారాయణదాసుగారూ! "నాకును మీవలెనే నేచెప్ప, దానిని యాలకించువారున్న నేను విసుగు విరామములులేక నిద్రాహార ములు మానియైనను చెప్పఁగలను." అని యిటుల సంభాషించుకొనుచు తోపులందాటి గ్రామమును బ్రవేసించి రెండు మూఁడు మలుపులందిరి గి నడచుచుండిరి.

ఇట్లు వారలాయూర నున్న శివాలయ సమీపమున కేగుసరికి, రం గరాజు భావమరిది, కృష్ణరాజను నతఁడు యెదురాయెను. అంతట కృష్ణ రాజు రంగరాజుం గాంచి యిట్లనియె.

కృష్ణ—"ఓహో! రంగరాజుగారు కాబోలు! చిరకాల దర్శనమై నది. నేటిదినమునకు కాబోలు భావమరుఁదులపై దయ కలిగినది. అయి తే యిప్పుడెక్కడనుండి వచ్చుచున్నారు? ఎక్కడి కేగుచున్నారు? గృహ మునందు మనవారల కందరకును కుశలమా?"

రంగ—"భావగారూ! నేనుగ్రామమున నుండుటకే సావకాశము

లేక, యక్కడక్కడఁ దిరుగుచుంటిని. అట్టి తరి నిక్కడకు వచ్చుటకు వ్యవధి యున్నదని యెట్లు నుసువఁగలను? మఱియొకలాగున దలపఁను నే నిప్పుడు మనయూరి నుండి యే వచ్చుచున్నాను. మఱియు నీమధ్య మామగారికి జబ్బుగా నున్నదని లేఖవచ్చినది. అందుచే నే ముఖ్యముగా నెంతపనియున్నను వదలి బయలుదేరి యిక్కడకు వచ్చినాఁడను. అయితే మీారిక్కడనున్నారేమి? మామగారి యొడలెట్లున్నది? మనవారందరు నుకూడ యిక్కడనేయున్నారా? లేక క్షీర సాగరముననేయున్నారా?"

కృష్ణ—"బావగారు! ఏమి మాటలు చెప్పెదరు. ఎంతపనియున్నను కొంచెము సావకాశముఁ జేసుకొని రావలెనన్న రాలేరుకాబోలు? అంతచేటుపనికాబోలు? మజ్జనకునియొడలు స్వస్థతగనేయున్నది. నేనీయూర దివాణమునందు ప్రధానమంత్రిత్వముం జేయుచున్నాఁడను. మనవారందరును కూడ యిక్కడనేయున్నారు."

రం—"బావగారు! ఎంతపనియున్నదియు మీాకేతెలియును? మనవారలందరు నిక్కడనే యున్నారను మాటను ముఖ్యముగా మీారిక్కడ ప్రధానమంత్రిత్వముఁ జేయుచున్నారను మాటను వినుట కెంతయు సంతసించుచున్నాఁడను. అయితే జీతమెంతిచ్చెదరు?"

కృష్ణ—"బావగారూ! ఎవరికెంతపనియున్నదియు నాకుఁ దెలియదా? కాని మీావంటి బావమరుదులు వచ్చినతరిఁ ననవలసిన మాటల నన్నాఁడను. కోపగించు కొనకుఁడు. నాకిప్పుడు ప్రస్తుతము నన్నూరు రూపాయల నిచ్చుచున్నారు. అయితే మీారుదయమున నెక్కడ భుజించితిరి? అందులకు రంగరాజేమియు బ్రత్యుత్తరమీాయలేదు కాని నారాయణదాసుగారు, అరుణోదయమునుండియునడచుచునేయున్నామనియు, భుజింపలేదనియునుడివిరి. అంత కృష్ణరాజు రంగరాజును కాంచి యిట్లనియె.

కృష్ణ—"బావగారు! ఊరకుండదరేల? ఇంత యెండను బడి యేల వచ్చితిరి? ఈమధ్యాహ్నమంతయుఁ నేదో గ్రామమునఁ విడిసి భుజించి నెమ్మదిగా సాయంసంధ్యవేళయందుఁ బయలుదేరి రావలసినది. ఎన్నఁడును యిట్టి కష్టమును యెఱుంగరే? త్వరితగతిని గృహమునకుఁ బోదము రండనెను.

అంతట రంగరాజు మార్గమునసేయున్న యొక స్నేహితుని గృహమునకేగి వచ్చెదనని చెప్పెను. అంతట కృష్ణరాజు దాపునసేయున్న యొకభటునిఁ బిలచి, రంగరాజశ్వమును నారాయణదాసుగారి యశ్వమును గృహమునకుం గొనిపోయి అశ్వాగారమందు కట్టివేయవలయుననియు యింటియందు మీమనుమడు వచ్చినాడనియు వంటను త్వరితముగా జేయవలయుననియు, నేచెప్పిన యట్లుం జెప్పుమని కబురుఁబంపె తదనంతరము కృష్ణరాజు రామరాజు నారాయణదాసు మున్నగు వారందరును రామరాజు స్నేహితుని గృహమునకేగిరి. అప్పటికి సుమారు నాలుగు గంటల కాలము కావచ్చినది.

తదనంతరము రంగరాజు మిత్రునితోడ కొంచెక తడవు ప్రశంసించి గృహమునకేగెను.

అనంతరము వారల గృహమందుండి చిరకాలమునుండి కాంచమి మితిప్రేమ గలఁదైన మాతామహి వెడలివచ్చి రంగరాజు నాలింగనముఁ జేసికొని "నాయనా! రంగరాజా! నేటికికదా నీదృష్టి నాపై మరలినద" నెను.

రంగ—"అమ్మమ్మగారూ! నాకు మీయందుఁ పిన్ననాటనుండి యుఁగల యనురాగము మీ కెరుకయేకదా? వసితనమునుండి హస్తముల నుండి క్రిందఁ దింపక సల్లారముద్దుగ పాశవట్టి మీయందునాకుఁ గల ప్రేమ తదితరులెవరియందును లేదు. మిమ్ముల దర్శింప కుతూహలాయత్తచి

త్తుఁడనై యున్నను పాపు కాలము నాయాశలకు భంగముఁ గలిగించినది. నేటికి నను నాకు తీరికలేదు. కాని మామగారి యొడలస్వస్థతగా నున్న దని కర్ణములఁ బడినతోడనే, పనుల నెల్లఁ గట్టిపెట్టి వచ్చినాఁడ. మామ గారి యొడలు స్వస్థతగానున్నదని యాలకించుట కెంతయుఁ సంతసించు చున్నాఁడ"ననెను.

అమ్మ—"నాయనా! రంగరాజా! నీవుఁ జెప్పుపలుకులు వాస్త వంబే. ఈప్రపంచమంతయుమాయ. ఏనిముసముస కేమి తటస్థమౌనో జె ప్పజాలముకదా? మానవునికి సుఖములట్ల దుఃఖములును వెనువెంట వ చ్చుచుండును. ప్రపంచమంతయు నొక రంగస్థలము మనమెల్లరము నటు లము మనమాచరించు కృత్యముల కంత్యములేదు. నాయనా! నీవీవిష యమెఱింగినాఁడవు కాన తీరికఁజేసుకొనివచ్చి నాఁడ"వనియె.

రంగ—"అమ్మగారూ! నేనిక్కడ కరుదెంచి మిమ్ముల నందరఁ గాంచినందులకెంతయు సంతసించుచున్నాఁడఁగాని, రాకరాక వచ్చినందు ల కొకపూటయైన నుండకుండగ నేగవలసివచ్చెఁగదా! అను వాక్యము మీఁకెఱింగించుట కెంతయు ఖిన్నించుచున్నాఁడ"

అమ్మ—"అయ్యో! నాయనా! రాకరాకవచ్చితివి. పది దినము లపాటుండి వెళ్లెదవనుకొంటిని. ఈమాట వినుటకు నాకు గంతముగా ను న్నది. నాయనా! అంతపని యేమున్నది? రెండు దినములైనను యుం డేగుము"

రంగ—"మాతామహీ! నాకును మీవలెనే యభిలాషయున్నది కాని హైదరాబాదునుండి మజ్జనకులు త్వరితగతి నక్కడకు రావలయునని యాజ్ఞాపించిరి. ఇక్కడికే నేను మిక్కుటముగాలస్యముఁ జేసినాఁడ. కావు న జేపరుణోదయమునకే పయనమై అధమపక్షమెల్లుండికైన నచటఁజేరు వలెను. సాధారణముగాఁ నెంతో నవసరమగు కృత్యముండినఁ గానిమా

జనకులు మనిషిని నంపరని మీకు దెల్లంబేకదా?"

అమ్మ—"నాయనా! రంగరాజా! నీవంత త్వరితముగా జేపేయే గవలయు ననుచుంటివి కాన నేనిన్నాగవలయునని నిర్బంధించుట మంచి దికాదు. కాని జాగరూకతతో నేగవలయును. నీవెట్లీగెదవో నాకుఁ దెలియకున్నది. కానిమ్ము. పాపము నేవేళప్పుడు భుజించితివో మడిఁ గట్టుకొనుము.

రంగ—"అమ్మమ్మగారూ! నేను తిరిగి క్ొద్దికాలములోనే వచ్చె దలెండి. మీరు బెంగఁబెట్టుకొనకుడు" అని సెప్పి పడమటింటి గదిలోనికిం బోయి యుఱగవస్త్రముఁ గట్టుకొని స్నాతుండై, వంట యింటియందు త నకును, జామాతలకును, భావమరుదులకును వేసిన పీటలలో నొకపీటపై నధిష్టించెను.

అమ్మ—"అమ్మా! అమ్మాయీ! మనరంగరాజు జేపటిదినమున నే వెళ్లునట. రాకరాకవచ్చినాఁడుకదా పదిదినముల పాటుండునేమోయ నుకొంటిని. వారి నాన్నగారు త్వరితగతిని రావలయునని మనిషినిఁ బంపి నారట. మనవానికి మొగమోట మెక్కువ. కావలసినది వైచి పెరుగైన పాలైనఁబోయుము. నాయనా! రంగరాజా! కావలసినదడిగి వేయించుకొ. నుము." అని రంగరాజువైపునకుఁ దిరి గనియె.

రంగ—"నాఁకు మొగమోటమేమిటి. మీరటుల నుడువ వల ద"నియె.

అమ్మ—"నాయనా! రంగరాజా! నీవు కథల జెప్పుటయం దధిక ప్రియుఁడవని నాకర్ణములఁ బడినది. భోజనమైన తదనంతరం బేదేని యొ కకథం జెప్పుము. నెమ్మదిగా భుజింపుము"

రంగ—"అమ్మమ్మగారూ! అలాగుననే మీకోర్కె నెఱవేర్చెద. కాని నేఁభోజనముఁ జేయులోన నాతోఁ నరుదెంచిన నారాయణదాసా

ములకు భోజనమిమ్ముఁడు."

అంతటాఁబిడ నారాయణదాసాదులకు భోజనమిడెను. వారలు త్వరితగతిని భుజించి, రంగరాజు వద్దకేగిరి. ఇంతలో నాఁడు వాండ్రును రంగరాజు జెప్పెడి కథల నాలకింప కుతూహలులై త్వరితగతిని భుజించిరి. రంగరాజు మున్నగు వారలందరును తలవాకిట వేసిన మంచముపైనను చదురులపైనను గూర్చుండిరి, ఇంతలో గృహమునుండి నాఁడువాండ్రు నుయుచటకు కరుదెంచిరి. మఱియు రంగరాజుగారు వచ్చిరని వినినతోడనే వారి కథల నాలకింపఁ డెందములయందు గుందుచున్న పాఱుతలును, మఱియు పరిసరములనున్న మఱికొందరు నచటకేతెంచిరి. వీరల నందరఁ గాంచనప్పటికే రంగరాజాహ్లాదమనియెడి ఘనసాగరము నందీదులాడఁ బ్రారంభించెను. అంతట రంగరాజాంధ్రకవితా పితామహాబిరుదాంకితుఁడలసాని పెద్దన్న చారిత్రము జెప్పుచు నక్కడక్కడ పద్దియముల జదువుచు వారల హృదయములరంజింపఁ బ్రారంభించె.



నవమ ప్రకరణము.

అల్లసాని పెద్దన.



ఈతని జన్మస్థానము బళ్లారి ప్రాంతములనున్న దూపాడు జిల్లాలోని దోరాలగ్రామము. ఈతఁడు నందవరీక నియోగిబ్రాహ్మణుఁడు. ఈతని జనకుఁడు చొక్కనామాత్యుఁడు. కృష్ణదేవరాయుల యాస్థాన పండితు

లలో నగ్రగణ్యుఁడు. ఈతఁడు సుమారు ౧౫౩౫ వ సంవత్సరమువఱకు జీవించియుండెను. కృష్ణరాయలకు సలహానిచ్చుటయందే కాదు ఆతనిని సరిత్రోవ పెట్టుటయందే కాదీతఁడు ముఖ్యుఁడు. వానికి కుడిహస్తమువంటివాఁడు. ఈతఁడెక్కడికైన నేగెనేని కృష్ణరాయలకు కుడిహస్తము బోయినట్లుండెడిది. మఱియు కృష్ణరాయ లనంతరమాతని రాజ్యము తునుకలై పోవుటకు సిద్ధముగానున్నతఱి, రాజ్యమట్లు చీలిపోకుండ కాపాడినదీతఁడే. కృష్ణరాయల మరణవార్త కటక నృపుఁడగు గజపతి కర్ణములఁ బడినతోడనే, రాయలు రాద్యముపైకి దండెత్తి వచ్చెను. అంతటీ సంగతి, పెద్దన విన్నవాఁడై యీక్రిందివిధమున నొక పద్దియముం జేసి చదివి, వానిని లజ్జాకరునిఁగాఁజేసి సాగనంపె.

సీ. రాయరావుతు గండ రాచయేనుగువచ్చి యారట్ల
కోటఁ గోరాడునాఁడు
సంపెట నరపాల సార్వభౌముఁడు వచ్చి సింహాద్రి
జయసిలఁ జేర్చునాఁడు
సెలగోలు సింహంబు చేరి ధిక్కృతిఁ గంచు తి
ల్పులఁ గరులడి కొల్పునాఁడు
ఘనశర నిర్భర గండపెండర మిచ్చి కూతురా
యలకును గూర్చునాఁడు

వాడలెఱుంగవో చచ్చితో యుర్విలేవో
చేరఁజాలక తలచెడి జీర్ణమైతో
కన్నడం బెట్లు చొచ్చెదు గజపతీంద్ర
తెలిది నిలుకుక్క చొచ్చిన తెఱఁగులోఁప.

ఈకవీశ్వరుఁడన్య కవుల వంటివాఁడుగాఁడు. ఇంతవఱకును గలకవు

ల్లెరును, వేదోక్తమార్గముగను, గూఢముగను, పూర్వాచార రీతిగను ప
ద్దియములఁజేసిరి. అన్యభాషాపదముల నెవరును వారల పద్యములందుఁ
జొప్పింపలేదు. కాని యీకవి తన పద్యములం దన్యభాషాపదముల స్వే
చ్ఛగా నుపయోగించినాఁడు. ఇందులకుఁ దార్కాణముగా

మ. సమరక్షోణిని గృష్ణరాయల భుజాసాతాసిచేఁ బడ్డదు
ర్దమదోర్దండ పుళిందకోటి యవనవ్రాతంబు సప్తాశ్వమా
ర్గమునంగాంచి శిబాసుహూహారిహారంగాఖూబుఖోడాశితే
తుముకీ బాయిల బాయిదేమలికి యందుర్మింటికిం బోవుచున్.

మఱియు నీకవిత్వము స్వకపోల కల్పనలతో గూడినది. కావున
నితఁడే ప్రస్తుత గ్రంథముల వ్రాయుకవులయొక్కయు, నాతని తదనంత
ర కవీశ్వరులు రచించిన గ్రంథములయందు వారలు వ్రాసిన కల్పనల
కును అన్యభాషాపదముల జేర్చి పద్దియములఁ గూర్చుటకు మార్గదర్శిగా
కాన్పించుచున్నాఁడు కాని యన్యభాషాపదముల మాతృభాషయందుప
యోగించుట కవికి లక్షణమైన పనికాదు. ఒకవేళాతఁడుపయోగించిన
ను దాని ననుసరించి తదితరులుపయోగించుటయు నుచితముకాదు. మ
ఱియు నీతఁడాస్థానపండితుఁ డప్పటయేకాక, రాజదర్శనార్థమైవచ్చిన ప్ర
తికవిని రాయలలసాని పెద్దనవద్దకే నంపి పరీక్షించునట్లాజ్ఞాపించువాఁడు.
అంతట పెద్దన వారినిఁ బరీక్షించి వారల సామర్థ్యము రాయలకుఁ జెప్ప,
నాతఁడు వారలకుఁ దగు బహుమానముల నిచ్చి యంపెడివాఁడు. ఇందుల
కుదహరణగా, నొకనాఁడు 'రాధామాధవుఁ'డను కవి రాయలాస్థానమునకు
రాగా, వాని సామర్థ్యముఁ బరీక్షింపవలయునని పెద్దన వద్దకంప, పెద్దన
'నగరు' 'తగరు' 'తొగరు' 'వగరు' అను పదములవ్రాసిప్రదేశములం
దుంచి రామాయణపరముగాఁ బద్యముఁ జెప్పుమనగా నాతఁడిట్లు జెప్పె,

చ. నగరు పగాము నింక విపినంబుల కేగుఁడు రాజ్యకాంక్షకుం
తగరు కుమారులారయని తల్లివగల్మి ఘూంగఁ దోపఁగాఁ
దోగరు నరత్నగట్టియుది దోఁచకగద్గద ఖన్నకంఠయై
వగరు చుచున్నఁజూచి రఘువంశవరేణ్యుఁడు తల్లికిట్లనుక్.

అని యీపద్యమును చదువగా కడు సంతసించి, పై పదములతో డనే పంచమవేదమన బరగు భారతపరముగాను జెప్పవలయునని కోరఁగా నీద్విపద్యములం జదివి వానిని మెప్పించె.

చ. తొగరుచి కన్నుఁదోయిఁ గెంపుఁ దోఁచగఁ గర్ణుఁడు భీమసేనుపైఁ
దగరు ధరాధరంబు పయిఁ దాఁకిన భంగిని దాఁకినొచ్చితా
వగరుచుచుక్ వెసంబరుగు వాఁకిన నచ్చటి రాజలోకముల్
నగరు సుయోధనాజ్ఞ ముదినాటుటఁ జేసి ధరాతలేశ్వరా.

చ. వగరు పు మాత్రిమే వరుఁడు వశ్యుఁడుకాఁడు నఖసఖత్వమె
న్నగరు డవాహనుండు మునినాఁడటు డించుటయెల్లనుద్ధవా
తగరని కాక మోహపు లతాతను వైన విడంగఁ జూతుగే
తొగరుచి మోషధీశునకుఁ దోఁపగఁ జేయునె వీడనాడఁగక్.

ఈకవి యుభయభాషలయందును సమాన పాండిత్యము గలవాడే. ఒకనాఁడు రాయలు సభఁదీర్చి, సకల పండిత సామంతాదు లందరును తన్ను గొల్చుచుండ, నొకకవిగండ పెండేరమును సువర్ణతబుకు నందుంచి, సంస్కృతాంధ్రములందు సమముగా కవిత్వముఁ జెప్పఁగలవారు దీనిని ధరింపవలయునని పలుక, పెద్దన్న, యీక్రింది యుత్పలమాలిక నాసుధారగా జదువ, రాయలు సంతుష్ట హృదయాంతరంగుడై, మెచ్చి స్వయముగ తానే సింహాసనముఁ డిగ్గివచ్చి కవిగండ పెండేరమును వాని పాదమునఁ దొడిగె.

ఉ. పూఁతమెఱుంగులుం బసరుపూప బెడంగులుఁ జూపునట్టి వా
కైతలు జగ్గనిగ్గునను గావలెఁ గమ్మనఁ గమ్మనన్వలెం
రాతిరియుం బవల్ మఱపురాని హొయల్ చెలియారఁ జంపు ని
ద్దాతరి తీపులం బలెను దారసిలత్వలెలోఁ దలంచినం
బాతిగఁ బైకొనన్వలెను బైదలికుత్తుకలోని వల్లకీ
కూఁతలనన్వలెం సొగసు కోర్కులు రావలె నాలకించినం
జేతికొలందిఁ గౌఁగిటను జేర్చినఁ గన్నియ చిన్నిపొన్ని మే
ల్మూఁతలచన్ను దోయివలె ముచ్చటగావలెఁ బట్టిచూచినం
డాలొడనున్న మిన్నుల మిటారపు ముద్దుల గుమ్మకమ్మనా
వాతెఱ దొండపండువలె వాచవికావలెఁ బంటసూదినం
గాతలదమ్మిచూలి దొరకైవసపుంజ వరాలి సిబ్బెపు
న్మైతెలియబ్బురంపు జిగి నిబ్బరపుబ్బుగుబ్బ గుబ్బ పొం
బూతలనున్న కాయ సరిపోడిమి కిన్నెరమెట్ల బంతిసం
గాతపు సన్నబంతి బయకారపుఁ గన్నడ గౌళవంతుకా
సాతతతానతానల పసందివుటాడెను గోటమీటుబల్
మోఁతలునుం బలెం హొరుపు మొల్లముగా వలె నచ్చతెన్గులీ
రీతిగ సంస్కృతంబు పచరించిన పట్టినభారతీవధూ
టీతపనీయ గర్భనికటే భవదానన పర్వసాహితే
ఖ్యాతికనాటక ప్రకరభారతభారత సమ్మతప్రభా
శీతనగాత్మజాగిరి శశేఖర శీతమయూఖరేఖికా
పాతసుధాప్రపూర బహుభంగ ఘుమం ఘుమఘుంఘుమార్భటే
జాతకతాళయుగ్మలయసంగతి చుంచువిపంచి కామృదం
గాతతతేహితత్రిహితహాధి తదంధణుఘాణుదింధిమి
దాత్రిశన సూనుకూలపదవారకు హూద్వహహారికింకిణీ

నూతనఘుల్పులాచరణనూపుర ఝుూళరుఝుళిమరంద సం
ఘూతవియద్ధునీచక చకద్విక-చోత్పల సారసంగ్రహా
యంతకుమారగంధవహహారి సుగంధవిలాసయుక్తమై
చేతము చల్లఁజేయనవె జిల్లున(జల్లవలెన్మనోహర
ద్యోతకగోస్తనీఫలమధుద్రవగోఘృతపాయసప్రసా
రాతిరసప్రసారరుచితప్రతిమంబుగ సారెసారెకున్.

ఈకవి తవితరకవులవలె రాజాశ్రులకు లోబడి రాజాజ్ఞాపించినవు
డెల్లను పద్యములం జెప్పక తనయిచ్ఛచొప్పున జెప్పెడివాఁడు. ఇందులకు
తార్కాణము నొకనాఁడు కృతి చెప్పుమని ప్రార్థింపగా కృతిఁ జెప్పక
యీక్రింది పద్యముఁ జదివెను.

చ. నిరుపహతిస్థలంబు రమణీప్రియదూతిక తెచ్చియిచ్చు క
ప్పురవిడెమాత్మకింపయిన భోజనముయ్యెలమంచమొప్పు గ
ప్పరయు రసజ్ఞులూహ తెలియంగల లేఖకపాఠకోత్తముల్
దొరకినఁ గాక యూరక కృతులు రచియింపుమటన్న శక్యమే?
మఱియు నీతని కవిత్వంబతిమనోహరంబై పదలాలిత్యము కలదై,

సంస్కృతాంధ్ర భాషాపదభూయిష్ఠంబై దనరారుచుండు. ఈతని కవిత్వ
మునందలి మృదుమధురజటిలత్వములఁ బట్టియే “అల్లసానివాని యల్లిక
బిగియును” అను ప్రసిద్ధి వచ్చినది. ఈతఁడు హరికథాసారము మనుచరి
త్రమున్నగు గ్రంథముల రచించినాఁడు. వీటిలోని కెల్ల మనుచరిత్రయే
ప్రసిద్ధి కెక్కినది. పెద్దన్న మార్కండేయపురాణములో నుండి స్వారో
చిషమను సంభవకథనుం దీసికొని స్వకల్పనచే కథం బెంచి స్వారోచిషమను
చరిత్రమనుపేర రచించినాఁడు. ఈతఁడే నిట్లు రచించుటలో నాది, దీని
ననుసరించియే యీతనికాంధ్రకవితాపితామహుఁడన్న బిరుదనామధేయము

సార్థకమైనది. మఱియు నీతనికి కవిత్వముఁ జేయురీతి బాగుగా దెలి యును. దీనినిఁ గూర్చియే యొకపద్దియముఁ జెప్పియున్నాఁడు.

చ. ఘనతరఘూర్జరీకుచయుగకి్రియ గూఢముగాక ద్రావిడీ
స్తనగతిఁ దేటగాక యరచాటగు నాంధ్రవధూటి చొక్కపుం
జనుఁగవలీల గూఢతయుఁ జాటు తనంబును లేకయుండఁ జె
ప్పినయదెపో కవిత్వమనిపించు నగించటుగాక యుండినన్.

ఈకవిని రాయలు మిక్కుటముగా ప్రేమించెడివాఁడనియిదివఱకే నుడివియుంటినిగదా? అట్లే పెద్దన్నయు రాయల నధికప్రీతితోడఁ జూడెడి వాఁడు. పెద్దన్న రాయలొద్ద నున్నంతవఱకు రాయలకు కన్నులపై కుంత ముగను, రాయలు పెద్దన్నయొద్ద నున్నంతవఱకు పెద్దన్నకు నేత్రపై కుంత ముఁగను యుండెడిది. వారిరువురు గొప్పసంగాతకాండ్రు రాయలు పెద్దన్న యనిన శిరశ్శుపైఁ బెట్టుకొనెడివాఁడు. కాని రాయలు పెద్దన్నకన్నను ముందరగనే మృతినొందెను. ఆవార్త పెద్దన్న విని, సర్వసద్గుణాలంకారుఁ డును, ఆంధ్రభాషాభిలాషుఁడును, ఆంధ్రభాషాభివృద్ధుఁడును, కవిభక్తి తత్పరుఁడును, దైవభక్తితత్పరుఁడును, దుర్మార్గులకు గర్భశత్రువును, వానిప్రియమిత్రుఁడునగు రాయలు పరలోకవాసుఁడగుటయు, తాను జీవచ్ఛవంబగుచు నిలిచియుండుటయు నమావాస్య దినరాత్రులయం దంధుని చందంబున నున్నాడనని యీక్రిందిపద్యముం జెప్పి, దుఃఖ సాగరమునం గొట్టుకపోయె.

సీ. ఎదురైనచోఁ దనమదకరీంద్రము డిగ్గి
కేలూఁతయొసఁగి యెక్కించుకొనియె
మనుచరిత్రంబందుకొనువేళఁ బురమెల్లఁ
బల్లకి తనకేలఁ బట్టి యెత్తె

విరుదైన కవిగండ పెండేరమున కీవె
తగుదని తానె పాదమునఁ దొడిగెఁ
గోకట గ్రామాద్యనేకాగ్రహారము
లడిగిన సీమలయందు నిచ్చె
నాంధ్రకవితాపితామహాయల్లసాని
పెద్దన కవీంద్రయని నన్ను బిలుచునట్టి
కృష్ణరాయలతో దివికేఁగలేక
బ్రతికియుండితి జీవచ్ఛవంబనగుచు.

అని యీపద్యమును రంగరాజు చదివి వారల కర్థంబుఁ దేటగా జెప్పి, వారెల్లరును మిక్కుటమగు రేయి యగుటఁజేతను జ్యేష్ఠాదేవి వారల నాశ్రయించుటచేతను కునికిపాటులు పడుచుండ వారలందరను మేల్కొలిపి వినోదంబుగాక కథ నీసందర్భమునం జెప్పిన వీరల నిదుర వోవునని జెప్పిరామలింగని గుఱించిన కథయొకటిఁ జెప్పె.

అల్లసాని పెద్దన్న యొకదినమున

‡ క. కలనాటిధనములక్కఱ । గలనాటికిఁ దాఁచ గమలగర్భునివశమా?
నెలనడిమినాఁటి వెన్నెల। యలవడునే గాదెఁ బోయఁ నమవసనిసికిన్.?

ఈవిధముగా జదువ నంద 'మవసనిసి' యనునది తప్పుప్రయోగ మని భ్రమపడి వానినాక్షేపించుచు నిట్లనియొక పద్దియము జదివెను.

క. ఎమిలిని సెపితివి కపితము
బ్రమపడి వెఱిపుచ్చకాయవడిఁ దిని సెపితో
యుమెతక్కయ దిని సెపితో
యమవసనిసియన్నమాట యలనసి పెదనా.

---

‡ ఈకథ కేవలము జనవారలిమధ్య కల్పించినదే కాని వాస్తవముకాదు. ఏలనన రామలింగకవియును, పెద్దన్నయును నొక్క కాలములోనివారు కారు.

ఈపద్దియము రంగరాజు చదివినతోడనే వారలెల్లరును నవ్వి ‹‹ఆహా! తెనాలి రామకృష్ణుఁ డెంతకైనను తగును. ఎక్కడకు బోయినా సయితానివలె వాఁడేకదా'' యని యొకరితో నొకరనుకొని, కథ ముగిసినదని చెప్పిన తోడనే వారలెల్లరును వారల గృహముల కేగిరి. రంగరాజును పడమటింటి గదిలో దనకొఱకై వేచియున్న పాన్పుపై శయనించెను. ఆనాఁడు వారలు గాఢముగా నిద్రించిరి.

(అతఁడట్లు ‹‹అమవసనిసి'' యను పదప్రయోగమును తప్పుగా భావించినను, యదివాస్తవముగా నొప్పిగాని తప్పుగాదు. రామలింగకవట్లుగా నధిక్షేపించియుండడు కాని యిది యాతని హాస్యగుణమును వెల్లడిచేయు మనవారలు కల్పించిరేమో యని మాత్రము సంశయింపవలసియున్నది.)

ఇంతలో కొంతకాలమగుసరికి తొలికోడికూసెను. వారలమ్మమ్మగారు వెంటనే లేచి రంగరాజు మున్నగువారలకు పెందలకడనే భోజనము బెట్టి పంపవలెనని వంటనొండెను. ఇంతలో మలికోడికూసెను. అంతట రంగరాజాదులను పడకనుండిలేపి, పెందలకడ నేగవలయునంటిరి కాన, త్వరితముగా ప్రాతఃకాలోచిత కార్యముల నాచరింపుఁడనెను. అంతట వారలాచరించిరి. ఇంతలో రంగరాజునకు వంటయింటను, మిగిలినవారలకు వసారాయందును భోజనమిడియెను. ఈమధ్యకాలములో కొంతయన్నమును మార్గమునందా నాటికి సరిపోవునటుల నొక ఘనమోదుగాకునందు వడ్డించి గురుగుకట్టి యింతదధిఁబోసి నావకాయి యూరగాయి ముక్కలనొక నైవునంబెట్టి యాకుంజుట్టపెట్టి యొక కుచేలమున మూటగట్టెను. త్వరితగతిని రంగరాజాదులు పరిశుభ్రముగా కమ్మని యచ్చావు నెయ్యితోడను, ఉరలగడ్డల కూరతోడను, కమ్మనైన మీగడపెరుగుతోడను భుజంచిలేచిరి. ఇంతలోఁ నమ్మమ్మగారు గదులలోనికిఁ బోయి మామలను, అత్తలను మున్నగువారల నెల్లను రంగరాజు వెళ్లుచున్నాఁడు

లెమ్మని వారల పాన్పులనుండి లేవఁగొట్టెను. ఇంతలో రంగరాజు మున్న గు వారలు వస్త్రములం ధరించిరి. వారి గృహసేవకుఁ డొకఁడశ్వాగార మునకుఁ బోయి రంగరాజుయొక్కయు, నారాయణదాసుయొక్కయు తు రగములంగొనివచ్చె. అంతట రంగరాజు దేమునిపెట్టెవద్దకేగి నమస్కరించి వచ్చి యశ్వముపై నారోహించి, అమ్మమ్మగారు మున్నగువారల యొద్ద సెలవుం దీసుకొనియె.

అప్పుడమ్మమ్మమ్మగారు నారాయణదాసుగారి వైపుం దిరిగి „నా యనా! నారాయణదాసుగారు! మాపిల్లవానినెవ్వు కొనిపోవుదురో కుఱ్ఱ వాఁడు ఏమియు దెలియదు. ఆదైవము మిమ్ముల మావానికి సాహాసము గా గూర్చినాఁడు. మిమ్ముల గుఱించి మావాఁడు మాతో వారట్టివారు వీరిట్టివారని బహువిధయులఁ జెప్పినాఁడ"ని చెప్పి రంగరాజు సేవకునితో „నీవు వాఁడు చెప్పినచొప్పున యాచరింపుము. వానితోడనేయుండుము. జాగ్రత్తయని" చెప్పి రంగరాజు వైపు మరలి, నాయనా! రంగరాజా! జాగ్రత్తగా నేగుము. కాలము మంచిదికాదు. నీవక్కడచేరినతోడనే నీవు సుఖముగా చేరినట్లొక లేఖను వ్రాయుము. మరల వచ్చునపుడు యిక్క డకు తప్పకరమ్ము. పాపము నారాయణదాసుగారొకరు నీకు మునివలె త టస్థమయినారు.

నారా—అవ్వగారూ! మీరునన్నంతగా పొగడవలదు. నేచేసిన దేమియులేదు. మాకువారు మేము వారికి సహవాసముగా నూసుపోవుట కై కథలు మున్నగువాటినిఁ జెప్పుకొనుచు వెళ్ళుదుము. మీవానికి వ చ్చిన భయమేమియు లేదని"యె.

అమ్మ—„నాయనా! అదియే గొప్పయుపకారము. ఇక్కడకే పొద్దెక్కినది. జాగ్రత్తగఁ నేగుఁడు.

రంగ—అమ్మమ్మగారూ! మామగారు! అత్తగారు వెళ్ళి వచ్చె ద‌ను సెలవిండు."

అందరు—"నాయనా! మంచిది. వెళ్లినతోడనే నీవు సుఖముగా చేరినట్లు మాకొక ప్రత్త్రము వ్రాయుము."

అని చెప్పి మామగారు రంగరాజాదుల పురబాహ్యప్రదేశము వ అకును సాగనంపి గృహమునకుఁ దిరిగరు దెంచెను.



దశమ ప్రకరణము.



అంతట రంగరాజు, నారాయణదాసుగారు మున్నగు వారలంద రును, సంతసమునమాటలఁ జెప్పుకొనుచు నృపద్ధతినినడవసాగిరి. వారలేగె ‍డి ప్రదేశము నిర్మానుష్యమై, యెల్లెడ కాంచినను కుధరములకును, వన మృగములకును నిధియై దనరారుచుండు. అది మరుప్రదేశము. అక్కడ క్కడ కొన్ని వాగులున్నను, వానలులేమి జలములేక యిసుక పట్టులై యు న్నవి. అంతకంత కహస్కరమయూఖవారము హెచ్చఁజొచ్చెను. వారల కు తాపముమెండాయెను. కాన వారలతి దాహపీడితులై కంఠము దను పుకొనజలము కానరాక యెటులోపరిసరముననే యున్నయూరిజేరవలయు నని విసవిస నడువసాగిరి. ఇంకను గ్రామమువచ్చుటకి గవ్యూతిదవ్వుగలదు. ఆనాఁడు గాలుపతి మెండుగానుండెను. భానుఁషు బాణముల చందంబు

నఁ దనమయూఖముల నద్దిశలనంపె. కాని సరణిని, వారలలో నొకఁడు మోహనుఁడను వాఁడువడ గొట్టి వాయిగిరిక్షోణింగూలెను. అప్పటికిన్మ మారపరాహ్ణము రెండు గంటల కాలమైనది.

ప్రపంచమందు దయోపనిధియు, నిర్వికారుఁడును, ప్రహ్లాదప్రియుఁడును పారావారావిహార గంభీరుఁడును, మానిత్యయి సారమణిమయురుఁడును, వారణదుఃఖ నివారణ శుభకరుఁడును, మందరగిరి ధరమహీనిచారుఁడును, కారుణ్యాభయదాన హస్తవరదకాకుస్థ వంశోద్భవ దారిద్ర్యార్థతమిస్రతాసారణుఁడును నగాభగవానుఁడు రక్షబిరుదాంకితుఁడు కాన, నావత్తనెడి మహాసాగరమునం బడి యీదలేక మునుఁగుచు తేలుచు చావక యుక్కిరి బిక్కిరాచున్న వారల నావి జేర్పకఁ మానడు. ఏదయో యొక మార్గముఁ జూపును. ఆదయామయుని నమ్మిన వారలకేమియు కొరతలులేవు. దుఃఖములు లేవు. పాపకోర్థిలో భమోహమదమాత్సర్యములకు కార్చిచ్చువంటిది. వాటినెల్ల నిముసములో ధ్వంసముఁ జేయును.

రంగరాజాదులు మోహనుఁడు ధరఁగూలిన తోడనే వారలెల్లరు భయపడి వానివద్ద కరుదెంచి యేమి కావలయునని యడుగ, నోరాడక 'మంచి' యని నెమ్మదిగా బలికెను. అంతట రంగరాజొక పాత్రను దీసుకొని జలమును వెదకుటకై బయలు వెడలెను. కాని కాంతారమంతయు జెడతిరిగినను, వాని కాళ్ళు నొప్పి తక్క, జలమొందును గానరాదాయె. అంతట దుఃఖపీడితుఁడై, అన్నిటికిని దైవమే యున్నాఁడని వానిపై భారము వైచి తిరిగి జలము దొరకమి వచ్చుచుండెను. ఆతని కనేకదుఃఖములు కలవు. జలమునకు వచ్చి వెదకి జలము కానకపోవుటయు, నాతఁడాస్థలమందెట్లున్నాఁడో యనియు, నపాన్తములు మిక్కుటముగా నుండుటం జేసి మార్గ మెక్కడ తప్పుదునోయనియు, నీతురీయ దుఃఖముల నొందమునఁ గలవాఁడై, తిరిగరుదెంచుచుండ సకల పక్షివితతులకు నాకరమైన

యొక భూరుహము క్రిందుగా నేగుట తటస్థమాయెను. అతఁడా భూరుహము క్రిందినుండేగ కిచకిచ ధ్వనులం జేయుచు వివిధ వర్ణములతోఁగూడి గానముఁ జేయుచున్న పులుగులఁ జూడ శిరమునుపై కెత్తి చూచెను. అంతటాతఁడు దైవవశమున నాతరువున కీశాన్యముగానున్న శాఖనొక తేనెపట్టుఁగాంచెను. అంతటాతని మనము కొంతవఱకు గట్టిపడెను. ఆతఁడు హస్తమునఁ గల పాత్రను ధరపై నునిచి పైనున్న యోణీని నడుమునకుఁ జుట్టబెట్టి, బహిఃమలపై నా తేనెపట్టు నాశ్రయించియున్న మధుమక్షికలం దోలివేసి, వృక్షంబెక్కి, తేనెపట్టుఁదీసి, వృక్షముండిగ్గి, బహు జాగరూకతతో మధువును, పాత్రమునం బిండి, హస్తమునంగొని, మోహనాదులున్న స్థలమునకు వేవేగం జని ప్రాణములు కోలుపోవుటకు సిద్ధముగానున్న వాని వాయియందుఁ బోసి కంఠముఁ దడిపి సజీవునిజేసె. అంతటాతఁడును మిగిలినవార లందరును రంగరాజాచరించిన కృత్యమున కచ్చెరువంది వాని ననేకవిధములఁ శ్లాఘించిరి. మోహనుఁడు వడకొట్టి పడిపోవుటంజేసి, తెప్పరిల్లి లేచిన తదనంతరంబ శ్రమఁదీర్చుకొనుటకై రంగరాజు తనయశ్వముపై గూర్చుండఁబెట్టి తాను సద్దతిని నడచుచుఁ జనియె.

మానవుని కేసమయమున కేది వాటిల్లునో విధివ్రాసినవ్రాతయెట్లున్నదో యెవరికిని దెలియదు. భవిష్యత్తును జెప్పుటన్నిటికంటెను కష్టసాధ్యము. విధి లిఖించిన లిఖితమును తప్పింప విధికైన తరముకాదు. కావున నీ వేదవాక్కులన్నిటిని రంగరాజు హృదయమునఁ బెట్టుకొని, కొంతతడవు దుఃఖించి రానున్న కష్టములురాక మానవు; దుఃఖించిన ఫలము లేదు; దుఃఖించిన మనకష్టములు పోజాలవు. ఇదంతయు సృష్టివైచిత్ర్యముదక్క యన్యముకాదు. ఎన్నిసుమములుప్రాప్తించినను, సుఖసముద్రమునఁ మునిగియున్నను మనహృదయమా భగవానునిపైనున్న యీ దుఃఖము

లెల్ల నశించును. కానరావు.

వారలు మార్గమునం బడి నడచి నడచి మొట్టకేలకు భానాస్తమయ సమయమునకు, సుమారు నాలుగున్నర గంటలకాలమునకు కృష్ణవేణికి వామనభాగమున నున్న తాడేపల్లియను గ్రామముఁ జేరిరి. వారలూరవిడియక కృష్ణవేణి గట్టుపై విడసిరి. అంతట వారలు గృహమునుండి కొనివచ్చిన, దధ్యన్నమును నచట మూటనిప్పి, అందరును మాటలఁ జెప్పుకొనుచు పుష్కలముగా భుజించి, పావనంబగు కృష్ణవేణిలోని జలమును ద్రావిరి. వారల ప్రాణములు చల్లపడియె.

ఆనాఁడు భానాస్తమయ సమయమున బహుచల్లగా నుండెను. వారలును సంతుష్టహృదయాంతరంగులై యుండిరి. దానంజేసి వారలెల్లరును తిరిగి, యూసుపోపుటకై సరసల్లాపములఁ జేసుకొనుచు, నక్కడనుండియు వారల గ్రామమునకు సాధారణముగా బహుదవ్వుపోవుమార్గము కృష్ణవేణి కట్టయే యగుటంజేసి వారలందరును తమయశ్వములపైనారోహించియు తురగములులేని వారలు కాలి నడకను పయనమైరి.

వారలేగునట్టి బాట సరియైనదికాదు. వారలేకరీతిగ కట్టపై నేగినను తల్లిబహుకానన మధ్యములనుండి యుగిరులమధ్యనుండియు ప్రవహించుటంజేసి గట్టుపై నేగుటయు కష్టతరంబె. మఱియు రాత్రిలు తమిశ్రపనిశలు. కాని వారలందరును బహు సంతసమున మాటలను కథలను జెప్పుకొనుచు మార్గమందున్న రాళ్ళరును వేటికిని లక్ష్యముఁజేయ కేగుచుండిరి.

ఇట్లు కొంత దవ్వేగునరికి వారలొక మహారణ్యమునం బ్రవేసించిరి. ఆయరణ్యంబు చిరకాలమునుండియుఁ బెరుగుచు బహుదవ్వు వ్యాపించియున్న వృక్షలతల కాకరమైయుండెను. అనేకములగు ఫణులకాకరమై యుండెను. మఱియునాఁడు స్వతసిద్ధముగా చీకటి యవుటయేగాక

తమిస్రమునకు, దట్టమగు పత్రములు శాఖలం వ్రేలుచు, ద్విభాగము లనున్న వృక్షశాఖలు కలసి వచ్చు కొంత వెలుగున్ననేనను చొరనీయకుండగ తోడన్యోను. కావున నామార్గ మతికఠినమై నడువ బాట కానరాదయ్యె. కాని కొంత దవ్వేగునరి క్షేత్రప్రదేశమునుండియో వెలుతురు కాన్పించెను. అందుచే వారలు సమీపముననే యేదోయొక పల్లియ యున్నదని తలచి, త్వరితగతి నాపల్లియ నారేయిం జేర విసవిస నడుచుచుండిరి. కాని వారలేగిన కొలదిని వెలుతురు కాన్పింపదాయె. ఇట్లు కొంత దవ్వేగునప్పటి కందొకని కాలికి మృద్ఘటము తగిలెను. అంతటాతని గుండియలు జల్లని 'నాయనో! అబ్బో! కాలికేదియో శోకినది చ్చూముసు. పరీక్షింపుడని' బొబ్బలిడెను. అంతట రంగరాజాదు లశ్వములం దిగి యక్కడికేతెంచి పరీక్షింప, యదొక మృద్ఘటముకాని, అన్యముకాదని సెప్పి భయపడవలదనిచెప్పి వానివీపునం జరచి మరల ప్రయాణము సాగించిరి.

వారలందరును తిరిగినడచుచుండ, మోహానునికాలికొక కళేబరచందంబునం ధరంగూలిన నొక మనుష్యుని శరీరము సోకెను. అంతటాతండది వాస్తవముగా మృతకళేబరమని భయపడి, జంకి, బొబ్బలిడసాగెను.

అంతట రంగరాజాదులా స్థలమున కరుదెంచి, యొక నిప్పు పుడకను వెలిగించి పరీక్షింపగా నది శవముకాదనియు, సజీవుండై కొలదివాసరములనుండి భుజింపమి క్షుత్పీడితుండై ధర నటు నిటు పొరలియాడుచుండెననియుం దేటయయ్యె. అప్పుడు వారలు వాని ముఖమును చక్కగా పరిశీలించి, ముందుగ పలుకరించిన పలుకడని యెఱింగి చిన్న పాత్రము నొకదానినిం దీసికొని, కృష్ణవేణికింబోయి, జలముం గొనివచ్చి, వానికిచ్చి త్రావించి లేపి కూర్చుండబెట్టి, తాముభుజింపగ శేషించిన 'దధ్యన్న' మును బెట్టిరి. అంతట్లాతండు తెలివొందినవాడై పునర్జీవితుండయ్యె. అంతటాతండు తన ముంగడనున్న వారలం గాంచి ట్లనియె.

„నాయనలారా! పరోపకారులారా! నాయుదరమునం బాలుపోసితిరి. పునర్జీవితునిం జేసితిరి. దయామయుఁడగా భగవానుఁడు మిమ్ముల్లనిటకుఁ బంపె. మీరుదైవమువలె నరుదెంచితిరి. నాభాగ్యము విధవావస్థనుండి రక్షించితిరి. నాయనలారా! విధవావస్థ ననుభవించుట కంటె సకలమును విడనాడి, యేకాకినై సాగర మధ్యమున వసించుటయే సౌఖ్యకరము విధవావస్థ కంటె నెక్కుడగు దుఃఖసాగరమొండులేదు. ఇట్టి దుఃఖసాగరమునుండి గట్టున జేర్చిరి. మీవంటి పుణ్యాత్ముల నెక్కాలమునం గానను. తండ్రులారా! మీరెవరు? మీరెచటి కేగుచుంటిరో నాకు సెలవిండని సాదరగా బలికెను.

అంతట రంగరాజు తనవృత్తాంతముఁ దెలుపను సావధానముగా వినిపించెను. రంగరాజును మిగిలినవారలును, వీని వృత్తాంతమును విన కుతూహలాయత్త చిత్తులై యుండి యాతనిని వృత్తాంతంబుఁ జెప్పవలయునని యడుగ శంకించి, యెట్టకేల కాతనిని వృత్తాంతంబుఁ జెప్పఁ బ్రార్థించిరి. అంతడాతఁ డిట్లు జెప్ప బ్రారంభించెను.

„నాయనా! రంగరాజా! నీవృత్తాంతము నావీనుల విందు గొలిపినది. సత్కులజాతుఁడవు కానయింతటి ధర్మాత్ముఁడవైతివి. నీచకులమున జన్మించినవానికిధర్మగుణములుంట దుర్లభంబు. రత్నములు రత్నగనిలో దొరకుగాని, గాజుగనిలో దొరకునే? లేక రత్నగనిలోగులకరాళ్ళు పుట్టునే? కర్మవశమున పుట్టినను రత్నములకు సాటియౌనే? ‚యథాపిత తథాపుత్ర' యను నదిసర్వసాధారణముగా లోకమందు, జనకుడెట్టివాఁడగునో, పుత్రుఁడునట్టి వాఁడే యగును. తండ్రి సన్మార్గుఁడైన, పుత్రుఁడును సన్మార్గుఁడగు తండ్రి దుర్మార్గుఁడైన, వానికి జనించినవాఁడు నట్టివాఁడే యగును. వితోకట్టైయున వృక్షంబొకటికాదుకదా? దుర్గుణు లనేకులుండుటకంటె సుపుత్రుఁ డొక్కఁడుచాలు. వేయియడవిపుష్పముల కంటె నొక్క హే

మవుష్యముచాలు. వేయువిద్యలయం దర్ధజ్ఞానమును గ్రహించుటకంటె, నొక్క విద్యయందు పరిపూర్ణ పాండిత్యమును గ్రహించుట వేయు దుష్కృతు లాచరించుటకంటె, నొక్కసత్కృతి సలుపుట మంచిది. కావున రంగరాజా ! అన్నివిధముల నీవు సద్గుణుఁడవు. గుణరత్నాకరుఁడవు. నీ జననీజనకుల గర్భంబు చల్లనైనది. నీజనకుఁడు ఘనుఁడనియు, పరోపకారిపారాయణుఁడనియు విందు. కావున, నావిస్తరంబెల్ల నీకు సవిస్తరంబుగా వినిపించితినేని, నాకు మేలుఁ జేకూరునని తలఁచెద" నని తనవృత్తాంతముఁ జెప్ప ప్రారంభించె.

" రంగరాజా ! నా నివాసస్థలం బా విశ్వేశ్వరుం డుండునగరము. నానామధేయంబు కార్తాంతి. పరభీకరుఁడు. నాకు జ్యోతిష్యముఁ జెప్పుటయందు ప్రవీణతకలదు. జ్యోతిష్యము జెప్పుటయందు నాయంతటి సమర్థుఁడులేడని బ్రహ్మాపంగాదివిషయములయందుఁ ఖ్యాతిగాంచినాఁడ. నా యపారఖ్యాతిని కళింగపార్థివుఁడగు బుక్కరాయని కర్ణములఁబడి, సంతసించి, నన్ను తనయాస్థానమునం దగ్రజ్యోతిష్యునిగా నొనరింప డెందమునఁదలంచి, సందేశహారునొక్కని నాయొద్దకంపె. అంతట నేనును సంతుష్టహృదయాంతరంగుఁడనై, సకుటుంబసహితముగా కళింగరాట్ నిగమమున కరుదెంచితిని. అంతడాతఁడు నాకుఁ దగు మర్యాదలఁజేసి, యూరిబయలనున్న యారామమునఁగల యొక రమణీయసౌధమునం బ్రవేశపెట్టె. ఆనాటనుండియు నన్ను కళింగరాటుఁ డతిప్రేమతో మిగిలినవారలకంటె నెక్కుడుగజూచుచు, గురుపూజ సలుపుచుండె. ప్రపంచమంతయు మాయకదా ? అందిది కలియుగము. కలియనెడి ద్వాపరాసురములయందే నొప్పయర్థంబుకలదు. అట్టితరి ప్రజలెట్టివారలై యుందురో యేరికిని తెల్లంబే. అందు ముఖ్యముగా, ప్రపంచమునందు మన కంటె నెవ్వఁడేని నెక్కుడుగా నుండినయెడ, వానినెట్లయినను వంచించి

వానియొద్దనున్న సొత్తును లాగుటకో, లేక యాతఁడుకొలుచుచున్న వాఁ
కిని, వీనికిని యేవియో కొండెములఁజెప్పి తగవులఁబెట్టి వారల విడఁగొ
ట్టుటకో యీమాయప్రజలు ప్రయత్నించుచుందురుకదా? ఎల్లెడకాంచి
న యీరావ్యళువులేకదా? ఎల్లెడచూచిన నన్యులతోడ కొండెములఁ
జెప్పి వారలకు తగవులుపెట్టి పైనికాంచుచు సంతసించువారలేకదా?
ఆహా! ఈప్రపంచమాయ యేమని నుడువవచ్చును. కావున, రంగరా
జా! యీసంగతులెల్లను నీకుఁ దెలిసియేయుండును. బుక్కరాయఁడు
నన్ను ప్రేమించుటమొదలుగా, నాకొలువునందున్న వైదికమార్గ ప్రవ
ర్తకులగు కొందరు నాపై నృపునితోడఁ గొండెముల, ప్రియవచనముల
చేఁ జెప్పి, వానిఁ మెప్పించి, మా యిరువురస్నేహమును బాపి, నన్నును,
నాభార్యాపుత్రులను పురమునుండి తరుమ యత్నించిరి. పాపము, వార
లాపుణ్యమును వెంటనే కట్టుకొనిరి. వారలవాంఛలెల్ల నీడేరె. నే ను
నృపునితోడ ననేక ప్రియవచనములఁజెప్పి చెడగరపువారలనుండి మరల్ప
యత్నించితిని. కాని వారలు నూరిపోసినపలుకులపై నాప్రియవచనము
లు చెవినిబెట్టక, నన్ను పురమునుండి వెడలఁనడిపినాఁడు. నా పండువంటి
సంసారమును కూల్చినాఁడు. భార్యాపుత్రులనుండి యెడబాపినాఁడు.
కఠినుఁడు. దుర్మార్గుఁడు. నీచుఁడు. అన్యులవాక్కులందు నమ్మికనుంచి
ప్రియకాంతఁ బారదోలువాఁడు. అన్నముఁబెట్టి పడగొట్టినాఁడు. అవు
ను; "విపరీతకాలే వినాశబుద్ధిః" అన్నట్లు పోగాలము దాపించినవార
లిట్టిపనులఁ జేయుదురు. రంగరాజా! తడవులనుండివసించుచున్న వార
ణాశీనగరమునం దయినను వసింపక, బుద్ధిహీనుఁడనై, ఈచెడగరపువాని
వద్దకువచ్చి, పరిచేతనైన నొక్కపలుకైన ననిపించుకొనని నేనీ నీచుని
చే, దుర్మదునిచే, కండకావరముచే కొవ్వియున్న వీనిచే మాటల ననిపిం
చుకొని, భార్యాపుత్రుల నెడబాసి యీయడవుల సంచరించుచుంటి

కదా ! హా లలనామణీ ! హా ప్రేయసీ ! హా నాచిన్నికుమారా ! ముద్దు బాలకా ! యని భార్యాదులఁ జ్ఞప్తికి దెచ్చుకొని వెక్కి వెక్కి యేడ్వ సాగెను.

అంతట రంగరాజు వానిఁ సమీపించి, "కార్తాంతిపరభీకరా !" దుఃఖం పకుము ; దుఃఖంపకుము ; విధిని దప్పింప నేరికిశక్యము. విధికుమరికకే యంతటి దుస్థితి తటస్థింప మన మెంతటివారము. పూర్వజన్మఫలిత మను భవింపక తీరదు. దానికై వగచిన వ్యర్థము. వగచి దుఃఖముల నెడబా పుకొనఁజాలము కదా ? దానికై వగచిన, చీకటికి మేఘములు తోడైనట్లు, మనదుఃఖమునకుఁ దోడై, దుఃఖము వెండగును. వగవ పనిలేదు. "ధైర్యం సర్వత్ర సాధనం" అన్న ట్లెన్నిదుఃఖములు వచ్చినను. వెరువక ధైర్యముఁ బూనియుండవలెను. సౌఖ్యముగా నున్నతరి క్రిందునుమీదును గానక కిరలిపడరాదు. సౌఖ్యలేమిని విచారింపరాదు. మానవుఁడు సర్వదా సుఖియవుట దుర్లభము. ఏలనన, సౌఖ్యముల నంటియే దుఃఖములును వెనువెంట నంటి వచ్చుచుండును. దుఃఖ మనుభవించువానికి సౌఖ్యము వెంటనే వచ్చు ; గాన, దుఃఖముఁ గట్టిపెట్టి తదనంతరకథను సుడువుము."

అంత టాతఁడు మరల తనకతఁ జెప్ప బ్రారంభించె:—

"రంగరాజా ! తదనంతరము భార్యాపుత్రుల విడనాడి, యేమియుఁ దోచక కాననములం బడి, దుఃఖించుచు, పూర్వము వారణావత సౌఖ్యమును, యిప్పటి దుఃఖములను జ్ఞప్తికిఁ దెచ్చుకొని, సంతసించుచు, దుఃఖించుచు, శపథంబులఁ జేయుచు వచ్చుచుంటి. అప్పుడు "బుక్క రాజా ! నే నిన్ను రాజ్యహీనునిగా జేసి, నావలె భార్యాపుత్రాదులనుండి యెడబాపి కాననముల చరియింపఁజేసి, నాపై కొండెములఁ జెప్పిన ఖిపుత్రుల పేలముల వేసినయట్ల పాట్లఁ బెట్టకున్న నానామము కార్తాంతి

పరభీకరుఁడు గాఁడ" ని శపథముం బట్టియున్నాఁడ. మహానుభావా! ఈశపథము నెరవేర్పఁగోరెద. ఇటుల శపథంబులఁ బట్టుచు, నామనంబున నంతో షకరమగువాలోచనలు తగిలిన నంతసించుచు, లేకున్న దుఃఖించుచు, కాననములం బడి యెట్టకేల కీకాననమునం బడి, సుమా రారుదివసములకు ముందు, భానాస్తమయమైన తదనంతరంబ ముందరపల్లియ త్వరిత గతి చేరవలె నని విసవిస నడచుచు, నాలో నే వితర్కించుకొనుచు నేగుచుండ నేకిరాతుఁడో నావెనువెంటనరుదెంచి, పెద్దబడియచే నామూర్ధమునం బెట్టె. అంత పరశువు వేటునంబడిన తరువుచందంబునఁ గిజగిజ తన్నుకొంచు గుబాలున క్షోణిం గూలితి. నాఁడుగా నిక్కడ నే పడియుంటిని. పానాహారంబులు లేవు. మృతినొందుటకు సిద్ధంబుగ నుంటి. దైవమువలె మీారును, వీరలును వచ్చి పునర్జీవితుం జేసితి రని సెప్పి తనకథను ముగించెను.

రంగ—అంతట రంగరాజు వానివైపుఁ జూచి, మహానుభావా! కార్తాంతిపరభీకరా! మీాడెందమునఁ గల వాంఛలను, శపథంబులను నెరవేర్పఁగలవాఁడ. మనమున చింత మానుఁడు. ఇక్కడికే నడిరేయి యైనది. శీఘ్రగమనమున దాపుననున్న పురమున కేగి, నేటి కాయూర శయనింతము. వలువాత నే, మీాకొక తురగమును, మనిషిని యిచ్చి, మిమ్ముల గురించి యొకలేఖ వ్రాసి యిచ్చెద. నే నింకను రెండుదినములవఱకును రాను. ఈలేఖం గొనిపోయి మాజనకుని కిచ్చితిరేని, మిమ్ముల తగుమర్యాదలఁ జేసి, నే నచటి కేతెంచిన తదనంతరంబ మీాశపథముల నెరవేర్పగలఁడు. మీార లీయశ్వముపై నధిష్ఠింపుడు."

కార్తాః—"రంగరాజా! నీవు రాజపుత్రుఁడవు. నడచి యెఱుఁగవు. నీపాదము లతిమృదువులై నవి. నీవే యీాతురగముపై నారోహింపుము. నే నీవెంట వచ్చెద."

రంగ:— "మహానుభావా! ఎంతమాటంటిరి? మిమ్ముల నడపించి నే తురగముపై నారోహించుట న్యాయంబే. నాపాదము కొంతదూరమునడచిన నొప్పించునంతటి మృదువులైనవికావు. మీరేమారుమాటాడక, నాయం దనుగ్రహముంచి యధిష్ఠింపుఁడు."

అంతట కార్తాంతిభీకరుఁ డశ్వారోహణముఁ జేయఁగనే. రంగరాజాదులందరను దాపుననేగల "చాంపేయ" మను పల్లియకేగి, ఆయూరి కరణమింటికేగిరి. ఆతఁడు రంగరాజును చక్కఁగా నెఱుఁగును. కావున వారల కెల్లరకు నుచితిమర్యాదలఁజేసి, భుజింపనియమించి, గోక్షీరమును దాహంబిచ్చి, మంచములాదిగా పరుండు వస్తువులనిచ్చెను.

ఆనాఁడు వారెల్లరును గాఢముగా శయనించిరి. వేఁకువాతను రంగరాజు నిదురనుండి మేల్కాంచి, కరణమునులేపి, వారందర మానాఁడేగెదమనిచెప్ప- అతఁ డందుల కొప్పుమి, కార్తాంతిపరభీకరుని నిదురనుండి మేల్కొలిపి, యన్నముంబెట్టించి, లేఖనువ్రాసి, గుఱ్ఱమును సేవకు నియిచ్చి వారల హైదరాబాదునకు సాగనంపెను.

వారవాస్కారకిరణవారము హెచ్చకుండగనే, హైదరాబాదుఁ జేరవలయునని వెడలి స్తంభోయిరి. కాని వారల పరాహ్ణము రెండుజాములు తిరుగునరికిగాని, పురముఁ జేరలేకపోయిరి. అంత టాయూర రంగరాజుగారి గృహముం గనుగొని యచటికేగిరి. అంతట సేవకుఁడు రంగరాజిచ్చినలేఖను రంగరాజునకియ్యగా దీసికొని, చదివి, కార్తాంతిపరభీకరునకు నమస్కరించి, యుచితాసనమిచ్చి, కూర్చుండబెట్టి, రెండవసారి. భుజింపరనుసంగతి యెఱింగినవాడై, ఫలహారములదెప్పించి, యిచ్చి, మంచిజలమునిచ్చి యొకగదియందు పాన్పునిచ్చి, వానివాంఛఁ దీర్చెదనని తన కుమరుం డరుదెంచువఱకును వేచి యుండవలెననియు, సంగతి రహస్యముగా నుంచవలెననియుఁజెప్పె. అతఁ డీరీతిగ వేళకు భుజించి, ఫల

హారములంజేయుచు, సౌఖ్యముగా నా హైదరాబాదు మహాపట్టణంబున రంగరాజగృహమందుండె.

రంగరాజాదు లాపూట కాపల్లియయందుండి సాయంత్రము మూఁడుగంటలకాలమునఁ బయలుదేరి, బాటసాగించిరి. వారలు శారద వృలంబడియు, కుధరములమధ్యనుండియు నడచి నడచి యెట్టకేలకు రాజ మార్గమునంబడి నడవసాగిరి, కాని కొంతదవ్వేగిన తదనంతరము నారా యణదాను రంగరాజును గాంచి యిట్లనియె.

నారా:—" రంగరాజా ! ఇక్కడకే మిక్కుటమగు ప్రొద్దుపోయి నది. సుమా రారుగంటలువైచిరి. అందు చీకటికాలము. రాజరస్తానుఁ బోయిన త్వరితగతి యూరుఁజేరలేము. ఇంకను నాలుగుపరుగులు బరు వుగా నున్నది. అడ్డదోవనుబోయిన త్వరితగతిం జేరగలము. అటులైన రెండుపరుగులుమాత్రమే కలదు. "

రంగ:—అటులైన యటులేకానిండనెను.

ఈవిధమున నారాయణదాను వారలనపథమునం బెట్టికొనిపోయె ను. వార లొకపరుగుదూరమేగునరికి రంగరాజు వెంటనంటివచ్చిన మడే లునకు పాదమందు కంటకము జొచ్చెను. అందుచే నాతనికి నడవఁ గా శ్లాడలేదు నెత్తురు వరదలై కారుచుండెను. రంగరాజునారాయణదాసాదు లనాగవలయుననియు, పొద్దుపోయినది పల్లియఁజేరవలెనని చెప్పిననుయూగ కుండగనేముఁందేగిరి. అప్పుడేరంగరాజుహృదయమందు రాయపడెను, కాని మరల ధైర్యముఁదెచ్చుకొని, సేవకునిపాదమునుండి కంటకమును, నెమ్మ దిగను బాధకలుగకుండగను నూడపెరికి, నొప్పిచే వసువంజాలక బాధపడు చున్న వానికాలికొక తృణపత్రముఁగొనివచ్చి, రక్తమునుదుడిచి, భద్ర ముఁగలనయశ్వముపై నెక్కించి, కానున్నదికాకమానదని డెందమునఁ ధై ర్యముఁదెచ్చుకొని నడువసాగెను. వారలొక పరుగేగునరికి, ధగధగ దీప

ములచే మెరయుచు దేదీప్యమానముగా నొక నిశాంతము వారల నేత్రములఁబడెను. ఇంతలో నావస్త్యమును సమీపించిరి. ఎల్లెడచూచినను పూరిండ్లు కలవు. సుమా రరువదిపూరిండ్లు, నొక్క భవనమును కలదు. అంతటవార లూరుచొచ్చి, యొకరి కుటీరమున కేగి. యాపల్లియ పే రడిగిరి. అంతట వారలా పల్లియపేరు " నాగులగూడె ' మని నుడివిరి. వీ రిటుల సంభాషించుచుండగనే యొకఁడు నాగులవద్దకేగి. యెవరో రంగరాజట! హైదరాబాదుదివానుగారి కుమరుఁడట! గొప్పవాడట! సేవకుని తోడ నరుదెంచినాఁడనిచెప్పిరి. అంతట నాగు లైదుగుర తారుణ్యవంతుల తనవెంటఁబెట్టుకొని రంగరా జధిష్టించియున్న తిన్నెయొద్దకరుదెంచి యిట్లనియె.

నాగు:—"అబ్బా! నీ దేయూరు? ఎచ్చటనుం డెచ్చటకేగుచున్నావు?

అంతట రంగరాజు నాగులు ముఖమును పారజూచి, ప్రపంచమాయ కాశ్చర్యముజెంది. "ఆహా! నే నాయూరనుండి బయలుదేరినదాదిగా. నారాయణదా సని మారునామముఁ బెట్టుకొని, మనమున కింపగుపలుకులఁ జెప్పుచు, తుద కీపనిఁ జేసెకదా? ఆహా! దైవమాయ, ఇప్పుడు చింతించిన ఫలము లేదు. పూర్వజన్మమున మన మట్టిఫలముల నిచ్చు విత్తులపంట చేసునందు వి త్తినారము. ఇప్పు డావిత్తులు పెరిగి పెద్దవై పండినవి. వాటి నిప్పు డనుభవించుచుంటిమి. కావున దుఃఖించిన ఫలము లేదు. బుద్ధిమంతున కేదేని విపత్తు సంభవించినయెడ, దానినుండి యంజవేయుటకు యత్నించును; కాని దుఃఖసాగరమునఁ మునిఁగియుండడు. కావున వానిప్రశ్నములకు తగుయుత్తరువుల నిచ్చి, యిచ్చటినుండి దాటెద" నని యనుకొని నాగులు ప్రశ్నముల కుత్తరువుల నిచ్చెను.

రంగ:—"నాగులూ! మాయూరు ప్రస్తుతము హైదరాబాదు

నగరము. మానివాసస్థల మసలు సువర్ణనగరము. మాజనకులు హైదరా
బాదునైజాముగారియొద్ద ప్రధానమంత్రులు. నాకొఱకై నొకసేవకుని,
పంపె. తత్కారణమున, నే నిప్పుడు మాస్వస్థలమగు సువర్ణనగరమునుండి
బయలుదేరి హైదరాబాదునకుఁ బోవుచున్నాఁడ. నీఖ్యాతి నే నెఱుఁ
గుదు. కాని నేటికి నాయందు కరుణ యుంచి వదలిపెట్టుము."

నాగు:—"అబ్బో! మీరై తేవదలమంటూయున్నారుకాని, మీ
యుక్తి నాకుఁ దెలుసు. మీరక్కడ కేగి బాబుగారితో జెప్పి, సైన్య
మును బంపి, నాగూడెమును కాల్పింపవలె నని యత్నించుచున్నారు."

రంగ:—"ఓరీ పిచ్చివాఁడ! నాగులూ! నీవు నన్నిప్పుడు విడచిన,
నీవు నాకెంతో యుపకారము జేసినట్లే. అట్లు విడచిన, నీకపకారముఁ
జేతునా? ప్రపంచమం దెవ్వఁడును బుద్ధిమంతుఁడైనవాఁ డుపకారము
సలిపినవాని కపకారము సలుపడు."

నాగు:—"అయితే సరేలెండి; మీరు నాకిప్పుడు మీకుగాను
యిరువదివందలును, మీసేవకునికిగాను యారువేల నిచ్చితిరేని మిమ్ముల
నిరువుర విడిచెద."

రంగ:—"నాగులూ! సరియే నీవడిగినయట్ల నీకు ధనమునిచ్చుట
కేమియు సంశయింపను. కాని, నాయొద్ద నిప్పు డించుకయైనను ధనము
లేదు. కావున నన్నిప్పుడు విడనాడిన మాయూరు త్వరితగతి నేగి, రహ
స్యముగా మాజనకుని కెరుకలేకుండ, నీకు నూటయిరువదివందల రూపా
యల నంపెద."

నాగు:—"రంగరాజా! నాకటులఁ బనికిరాదు. ఏదియో యొక
యూరిలో నున్నట్లును, యేదియో యొకకృత్యమునకు సొమ్ము కావలె
ననియు మాత్ర మొకలేఖను వ్రాసి, యీసేవకునిచే నంపి తెప్పింపుము
మఱియొకటి వ్రాయకుము. వ్రాసితివేని మీజనకుఁడు నాగూడెముపై

సైనికుల నంపు. ఆసైనికులు వచ్చుచున్నా రని యెరుకఁ దెలిసినతోడనే ముందుగ నిన్ను బొడిచి చంపెద. ఆవల మావిధి యెట్లున్నదో యట్ల యగు" ననెను.

రంగ:—“నాగులూ! అట్లే కానిమ్ము. కాగితమును కలమును దెప్పింపుము. లేఖను లిఖించి సంసిద్ధముగా నుంచి వేకువను సేవకునిచే బంపవచ్చు" ననెను.

అంతట నాగులు కలమును కాగితమును కొని రాగా, రంగరా జుత్తరమును వ్రాసెను. అప్పుడు నాగు లాతఁడు వ్రాసిన యుత్తరమును చదివి వినుపింపవలయు నని ప్రశ్నింప యాతఁ డిట్లు చదివెను.

నాగపురము,

187౪ వ వత్సరము, ఆ॥ బి॥

భట్టారకవాసరము.

శ్రీమ చ్చంద్రశేఖర సరసీరుహసంజాతమరంద బిందుసందోహాసాస్వానందభరితులగు, మహా రాజశ్రీ రామరాజ గజపతిరాజు బాబయ్యగారి దివ్యసముఖమునకు:—

తమ ప్రియసుతుఁడు రామరాజ రంగరాజు సహస్రదండప్రణామంబు లాచరించి వ్రాయు విన్నపములు. త॥ ఉభయకుశలోపరి మీారంపిన సేవకుఁడు చేరినతోడనే బయలుదేరినాఁడ. చతుర్దివసములకిత్రము మార్గమున వచ్చుచు తాతగారి గృహమున కేగితిని. వార లిప్పుడు నాగరమున లేరు. మామాతురునికి సాతనపల్లెయం దుద్యోగమాటంజేసి వారలందరు నచటనే యున్నారు. నే నిప్పుడు నాగపురమం దున్నాఁడను. ఇక్కడ నాకొకకృత్యమునకై నూటయిరువదివండల రూపాయ లవసరమై యున్నవి. కావున, నాయందుఁ గృప యుంచి, ధనమును యీసేవ

కునిద్వార నంపుము. సాధ్యమైనంత త్వరితముగా నంపగోరెద. నేవచ్చు
వఱకును కార్తాంతిపరభీకరుని జాగ్రత్తతో జూచుచుండఁగోరెద.

చిత్తగించవలెను.

ఇట్లు.

నీమ ప్రియతనయుఁడు,

రామరాజు రంగరాజు.

తదనంతరము నాగులు గృహములోని కేగి, హేలను బిలచి.
యన్నమును వండ నియమింప, యాతని యాజ్ఞచొప్పున వంటఁజేసెను.
అంతట నాగులు రంగరాజునకు పెద్దపీటను వేయ నియమించి భోజనము
నకు లేపి భుజింప నియమించి, తా నూరిలోనికి వెళ్లివచ్చెద నని సెప్పి
యేగెను.

అంతట రంగరాజు కాళ్లుఁ గడుగుకొని పెద్దపీటపై నధిష్టించెను.
అంతటహేల విస్తరియందు పొగవచ్చుచున్న యన్నమును, శుచికర
మగు పరికరములను వడ్డించెను. అతఁడు భుజింపుచుండగా, అష్టవర్షప్రా
యమునసే జననీజనకులఁ గోలుపోయి, నాగులుపాలిట దైవమైన మన గుణ
రత్నావళి గృహము దిడ్డివాకిటనుండి రంగరాజు భుజించుచున్న స్థలము
వద్ద కరుదెంచెను. ఇప్పటికి మన గుణరత్నావళికి దశవర్షములు నిండినవి.
చూచుట కతియింపుగను, చూపరులకు రెండవలక్ష్మియో లేక సాక్షాత్
భూలోకమున కరుదెంచిన రతీదేవియో యనునట్లుగా ప్రౌఢగాంచెడిని.
రంగరాజు హృదయ మామోహనాంగిని గాంచినతోడనే చెదరిపోయెను.
అతనిహృదయ మంతయు, కారుచీకటినాఁడు శీతభాను డుదయించిన
తెరఁగున నుండెను, అనవనవలాడుచున్న రత్నాంగిని, అపూర్ణచంద్రవదనే
త్రిని, అకోకిలవాణిని, అసుందరాంగిని గాంచినవాని హృదయ మెంతటి
కఠినమైనదైనను కరుఁగకమానదు. కావుననే యానాఁడు నల్లరాళ్లకం

కొను కఠినమగు నాగులుహృదయము కరిగినది. ఆనవమోహనాంగిని కాంచినతోడనే రంగరాజు హృదయము మారినదై, యాతనిడెంద మాబాలికయందుఁ దగిలెను. ఆతఁ డెట్లైనను వారలఁ బలుకరింపఁదలచి హేలను గాంచి యిట్లనియె.

రంగ:—"అమ్మా! హేల! ఈనవమోహనాంగి. యీపికవాణి యెవరు?

హేల:—(అటు నిటు నాగు లెచ్చటనైన యున్నాడేమో యని చూచి) వెక్కి వెక్కి యేడ్చి, "నాయనా! మాబ్రతు కేమనివిన్నవింతు. మీాపని యెట్లో మాపనియు నట్లాయె. ఇంద్రప్రస్థమునుండి నేనును, యీబాలిక జననీజనకులును, మఱియిరువురు సేవకులును, బయలువెడలి సంపతునగరమునకుఁ బయనమైతిమి. ఇంతలో మార్గమున కొండ విరిగి పైబడ్డట్లుగా వచ్చి, గొందర హింశించి, నాయజమానుని యజమానురాలిని ధరం గూల్చి, మమ్ముల నెట్లో యిచటకు బాధింపకుండ గొని వచ్చిరి. ఆనాటనుండియు బాధింపక కావలసినవాటినెల్ల నిచ్చుచు మమ్ముల సాకుచున్నాఁడు. వీఁడు బహుకౄరుఁడు. వీఁడు ప్రపంచమున కంతటికిని కాలునివంటివాఁడు. వీని నామము విన్న ప్రజలందరును గడ గడ వడంకుదురు. మహానుభావా మమ్ముల నీయాపత్తునుండి యెట్లయి నను దాటించి, మమ్ముల పోషించి, యీబాలిక జననీజనకు లెచటనైన సజీవులై యున్నవారలేమో సేవకుల నంపి కనుఁగొనుడ" నెను.

రంగరాజునకు డెంద మాబాలికపై తగులుటంజేసి, యెట్లయిన నాబాలికను, హేలను విడిపించి, గుణరత్నావళిని వివాహముఁ జేసుకొన వలె నని యెంచెను. మఱియు, నాగులు తనను ధనమిచ్చిన వదలిన ట్లే, గుణరత్నావళిని, హేలను చెరనుండి వదిలింప యిచ్ఛగలవాఁడై, హేలను గుణరత్నావళిని చేరబిలచి "అమ్మా! హేలా! నీకును గుణరత్నావళి

కిని వచ్చినభీతి లేదు నేమిమ్ముల త్వరితగతి నాతోడఁ జెరనుండి తొల గించి నాతోడఁ గొంపోయెద" నని చెప్పెను. అంతట హేల సంతుష్ట హృదయాంతరంగురాలై, దిక్కుమాలినపక్షులకు మార్గమును చూపింప దేవుఁ డున్నాఁడుకదా యని డెందమునఁ దలఁచుకొని, రంగరాజుతో నిట్లనియె.

హేల:—"నాయనా! రంగరాజా! నీవుత్తమక్షత్రియకులసంజా తుఁడవు. ఉత్తమక్షత్రియకులసంజాతులు చేసిన ప్రతిజ్ఞను యెట్టియాప దలు వచ్చినను వాగ్దానమును చెల్లించెదరు. కావున నీవు మాకుఁజేసిన వాగ్దానమును నిలుపుకొనుము. మమ్ముల రక్షింపుము."

రంగ:—"హేలా! మీకువచ్చిన భయము లేదు. భయపడవ లదు. మిమ్ములను దుఃఖసాగరమునుండి దరి చేర్చువాడ నేన" ని చెప్పి భోజన మవ్వుటంజేసి విస్తరివద్దనుండి లేచి హస్తముం గడుగుకొని తలవా కిలవద్ద కేగెను. ఇంతలో నాగులును వచ్చెను. వారిరువురు కొంతతడవు ప్రశంసించిరి. ఆప్రశంసయందు ప్రస్తావవశముగా రంగరాజు నాగులును కాంచి యిట్లనియె:—

"నాగులూ! నాకొక్కకోర్కె గలదు. దానిని తీర్పగలవా?"

నాగులు:—"అయ్యా! రంగరాజుగారూ! ఆకోర్కెమండి.

రంగ:—"నాగులూ! ఏమియూ లేదు; కాని నీగృహమునను న్న యామోహనాంగినికాంచినతోడనేనాహృదయముచెదరిపోయి యామెను పరిణయముఁ జేసికొనవలె నని బుద్ధిపుట్టినది. కావున మఱియొక నూట యిరువది వందల రూపాయిలఁ నిచ్చెద. గుణరత్నావళిని, హేలను వద లెదవా?"

నాగు:—"అబ్బా! రంగరాజా! నే నివ్వజాల. నాకుమారుఁడైన జోగులకు దానినిచ్చి వివాహముఁ జేసెదను. అందులకే ఇంతబాగుగను

దయతోడను సాకుచున్నాఁడ. హేల మాకు వంటనొంపుటకై యుండ వలె' ననెను.

అంతటరంగరాజు హృదయము చింతాకులమయ్యెను. ఏవిధమున వీరల నీచెరనుండి తప్పింతునా యని కొండొకతడవు చింతిల్లి, కానిమ్ము యెట్లయినను నాప్రాణములఁ గోలుపోయినను వీరల నాగృహమునకుఁ గొనిపోయెద" నని గుండె దృఢపరచుకొని, మిక్కుటమగు ప్రొద్దుపోవు టంజేసి రంగరాజునకై దక్షిణభాగగదియందు వైచియున్న పాన్పువద్ద కేగి బవ్వళించెను. రంగరాజ సేవకుఁడు వాని సమీపముననే యొకచదురుపై పక్కను వైచుకొని పవ్వళించెను. నాగులు మున్నగువారలును వారలవారల గదులలో పవ్వళించిరి. అంతట రంగరాజు సేవకుని గాంచి యిట్లనియె.

రంగ—సేవకా! నేను వ్రాసిన యుత్తరమును నీవు వినియెయున్నావు. మనకు ప్రాప్తించిన యిడుములును నీయనుభవమున నీకు తేటయయ్యె. ఈసంగతేమియు నీలేఖయందు వ్రాయలేదు. కాని నీవీవిషయమై మాజనకునికి మామాత మున్నగువారికిని, కార్తాంతిపరభీకరునకు నెఱుకలేకుండగవిన్నవింపుము. నీవుధనముఁ దెచ్చునపుడు వెంట నొకవంద సేవకులను కూడ గొనివచ్చి, వారల నీగూడెమునకు బయల నిలిపి. నీవంటరిగా యూరుఁ బ్రవేశించి ధనమును గొనితెచ్చి నాకిమ్ము మఱి నీవు నాయొద్ద కరుదెంచినతోడనే, గుణరత్నావళిని, హేలను గొప్పకృత్యమేదో యున్నయటుల యూరిబయట మీరలున్న స్థలము నెఱిగించి యచట కేగునటులఁ నాజ్ఞాపించెద. అంత నచటి కేతెంచినవారల నతి జాగరూకతతో కాచవలె నని మాత్రమే నీవు సేవకులతోడఁ జెప్పుము. నీవు కొని వచ్చిన ధనమును నాగుల కిచ్చి, నేను మనసేవకులున్న స్థలమున కేతెంచెద. తదనంతరము సేవకుల నందరను పల్లియపై బడి ముట్ట

డించి వారల చెరబట్ట యాజ్ఞాపించెద" నని చెప్పి యిక్కడకే మిక్కుట ముగు పొద్దుపోయినది నిద్రింపమనెను. కొంతకాల మవ్వుసరికి భల్లున తెల్లవారెను. అంతట రంగరాజు సేవకుని మేల్కొలిపి, లేఖ నిచ్చి వానిని సాగనంపెను.

ఆనాఁ డుదయమతి మనోహరంబై సంతోషముగా నుండెను. ఆకాశముపై మేఘములు కమ్మెను. చల్లగా నుండెను. అందుచే నాతఁడు వినవిన నడచి జాముపొద్దెక్కుసరికే యూరుఁ జేరెను. అంత టాతఁడు లేఖను వానిహస్తమునం దుంచి జరిగిన వృత్తాంతము నంతను సవిస్తరంబుగా వినిపించె; అంతట గజపతిరాజుగ్రుండై, వెంటనే నూరువ్వుర సేవకులం బిలిపించి, జరిగిన వృత్తాంతమును సెప్పి, యాచరింపవలసిన విధిని, నియమించెను.

రంగరాజు గుణరత్నావళితోడను, హేలతోడను, యాతని సేవకుఁడు ధనముం గొనివచ్చినతోడనే, యూరిబయటనున్న చింతతోపువద్ద కేగవలయు ననియు, నచ్చట యాతనిపరిజ లుందు రనియు, నచటి కేగిన తోడనే వారలు, మిమ్ముల నాదరించెద రనియుఁ జెప్పెను.

ఇంతలో నాదినముననే భాస్కరాస్తమయసమయ మవ్వుసరికి నూర్వురు సేవకులును నాగులు గూడెమును సమీపించిరి. అంతట నూర్వురును చింతతోపుయొద్ద నిలచిపోయిరి. ధనముఁ గొనివచ్చిన సేవకుఁడు మాత్రము గూడెములోనికిఁ బోయి, రంగరాజును దర్శించి ధనమును యిచ్చెను. అంతట హేల గుణరత్నావళిని వెంటఁబెట్టుకొని పనిపై నచటికో యేగుచున్న వారలచందంబునఁ బయలుదేరి యూరిబయటనున్న చింతతోపువద్ద కేతెంచిరి. సేవకులు దూరమునుండి వారలఁ గాంచి, యెదురుగ నేగి తీసికొనిపోయి, నూతనవస్త్రములం గట్టించి, పాలకియం దెక్కించి హైదరాబాదునకుం గొనిపోయిరి.

రంగరాజు నూటయిరువదివందలను నాగుల కప్పగించి, తానును సేవకుఁడును బయలుదేరి చింతతోఁపువద్ద కేగెను. అంత రంగరాజు వారల నూర్పైఁ బడి వారలఁ జెరపట్టి తేవలయు నని యనుజ్ఞ నిచ్చి, తాను సేవకుని సహితముగా నశ్వముపై హైదరాబాదున కరిగెను. వీరల వెంటనే, సేవకులును నాగుల గూడెముపైఁ బడి వారలఁ జెరపట్టి హైదరాబాదునకుఁ గొనివచ్చిరి. అంతట యూరనున్న ప్రజలందరును, కారెను బోతుల చందంబున నున్న వీరల నాశ్చర్యముతోఁడం జూడ మొదలు పెట్టిరి. అంతట రంగరాజు జనకుఁడు గృహమునుండి వెడలివచ్చి వారల కురిశిక్షను విధించెను. అంతట రంగరాజు జనకునిఁ సమీపించి యిట్లనియె.

రంగ.—“నాయనగారూ! గజపతిరాజుగారూ! పాపము వీరల నందర నురితీయుట మన కనుచితంబు. ఏలనంటిరేని, నాగులు నాప్రాణముల రక్షించె. అప్పుడు నన్నాతఁడు విడచినయెడ వానిప్రాణమున కేవిపత్తును రాకుండఁ గాపాడెద నని శపథముఁ జేసితి. కావున నాయందను గ్రహముంచి వారల కురిశిక్షను తొలగింపుఁడు. మఱియొక శిక్షను విధింపుఁడు. న్యాయమున వీరల విడనాడవలసినదే కాని, వీరలు దేశమున కత్యంతయపకారముఁ జేయుచున్నారు. వీరల విడచిన కార్యములేదు. ఇక్కడకే దేశములఁ దోచివేసిరి. వదలిన వారలబుద్ధి మానదు. “నేలనన పుట్టెను పుట్టిన బుద్ధి పుట్టుమకట్టెలతోఁడనేకాని పోద”న్న మాటను మీరు వినియే యుందు రని” చెప్ప గజపతిరాజు వారల నందరకును జన్మఖయిదును విధించెను. అంతట సేవకులు వారల కారాగారమునకుం గొంపోయి, కారాగారమందు పడవైచిరి. ఈవార్త వెంటనే ఝరీవేగమున దేశమంతయు వ్యాపించెను. అంతట దేశమంతయు గొప్పవారలెల్లరు గజపతిరాజు చేసిన మేలునకు సంతసించి లేఖల వ్రాసిరి. వేనవేలుగ ప్రజలు కారాగారమునందున్న నాగులు మున్నగువారలను కాంచుటకై

వేలము వెట్టిక్రింద వచ్చి చూచి పోవుచుండిరి.

వీరలనందర చెరసాలకంపిన తదనంతరము, భోజనమునకు లేచిరి. భుజించిరి. అంతట గజపతిరాజు కుమారుని బిలిచి, యాబాలికను గుఱించియు, హేలనుగుఱించియు, కార్తాంతిపరభీకరునిగుఱించియు ప్రశ్నించె. అంతట రంగరాజు వారలసంగతినెల్లను తెల్లంబుగా వినిపించి, తాను గుణరత్నావళిని వివాహమాడవలెననియున్న తన నిజవాంఛనుఁ దెలిపెను.

గజపతిరాజు విన్నవాడై తనకుమారుని కరుణాహృదయము నకును, పరోపకారమునకును మెచ్చి, భగవంతుఁడు పూర్ణాయుర్దాయ మిచ్చుటచేతనే కదా నీచులహస్తములనుండి తప్పించుకొని వచ్చినాఁడని సంతోషించి „ నాయనా! రంగరాజా! ముద్దులకుమారా! నీవు వివాహమును యుద్ధమునకాదినిఁ జేసుకొనెదవా, లేక రణానంతరమునఁ జేసు కొనెదవా ” యని ప్రశ్నించె. అందులకు రంగరా జిట్లనియె.

రంగ:—„ నాయనగారూ! నేను యుద్ధానంతరమే వివాహముఁ జేసుకొనియెద. అబ్రాహ్మణుని వాంఛ ముందుగా నెరవేర్పవలె, లేకున్న వానికి నిద్రాహారములుండవు. కావున మనము యుద్ధసన్నాహముల మవవలె ” నని చెప్పెను. ఇప్పటికి నిశి పదునొకగంట యైనది. అందరును గాఢముగా నిదురపోవుచుండిరి. గజపతిరాజు రంగరాజ యిష్టము చొప్పుననే యాచరించెదనని చెప్పి, రంగరాజును పండుకొన నియమించి, తానును పడకగదిలోని కేగెను.

ఆనాటనుండియు గుణరత్నావళి దినదినప్రవర్ధమానయై, బుద్ధికలదియై, చూచువారల హృదయముల రంజింపఁ జేసెడిది. గృహమునందు రంగరాజు మాతాపితాదుల కందఱకును, బయటనుండువార లందఱకును సంతోషముఁ జేసెడిది. గజపతిరాజును, వానిభార్య సువర్ణముఖియు, వా

రలకు కుమరికలేమింజేసియు, ముందువారల కోడలగునను సంతసమునను ముఖ్యముగా నాకన్నియ ముఖారవిందముఁ గాంచియు గుణరత్నావళిని యతిగారాబముతోడను, ప్రేమతోడను, మిగాడపెరుగు మున్నగువాని తోడను భోజనముఁ నిడి కావలసినదెల్లయు నిచ్చి సాకుచుండిరి. త్వరితము గా గానమును నేర్పుట కొరకు యుపాధ్యాయుని చదువుట వ్రాయుట చి త్రపటముల గీయుట మున్నగు వాటిని నేర్పుటకొరకయుపాధ్యాయునియు గృహమున నియమించిరి. గుణరత్నావళియు వారల గారాబమునకుతో ను, వారల కసహ్యాకరమగుపనులం జేయక, వారల మెప్పించుచు, వారల ప్రేమకుఁ బాతురాలయ్యెను.

అహా! దైవమాయయేమి అతఁడెప్పుడును కరుణామయుఁడుకదా? ఎవరనెటులఁ జూడవలెనో యటులఁ జూచునుకదా? ప్రపంచమాతని నే త్రములెదుట సమానమేకదా! భాగ్యవంతులనిశిక్షించుటమాని, బీదలను దండించుటలేదుకదా? ఎవరాచరించిన కార్యములకు వారలే భాద్యులు కాని యన్యులు కారుగదా? అయినను సద్వంశమందు సద్గుణులే జనించెదరుకాని దుర్గుణులు జనింపరు. సద్వంశ సంజాతుల కెన్నఁడును యిక్కట్టులు తటస్థించవు తటస్థించెనేని గొప్పదుఃఖములు మాత్రమే తట స్థించును. వారలట్టి దుఃఖసాగరమునంబడి కొట్టుకొనిపోయినను, వారలను దైవమంత్యమున నేదరినోచేర్చి వారలకుసౌఖ్యమునిచ్చును. మనగుణరత్నా వళి సద్వంశజాత. ఆదినుండియు కష్టమననేమో యెరుగదు. కాని మధ్య కొన్ని యిడుమలు తటస్థించినవి. అప్పటికైనను జననీజనకుల నుండియు యెడమైనదనియేకాని అప్రదేశమందును గారాబముతోడఁ బెరిగినది. త దనంతరమును గారాబముతోడనే పెరిగెను. ఎక్కడనుంచినను రత్నము రత్నముగనేయుండును గాని, బూడిదయందు బొట్టువైచినను దానినైసర్గిక గుణముబోఁనే?

ఏకాదశప్రకరణము.



మరునాఁడరుణోదయముననే గజపతిరాజు నిదురనుండి మేల్కాంచి అహర్ముఖోచిత కృత్యముల నెరవేర్చి తలవాకిట తిన్నెపై నధిష్టించియు న్న కార్తాంతికపరభీకరునిఁ బిలచి యిట్లనియె.

గజ—"మిత్రమా! నీవాంధ్ర నతిత్వరితగతి నెరవేర్పవలయునా? లేక కొంతకాలమాగవచ్చునా?

కార్తా—"గజపతిరాజా! భవత్ కృప."

గజప—"కార్తాంతికపరభీకరా! మిత్రమా! రంగరాజు వివాహా నంతరము నీకృత్యము నెరవేర్పఁ బూనియున్నాను"

కార్తా—"నాయనా! గజపతిరాజా! అంతకంటెనేమున్నది."

గజప—మిత్రమా! రంగరాజుతో నేనీవిషయమును గుఱించి ముచ్చటించితిని కాని మీకృత్యము ముగియువఱకుఁ దాను వివాహము జేసుకొననని ప్రతిజ్ఞ బట్టియున్నాఁడు."

కార్తా—"అవునండి. రంగరాజునకు నేనన్న యంతదయకాని వివాహానంతరమే యుద్ధప్రయత్నములఁజేసి దండు వెడలవచ్చును. రంగ రాజుగారి కేమియుఁ దెలియదు. ఎంతటికార్యములున్నను తాము పట్టిన కృత్యమును నెరవేరవలెఁనందురు. కాని నేను రంగరాజుగారి తోఁడ మా టలాడెదనులెండి."

గజప—"కార్తాంతికపరభీకరా! పోనీలెండి మన రంగరాజు కోర్కె రేమంమగ నెరవేర్చుదము"

కార్తా—సరియె అట్లయిన మీయిష్టప్రకారం బాచరింపుము యుద్ధసన్నాహములగుమా?

గజప—యుద్ధసన్నాహముల మగుట కేమున్నది. మాప్రభువుగార గునైన జాముగారు సహాయులవుదురు సేనాంగము లన్నియు మనహస్త మందే యున్నవి కదా? మఱియు నీ విషయమున నాముఖ్యప్రాణసంగా తకాడును విన్నకొండసార్వ భౌముఁడును నగు నారాయణామాత్యుఁడు సహాయపడగలఁడు కావున మనము వార్తాహరుని త్వరిత గతి నక్కడ కంపవలెను.

కార్తా—అట్లయిన మీరేదినమున గమనసన్నాహులై యున్నా రు? ఏనిగమమ్ముపై కేగదలఁచి యున్నారు?

గజప—మిత్రమా! సుదినము జ్ఞానులగు మీరేనిశ్చయింతురు గాత మన మేకముగా బుక్కరాయుని రాజ్యమున కంతటికిని ముఖ్య నగ రమగు కళ్యాణ కటకమున కేగి ముట్టడింతము అది ముట్టడించి మనపాలి టఁ జేసుకొనిన రాజ్యమునంతను జయించినట్లే. మనము యుద్ధసన్నాహు లమైన తోడనే బుక్కరాయని కడకొక వార్తాహరుని యుద్ధసన్నాహుఁ డై యుండవలయునని చెప్పుట కంపుదము"

అంతట గజపతిరా జిరువుర వార్తాహరుల విన్నకొండ కొకనిని క ళ్యాణకటకమునకొకనినంపె నారాయణామాత్యుఁడు గజపతిరాజంపిన లే ఖను కాంచిన తోడనే విప్పి చదివిశీఘ్రముగా తన సేనాంగముల రణం బునకు సిద్ధపరచుకొని తానును సిద్ధుఁడై బయలువెడలి హైదరాబాదు భానువారంబునకుఁ జేరిరి.

గజపతిరాజును తన సేనాంగముల సిద్ధపరచె. అంతట వారలంద రును, పంచారములోఁడ పంకెనబాహులఁబల్లెములను హస్తములంబట్టి పం

గుసు విడిచి, పంచత్వమునకు జంకక, రానున్న పంచకరపాటులఁ మఱచి
పంచభద్ర పంచ మంగళములపై నధిష్టించి మేమముపై దుమికెడి పం
చనఖనంతసమునను, రయమునను పంచకమునకు దశమీదినంబున నపరా
హ్ణమునం బయలు వెడలిరి. ద్వైపములకు వరూథములం దొడిగిరి. గ
జములపై నంబారీలనువేసి, పరిస్తోమంబులతో శృంగారించిరి. అశ్వముల
ను పలువిధముల శృంగారించిరి. ఇట్లాదియందు పంచమంగళముపై నా
రోహించి గిరగిర తనహస్తమున బాణమును త్రిప్పుచు వాహినీపతి నడు
వ వానినంటి, పంచమంగళములును వానినంటి హయములును, వానినం
టి వైయాఘ్రములును తదనంతరము వివిధాయుధపాణులై పలువిధము
లగు దుస్తులధరించి చూపరుల గుండియలు ఝల్లనిపించెడి పత్తియు, వీ
రల మధ్య నక్కడక్కడ హయములపైనెక్కి ఢాకాభేరీల వాయించుచు
నా తూర్యధ్వనుల వలన లాతివారల సంతసించునట్లు చేయుచు ఢాకాభే
రీ వాయిద్యనాయకులును శీఘ్రగమనమున వసంత సంతసమున సాంద్రా
రణ్యములం బడి నడిచిరి. ఈధ్వనులను కరిగర్జితంబులను రథచక్రనాదం
బులను, విని యాయాటవియందుఁగల మృగములన్నియుఁ బెదరి తమతమ
స్థానముల విడచి పరువు లిడ నారంభించెను. పులుగులన్నియు కిచకిచ ధ్వ
నులఁజేయుచు నాయానోకహముల నుండెగిరిపోయెను. మర్కటములు హ
యముల వెంటనంటియు గజముల వెంటనంటియు రథాదుల వెంటనంటి
యు వారలు వేయు ఫలములఁ దించు యుంచుక దూరము వచ్చెను. ఇట్లు
వారలు కొంత తడవున సుమారు నిసి దొంగపొద్దువేళగు సరికి సాంద్రా
రణ్యముల విడనాడి సత్ సద్ధతినిఁ బడిరి. అక్కడకు కళ్యాణకటకము సు
మారారు మైళ్లుకలదు. అంతట వారలందరును త్వరితగతినడచి పురమును
దాపించిరి. పురబాహ్య ప్రదేశమున నొకయున్నతమగొక మెట్ట కలదు.
వారలందరును పురమును దాపించినతోడనే వాయిద్యముల నాపివేసి.

యుల ప్రధానమంత్రిగా నొసరించుకొనుటకును మంత్రిత్వము తరముల ననుసరించి వచ్చుటకును దుర్మార్గులగు బ్రాహ్మణుల శిరములఁ జీసివేయుటకును స్థిరపరుపఁబడెను. ఇట్లు హరివాసరమున నరుణోదయమున తీవ్రముగా ప్రారంభమైన రణంబు భాస్కరాస్తమయ సమయమున ముగిసెను.

అంతట శత్రుపక్షములవారిరువురు నేకీభవించి మిత్రులై ఘనత వహించిన బుక్కరాయ సార్వభౌముని కళేబరమున్న స్థలమున కేగి, మిక్కుటమగు గౌరవముతోడను, వాయిద్యములతోడను, పురమునఁ నూరేగించి దహనంబుజేసి గృహంబుల కేగిరి. ఆదినమంతయు పురముమిక్కుటమగు రోదనలతో నిండియుండెను.

కార్తాంతపరభీకరుఁడు గృహమున కేగి చిరకాలముక్రింద విడచి వచ్చిన దారాపుత్రులంగాంచి వారల దుఃఖములంబాపి, మధ్య జరిగిన వృత్తాంతము నెల్లను సవిస్తరంబుగా వినిపించె. గజపతిరాజ సైన్యంబులు జయము నొందినవను సంతసమేకాని వాస్తవముగా బుక్కరాయుని మృత్యువునకు వారల ప్రజలకన్నను దుఃఖతులైరి. కార్తాంతిపరభీకరుఁడే పది దినములును బుక్కరాయుని కర్మల శాస్త్రోక్తముగా సమీపమున నుండి నడపెను. అందులకు వీరరంగరాయలు మిక్కిలి సంతసించెను. వాస్తవముగా వీరల యందణుమాత్రమైనను తప్పులేదని గ్రహించెను. మహావైభవముతో బుక్కరాయుని కర్మకాండ దినములు పదియు గడచెను. ప్రజలలోఁ బడిరి.

అనంతరము నీచులగు బ్రాహ్మణుల శిరఃచ్ఛేధముఁ జేయించిరి-పారిపోయినవారలు తిరిగి కాన్పింపలేదు. వీరల నురితీసినతోడనే కార్తాంతిపరభీకరుఁడు తనశత్రుశుద్ధిఁజేసి, తన ప్రతిజ్ఞ నిలుపుకొంటినని సంతోషసాగరమునంబడి కొట్టుకపోయెను.

పురవాసులకును, బుక్కరాయ పుత్రుండగు వీరరంగరాయలకును వినిపించిరి. అంతట వారలందరును మిగుల దుఃఖితులైరి.

కార్తాంతిపరభీకరునిపై నేరములఁ గల్పించి చెప్పిన బ్రాహ్మణులకు గుండియలలో గుండియలులేవు. కొందరు గృహములవిడచి కాననములకుఁ బారిపోయిరి. తన జనకుని మరణవార్తను వినినతోడనే వీరరంగరాయలును వాని ప్రజలును, భటులు నతిదుఃఖములతో రణంబునకుఁ దగు హేతువులఁ గనుగొని, హేతువులు వారలఁ దృప్తికరములైన వారలతో సంధిఁ జరుపుటకును, లేకున్న తిరిగివారలతో రణంబుచేసి ప్రాణంబులఁ గోలుపోయినను వైర శుద్ధిఁ జేయవలయుననియుఁ దృఢపరచుకొని బయలు వెడలిరి. వారలారక్తనది కడకేగుసరికి గజపతిరాజు సైన్యమతి రయమున పురమును ముట్టడించుటకై నరుదెంచుచుండెను. వారలిరువురును యచ్చటఁ గలసిరి. అంతట వీరరంగరాయలు తనయశ్వముతో ముందుకు వచ్చి నిలువఁబడి, తనకరమందున్న బాకును హస్తము నసెత్తి, వారల నాగవలయుననియు, రణంబునకుఁ దగుహేతువులం జెప్పవలయునని చెప్పి వారలఁ నాపుజేసెను. అంతట వీరరంగరాయ జనకుని పూర్వమిత్రుఁ డరుదెంచి కారణములం జెప్పి వానిని పౌరులనుఁ దృప్తిపఱచి, జనకుని మరణంబునకు వగవఁ బనిలేదనియు, తానే జనకుఁడనని యుఁ జెప్పె.

అంతట వీరరంగరాయలు, తనజనకుని యాస్థానమందుండి, తనజనకుని సాత్త్వికతయుఁ జెడఁదిని లేనిపోని కొండెములఁ గల్పించి చెప్పిన విప్రులపై మహాగ్రుండై, వారలశిరముల చ్ఛేదించెదననిప్రతిజ్ఞబట్టి, తత్స్వార్థముఁ గ్రహింపలేని తన జనకుని కొఱకై దుఃఖించి, వెంటనే వారలతో సంధిఁజేసుకొనెను. దీనివలన బుక్కరాయుఁడు కోలుపోయిన రాజ్యము, తిరిగి వీరరంగరాయుల కిచ్చివేయుటకును, కార్తాంతిపరభీకరుని వీరరంగరా

మసలపైఁ బడుననియు, అంతట తటాలున వారలపైతిరుగఁబడి రణంబు జేయువలయుననియు తన సైన్యమున కాజ్ఞాపించెను.

ఆలాగుననే గజపతిరాజు సైన్యము చెదరక యే పరాజితయయ్యె ను. అంతట బుక్కరాయ సైన్యము సంతసమున వారలు పరాజితులగు చున్నారని యెంచి చెదరి వారల వెంటనంటిరి. వారలొక మైలుదూరము వెంబడించినతోడనే గజపతిరాజ సైన్యము తిరుగఁబడెను కాని బుక్క రాయుఁడును, వాని సైనికులు నతిధైర్యముతో పోరాడి గజపతిరాజసై నికులలో పలువురకాలలోక నివాసులఁజేసె.

ఈమాయావికారమైన ప్రపంచమునందు సుఖమ్ముల యట్ల దుఃఖ ములును వెనువెంట వచ్చుచుండును. అతిసౌఖ్య మనుభవించుచున్న వాఁడు నిముసములో దుఃఖితుఁడగు. దుఃఖసాగరమునఁబడి తేలుచున్న వాఁడు నిముసములో సౌఖ్యమనెడి రేవుఁజేరును. జయమునకు సిద్ధము గ నున్నవాని కపజయము వాటిల్లు. అపజయముఁ బొందెదనని యధై ర్యపడ్డవాఁడు విజయుఁడగు. ఏదియెటుల నెన్నిగడియలలో మార్చెనను యాభగవానుఁడు ‹‹కారణ” మను నొక పెద్ద శక్తిని ముందుఁ బెట్టును కదా!

కాని జయమును పొందుటకు సిద్ధముగానున్నతరి బుక్కరాయుం డారోహించిన గజము బెదరి వెనుక మరలెను. అంతనాతని సైనికులు తమ సార్వభౌముఁడు పరాజితుఁడై పోవుచున్నాఁడనియెంచి వారలును, తమ గజాశ్వములతోడ వెనుకకు మరలిరి. అంతట గజముపై నారోహిం చియున్న గజపతిరాజ వాహినీపతి తటాలున బుక్కరాయునిపై దుమికి, బాకుచే పొడిచి వీరస్వర్గమునకంపె.

అంత బుక్కరాయని సైనికులందరును తమ యజమానుని దా రుణ మరణంబునకు ఖిన్నితులై, పురమునకేగి సార్వభౌము మరణవార్త

మెట్టువద్ద కేతెంచి తగు నదుపాయములఁ జేసుకొనిరి. ఇంతలో భానుఁడు రత్నకాంతిని ధగధగాయమానముగాఁ దూర్పున నుదయించుచుండె. అం తవారలు యుద్ధచిహ్నార్థము వాయిద్యముల వాయించిరి.

బుక్కరాయఁడును గజపతిరాజు వార్తాహరునంపగనే రణసన్నా హముఁడయ్యెను కావున రంగరాజు సేనానాయకుఁలు వాయిద్యములును వాయింపగనే,నీబుక్కరాయుఁడు తన శతృవు వచ్చియున్నాఁడని గ్రహిం చినవాడై, మహోగ్రుండై వాలము త్రొక్కిన కాలాహి చందంబున బయలువెడలి రణభూమిఁ జేరెను. అంతట దారుణంబు వాటిల్లె.

బుక్కరాయుఁడు తానెట్లువచ్చెనో యటులనే తన శౌర్యముఁ జూపించెను. రంగరాజు సైన్యమాతనిని ముట్టడించెను. ఒకవైపున రథిక లును, మఱియొక భాగముననశ్వభటులును, మూడవభాగమున గజభటు లును, ముట్టడించిరి. నాల్గవభాగమునుండి అన, మెట్టపైనుండి కృతహస్తు లు ధనుర్బాణముల నంపుచుండిరి. ఈవిధంబున పలువిధముల బుక్కరా య సైన్యమునకు నొప్పిఁ గలుగఁజేసిరి కాని బుక్కరాయని బోలె యూ తని సేనాంగముల నతితీవ్రముగా, వారల బాణాదులకు వెరువకపోరాడిరి అంతట గజపతిరాజు సైన్యహృదయములు త్రోలుతఁ నెంతటియుల్లాసము న నుండెనో యంతటి కేసుమదంగుల దుఃఖముతోడ నిండెను. జయము బుక్కరాజ పక్షమగుటకు సిద్ధముగా నుండెను. వేనవేల సైనికులు గజ ములు నశ్వములు మృతినొందెను. వసుంధరపై రక్తనది పారుచుండెను.

గజపతిరాజ వాహినీపతి యతిచమత్కృతి. జిత్తుల మారి. ధై ర్యవంతుఁడు. కావున జయము బుక్కరాయ పక్షమగునని యోచించినవా డై తనసేనాంగముల పరాజితులవుచున్నటుల నటింపవలయుననియు, బుక్కరాయఁడప్పుడు మనము పరాజితుల మగుచున్నారమనియు సూ క్ష్మముగ నోడింపగల ననియుఁ దలచి యతిగయముఁ తనసైన్యముతోడ

అనంతరము శుభదినంబున వీరరంగరాయల పట్టాభిషేకంబతి ఘనతతోడఁ జరిగె కార్తాంతిపరభీకరుఁడు ప్రధానప్రగ్గడ పదవినిఁ బొందె.

ఇటుల చీకటిరాత్రులగడచి వెన్నెలరాత్రులు వచ్చినతోడనే, గజపతిరాజును తనసైన్యమును కార్తాంతిపరభీకరుని సహితముగా విజయులై సంతసమున సరసల్లాపము లాడుకొనుచు హైదరాబాదున కేగిరి.

కార్తాంతిపరభీకరుఁడు వీరరంగరాయనిఁ బిలచి గజపతిరాజు తనకతి ప్రియమగుచెలికాడనియు ఆతనితోడనేగి వాని పుత్రుఁడగు రంగరాజ వివాహముఁ జేయించివచ్చెదననియు, నంతవరకు రాజ్యంబతిజాగరూకతోఁ బాలింపవలయుననియుఁ జెప్పి గజపతిరాజుతోడ హైదరాబాదున కరిగె.



ద్వాదశప్రకరణము.



నారాయణామాత్యుఁడు హైదరాబాదునందు ప్రథమదినమున మాత్రమేయుండెను. ఆనాఁడు గజపతిరాజు సుచికరములగు పరికరములను, పిండివంటలను, చేయించెను. నారాయణామాత్యుఁడు గజపతిరాజు చేసిన గౌరవమునకుఁ గడుఁగడు సంతసించి మరునాఁడరుణోదయముననే బయలుదేరి విన్నకొండకుఁ బ్రయాణమై వెళ్ళెను.

గృహమున వారతి సంతసమున నుండిరి. ఇటులుండ గజపతిరాజొకనాఁడు కార్తాంతిపరభీకరునిఁ బిలచి యిట్లు ప్రసంగించెను.

గజప—మిత్రమా! కార్తాంతిపరభీకరా! మావాంఛలెల్ల నీడేరినవా?

కార్త్తా—“మహానుభావా! గజపతిరాజా! మీకృపవల్ల నాయభీప్సితములెల్ల నెరవేరె. ఇంకేమియు కొఱఁతలేవు. మృతినొందినవానికి సంజీవినిచ్చిపునర్జీవితునిఁ జేసినయట్లనన్నునీతనయుఁడు పునర్జీవితుఁజేసె. నీవు నావాంఛలనెల్ల నెరవేర్చితివి. నీమూలముగ నాప్రతిజ్ఞ లెల్ల కొనసాగె. దుఃఖసాగరమునఁ మునిగి నాకొఱకై పరితపించుచున్న నాదారాపుత్రుల దుఃఖములఁ బాపితివి. గజపతిరాజ ఘననామంబు నీకఁదగుగాని యన్యులకుఁ దగునే? నీయంతటి ఘనుఁడ నీప్రపంచమునంగాన” ననియె.

గజప—“అయ్యా! నేఁమీకుఁ జేసిన దెద్దియులేదు. ఆభగవానుడే సకలమును నెరవేర్చినాఁడు. నన్నింతగా కొనియాడఁ దగదు. అయిన మనరంగరాజ వివాహ మెప్పుడాచరించిన బాగుగనుండెనో సెలవివ్వ వేఁడుచున్నాఁడ.”

కార్త్తా—“అయ్యా! ఎవరాచరించిన కృత్యములు వారలకు లేశముగనే పొడగాంచు. ఇది మిక్కుటమగు కష్టసాధ్యమైన కృత్యమేగాని తక్కువకృత్యముగాదు. మఱియు నిక మన రంగరాజ వివాహవిషయమై తేపువచ్చెడి సప్తమీదినంబున నలుపవలయు. ఈముహూర్త్తంబు దాటిన నిక నీవత్సరము ముహూర్త్తములులేవు. ఇదిగొప్ప ముహూర్త్తము.”

గజ—“అయ్యా! కార్త్తాంతికరభీకరా! మీయనుజ్ఞానుసారముటుల నే వివాహముఁ జేయనిశ్చయించినాఁడ. కావున మనబంధుగులు మున్నగు వారికిని వీరరంగరాయ సార్వభౌమునకును నారాయణామాత్యునికిని శుభలేఖల వ్రాయించఁగోరెద.”

కార్త్తా—“అయ్యా! గజపతిరాజా! అదియెంత! నిముసపని.” అని చెప్పి రంగరాజు బందుగులకు మున్నగువారలకు వెంటనే శుభలేఖలను వ్రాసిపంపెను.

ఆనాటికి వివాహదిన మూఁడుదినములుండెను. అందుచే నాయింటి
వారు బాలికను పెండ్లి కొమరితనుఁ జేయుటకు పూర్వము యూర నారి
కేళఫలములను, మిఠాయిలను బాలికను వెంటఁబెట్టుకొని పారిపంచిపెట్ట
కుతూహలాయత్త చిత్తులై యొకనాఁడు బయలు, వెడలిరి. రెండుబండ్ల
నిండను లడ్డుండలను నారికేళఫలములను పెట్టి సన్నాయితోడ పయనమై
రి. వారలాయూరంతయుఁ దిరిగి యొట్టకేలకు రాజరస్తాకు వామనభాగము
ననున్న పేష్కారుగారి గృహమునకేగిరి. అంతటా యింటి పాలిత వా
రలకు పీటలవైచి యుచితమర్యాదలఁ జేసి కూర్చుండబెట్టెను. ఆపెపేరు
హేమావతి. గుణరత్నావళి హేమావతి ముఖమును పారజూచి తనతల్లి
యని గ్రహించియు పసితనమున కాంచినదగుటచే బాగుగ గుర్తింపఁజా
లక యూరకుండెను. కాని హేమావతి గుణరత్నావళి ముఖారవిందమును
పారజూచితనతనయ యనిగ్రహించి దుఃఖమునాపుకొనఁజాలక, ,,అమ్మా!
ప్రియకుమరికా! ఎన్నదినంబులకు నీసౌందర్యముఖమును కాంచితి" నని
చెప్పి యేడ్వసాగెను.

అంతట గజపతిరాజ భార్యయగు రత్నాంగి ముక్కాలపీటమీద
నుండి గుభాలునలేచి యామెవద్దకేగి తన పవిటచెంగున యాపె నేత్రబా
ష్పములందుడిచి యామెదుఃఖ హేతువ నడిగెను.

అందులకు హేమావతి యాపెతోడ పూర్వవృత్తాంతంబునంతను
కంట నీరుఁ బెట్టుచు చెప్పె. అంతట రత్నాంగి యాపెతో నిట్లనియె.

,,అమ్మా! హేమావతీ! వగవఁబనిలేదు. తిరిగినీపుత్రికను చూచి
తివికదాయని సంతసింపుము. ప్రపంచమందు దుఃఖములట్లు సుఖములును
వచ్చుటసహజము. మనకున్నదానితోడఁ దృప్తిఁబొంది సంతసింపవలెకాని
దుఃఖింపఁ బనిలేదు. నేనిదివఱకే యీవృత్తాంతం బంతయు నాప్రియతన
యుఁడగు రంగరాజువలనఁ నాలకించియున్నదాన" నని చెప్పి గుణరత్నా

వళిని తమ గృహమునకుఁ గొనివచ్చిన వృత్తాంతంబు నంతను సాంతము
గా వినిపించెను.

అందులకు హేమావతి యిట్లనియె.

“అమ్మా! రత్నాంగి! నాయుదరమున నీప్రియతనయుఁడు బాలు
వోసె. నీనామంబే నీపుత్రిని గుణంబుల వెల్లడిఁజేయు. సత్పురుజాతుల
కెన్నఁడును సుబుద్ధులేదోచుచుండుఁగాని దుష్టబుద్ధులు దోచవు. కావు
ననే నీపుత్రికిట్టి యుపకారము గట్టుకొన్నాఁడు. అమ్మా! రత్నాంగీ!
మీపుత్రినిచ్చి గుణరత్నావళిని వివాహమాచరించెదమని నుడివియు
న్నారు. సజ్జనులతోడి సహవాసంబును, బాంధవ్యమును సర్వశ్రేయ
ములకు మూలమని పెద్దలు చెప్పుదురుకదా? మాకుమీతోడి బాంధవ్య
ముకంటె నెక్కుడు ధనంబును శ్రేయంబును వేరొండులేదు. కావునశీఘ్ర
ముగ వివాహముఁ జేయుడు.”

రత్నాం—“అమ్మా! హేమావతీ! మేమాచరించిన దేమియు లేదు.
అంతయు దైవకృప. దైవకృపలేమి మనమేకృత్యము నాచరింపఁజాలము.
మఱియు మేమింతవఱకు కన్యకకు కన్యాదానముంజేయ తల్లిదండ్రులైన
ను లేరుకదా యని వగచుచుంటిమి. దయోపనిధియగా భగవానుఁడు
మీకును మాకును బాంధవ్యముఁ గూర్చ మనలకు తోడ్పడియున్నాఁడు.
మీతోడి బాంధవ్యమే మాకవశ్యము కర్తవ్యము”

హేమా—“అమ్మా! పిన్ననాటనుండియు దాని జాతకఫలము
మంచిదగుటచేతనే యొక్కడనున్నను సౌఖ్యమనుభవించుచున్నదని” వీర
లుసంభాషించుచుండగా నిజాముగారి కొలువునుండి సింహబలుఁడు గృ
హమున కరుదెంచెను. అంతట నాపాఱుకలందరును లేచి నిలువఁబడిరి.
అప్పుడు హేమావతి తనభర్తయగు సింహబలునింగాంచి జరిగిన వృత్తాం
తంబునంతను సాంతముగా వినుపింప, నాతఁడు ప్రేమనాపజాలక రత్నాంగి

సామీప్యమునసే నిలుచఁబడియున్న గుణరత్నావళిని చంకబెట్టుకొని వు
ద్దాడి మిఠాయులఁ బండ్లఁ దెప్పించియిచ్చె.


కొంతతడవైన తోడనే వారలందరును రత్నాంగి సహితముగా శకటములలో నారోహించి గజపతిరాజుగారి భవనమున కేగిరి. రత్నాం గి తనభర్తను వేరఁబిలచి జరిగినవృత్తాంతమునంతను వినిపించెను. అంతట వారలందరునుకొంతతడవుకూర్చుండిపరిసంగించిరి వివాహమునిశ్చయించిరి.

అంతట సప్తమీదినంబున, వఱువాత రెండుగడియల కాలమున మిధున లగ్నమందు రంగరాజునకును గుణరత్నావళికిని వివాహము దేదీప్యమానంబుగా వర్తిల్లె. గృహమంతయు బంధుగులతోడను, జ్ఞాతి పురుషులతోడను కిటకిటలాడెను. విన్నకొండ సార్వభౌముండగు నారా యణామాత్యుఁడును వీరరంగరాయులు నరుదెంచిరి. పంచదినంబులును పంచభక్ష్యపరమాన్నంబులును(వి విధపరికరములును చేసిరి. పవలులు మే జువాణీలతోడను, రేలు హరికథలతోడను కాలముఁ గడిపిరి. పంచదివస ములు పురమంతయు నన్నదాన నిలయమై దనరారుచుండెడిని. పంచదివ సములును భేరీమృగందాది వాయిద్యములతో వేశ్యానాట్యములతో బాణసంచాతో నూరంతయు నూరేగించిరి. ఆపంచనిశలును పంచదీపావళీ పండువుల చందంబున పొడగాంచె. తల్లిదండ్రులు కన్యాదానముఁజేసిరి. ఇట్లయిదుదినంబులును దేదీప్యమానంబుగా గడచె. ఆరవ దినంబుననే ప లువురు బంధుగులు తమ తమ స్థానములకేగిరి. నారాయణామాత్యుఁడు ను యానాఁడే విన్నకొండకేగెను. కాని కార్తాంతిపరభీకరుఁడును వీరరంగ రాయులును పదునారవ దినపు పండువ గడచువఱకునుండిరి. పదు నారవ దివసపు పండువ గడచెను. అంతటనుదినంబున వీరరంగ రాయులును, కార్తాంతిపరభీకరుఁడును హైదరాబాదునుండి పయున మై, గజపతిరాజాదుల గుణంబులఁ గొనియాడుచు కళ్యాణకటక పట్నం

బుఁడై, రాజ్యంబూర్జితంబుగా పరిపాలించుచు, ప్రజానురంజకుఁడయ్యె. చోరత్వము మున్నగు దుష్టకార్యముల నశింపఁజేసి ప్రజల కెల్లరకును సౌఖ్యంబిచ్చె. కాంతాదితపరభీకరుఁడును రాజ్యభోగంబుల ననుభవించుచు, నృపునిరంజింపఁ జేయుచు ప్రధానమంత్రిపదమున నుండె.

హైదరాబాదునందు రంగరాజు గుణరత్నావళియు దినదిన ప్రవర్ధమానులై, సుబుద్ధులై, సుపుత్రులంబడసి, యాయురారోగ్యాభివృద్ధిం జెంది సౌఖ్యమనుభవించుచు తమ జననీజనకుల హృదయముల రంజింపఁ జేయుచుండిరి. గుణరత్నావళి తనయత్తమామల కనుగుణ్యురాలై వర్తించుచు, వారలకును భర్తకును సేవఁజేయుచు పతిభక్తి కలదై నామము సార్థకముగాం జేసెను.

గద్యము:—ఇది శ్రీమద్రామచంద్ర భక్తాగ్రగణ్య, కవితా పవిత్ర,
వెదురుమూడి వంశోద్భవ, కాశ్యపసగోత్ర రామదాస కృష్ణాబా
యమ్మ సుమనుమ గుణకమలాంబ గర్భశుక్తిముక్తాఫల
తిరుమల రాయ జ్యేష్ఠపుత్ర, మధ్వకులపావన,
అంగరపురివాస, విబుధవిధేయ రాము
లక్ష్మీనృసింహ విరచితమగు
గుణరత్నావళి
సంపూర్ణము.



శ్రీదేవి.

పెద్దాపుర సంస్థానచరిత్రవిషయికనవల. విజయనగరం పెద్దాపురం సంస్థానముల మర్యాదలు రాచటెక్కులు ఇందు మనోహరముగ వర్ణింపఁబడినవి. క్షత్రియమర్యాదను సూచించు నీనవల అతి మనోహరమైయున్నది. కొద్దిప్రతులు మాత్రము ముద్రింపఁబడినవి. త్వరపడుఁడు.

వెల రు 0-10-0.

కళాసుందరి.

ఆంధ్రదేశమునకు సంబంధించిన రెండవశతాబ్దమునాటి ఆంధ్ర చరిత్రవిషయిక నవల. చిలుకూరి వీరభద్రరావుగారిచే వ్రాయఁబడినది. కణ్వ సామ్రాజ్యవైభవము, పూర్వపుఆంధ్రుల ధైర్యసాహసములు వర్ణింపఁబడినవి. ఇట్టినవల ఇదివర కాంధ్రభాషలో లేదు. ముమ్మాటికిని లేదు.

వెల రు 0-10-0.

కలయుంగాను—

మానేజరు—ఆంధ్రసారస్వత నికేతనము

రాజమహేంద్రవరము.



పెద్దాపురము, విజయనగరము, మొగలతుర్తి మున్నగు ఆంధ్రక్షత్రియసంస్థానముల దానధర్మములు, శౌర్యసాహసములు గ్రంథరూపకముగఁ దెలిసికొనుట ఆంధ్రులకు కర్తవ్యము. అందు పెద్దాపుర వత్సవాయిసంస్థానాధీశుల ధైర్యసాహసములు, దానధర్మాదివిశేషములు, ఏయేరాజు లెంతెంతకాలము పరిపాలించినదియు, పెద్దాపురముకోట సంపాదించినవిధము, విజయనగరములో పూసపాటివారికిని వత్సవాయివారికిని జరిగిన కోడిపందెముల విశేషములు, దంతులూరివారు, మందపాటివారు మున్నగు గృహనామములు గలరాచవారేకాలమందు సుప్రసిద్ధులైయున్నదియు, చుండూరు, రాజానగరం, రాజమహేంద్రవరము, పెద్దాపురము మున్నగుఅనేకస్థలములయందు జరిగిన యుద్ధవిశేషములు ఏలైనంత విపులముగ నీగ్రంథమునందు తెలుపఁబడినవి. మహారాజుల చిత్రపటము కూడగలదు వెల రు 0—10—0.

శైవధర్మము (కృత్యాదిమాత్రము.)

శ్రీముదలితిమ్మజగపతిమహారాజులంగారికి కృతియీయబడిన [illegible] [illegible]నవద్యకావ్యము. అతిమనోహరము! చదివితీరవలెను! వెల రు 0—4—0

10760